| 8. Chittoor .. .... .. | 661 | 1,098 | 2 | 106 | 622 | 14 | 3,852 |
| 9. Cuddapah .. .. .. | .. | 43 | .. | .. | .. | .. | 955 |
| 10. Kurnool .. .. .. | 7,498 | 1,180 | .. | .. | .. | .. | 9,984 |
| 11. Anantapur .. .. .. | 23 | 14 | .. | .. | .. | .. | 54 |
| 12. Hyderabad .. .. .. | 1,528 | 800 | .. | .. | .. | .. | 3,288 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 13. | Medak | .. | .. | .. | .. | .. |
| 14. | Mahabubnagar | .. | .. | .. | .. | .. |
| 15. | Warangal | .. | .. | .. | 1,036 | 896 |
| 16. | Khammam | .. | .. | .. | 140 | 565 |
| 17. | Nalgonda | .. | .. | .. | 98 | 446 |
| 18. | Karimnagar | .. | .. | .. | 242 | 1,738 |
| 19. | Nizamabad | .. | .. | .. | .. | .. |
| 20. | Adilabad. | .. | .. | .. | .. | .. |
| | Total : | .. | .. | .. | 63,567 | 31,980 |

| | | | | |
|---|---|---|---|---|
| .. | .. | .. | .. | .. |
| .. | .. | .. | .. | .. |
| 55 | 408 | 101 | 77 | 3,772 |
| .. | .. | .. | .. | 1,388 |
| .. | .. | .. | .. | 1,080 |
| .. | 89 | 385 | 15 | 4,530 |
| .. | .. | .. | .. | .. |
| .. | .. | .. | .. | 1,40,765 |
| 161 | 3,876 | 1,432 | 180 | 1,40,765 |

III (d) STATEMENT SHOWING THE SUPPLIES OF FERTILISERS MADE BY INDIGENOUS MANUFACTURERS IN ANDHRA PRADESH STATE DURING 1969-70. (1-4-1969 TO 1-12-1969).

| S.No. | District. | Ammonium sulphate. | Urea. | Ammonium sulphate Nitrate. | Calcium Ammonium Nitrate. | Grow More Ammonium Phosphate. | Ammonium phos-phate. | Manure mixtures and others including N.P.K. | Total in terms of Ammonium, sulphate |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| 1. | Srikakulam .. .. | 2,840 | 2,973 | 784 | .. | 1,610 | 155 | .. | 12,808 |
| 2. | Visakhapatnam .. | 2,467 | 2,029 | 578 | .. | 2,672 | 44 | 36 | 1[illegible],501 |
| 3. | East Godavari .. .. | 15,799 | 1,628 | 2,251 | 600 | 13,459 | 330 | 700 | 42,778 |
| 4. | West Godavari .. .. | 13,016 | 1,489 | 2,409 | 2,086 | 10,525 | 81 | 9,388 | 45,718 |
| 5. | Krishna .. .. | 21,635 | 3,294 | 2,491 | 6,504 | 17,963 | 354 | 2,556 | 66,681 |
| 6. | Guntur .. .. | 29,456 | 6,516 | 9,344 | 4,041 | 12,120 | 1,132 | 3,251 | 81,530 |
| 7. | Nellore .. .. | 124 | 699 | 24 | .. | 1,475 | 79 | 1,271 | 5,107 |
| 8. | Chittoor .. .. | 121 | 535 | .. | .. | 1,021 | 242 | 646 | ,65 |
| 9. | Cuddapah .. .. | 553 | 1,150 | 119 | 100 | 4,526 | 41 | 420 | 10,134 |
| 10. | Kurnool .. .. | 4,916 | 1,610 | 644 | .. | 9,139 | 4,780 | 1,[illegible]26 | 2[illegible],395 |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 11. | Anantapur | .. | .. | 277 | .. | .. | 187 | 32 | 50 | 952 |
| 12. | Hyderabad | .. | 2,976 | 2,196 | .. | .. | 2,750 | 786 | 28 | 12,421 |
| 13. | Medak | .. | 198 | 529 | .. | .. | 1,467 | 119 | .. | 3,528 |
| 14. | Mahbubnagar | .. | 117 | 667 | .. | .. | 1,018 | 310 | 76 | 3,895 |
| 15. | Warangal | .. | 1,259 | 2,985 | 46 | .. | 4,557 | 827 | 51 | 15,142 |
| 16. | Khammam | .. | 293 | 5,111 | 47 | .. | 10,540 | 94 | 670 | 27,118 |
| 17. | Nalgonda | .. | 116 | 750 | .. | .. | 1,901 | 129 | 819 | 5,375 |
| 18. | Karimnagar | .. | 145 | 623 | .. | .. | 485 | 122 | 7 | 2,253 |
| 19. | Nizamabad | .. | 5,533 | 3,290 | 1,143 | .. | 12,087 | 1,643 | .. | 32,820 |
| 20. | Adilabad | .. | .. | 23 | .. | .. | 112 | .. | .. | 200 |
| | Nyveli | .. | .. | 6,840 | .. | .. | | .. | .. | 16,848 |
| | Hindustan Steel Ltd. | .. | .. | .. | .. | 1,800 | .. | .. | .. | |
| | Total | .. | 1,01,559 | 45,214 | 19,880 | 15,131 | 1,09,564 | 11,250 | 21,495 | 4,28,114 |

ఎ. పట్టిక సభవారి ముందు ఉంచబడింది

బి. అవును.

### PROJECT DEVELOPMENT FARM AT AMARAWATHI

572—

* 740 Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any Project Development Farm at Amaravathi in Guntur district ;

(b) what is the extent of land under this Farm ;

(c) what are the varieties of crops raised there ;

(d) what are the objectives of this farm ;

(e) what is the expenditure on staff; agricultural operation etc. (separately) in 1967-68 and 1968-69, of this Farm ?

Sri K. Venkataratnam :—(a) to (e) Answer is placed on the Table of the House.

### ANSWER PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE LEGISLATIVE ASSEMBLY QUESTION No. 740 (* 572)

(a) Yes, Sir.

(b) 110 acres.

(c) Paddy: PLA 1, TKM 6. CH 45. GEB 24, IR 8 and C 5342 (Hamsa).

Multiplication of seed of the following crops is also taken up on the farm.

(1) Paddy : Jaya (IET 723), Padma (CR 28-25) Hamsa (C 5342) Co 29 and TKM 6.

(2 Jowar ; Swarna (IS 3924).

(3) Wheat : S. 227, S. 216. N 1 747-19 and Hybrid 638.

(4) Castor : NPH .

(5) Bajra : HB. 1 seed production.

(b) The following are the objectives :

(1) to evolve a suitable cropping pattern to fit into the irrigation system under the ayacut under Nagarjunasagar project.

(2) to study the optimum irrigation and fertilizer requirements of different crops in relation to the soils of the tract.

(3) to evolve better and economic crop rotation introducing a grain and cash crop along with legumes.

(4) to multiply nucleus seed of promising strains for seed production and

(5) to demonstrate the cultural irrigation and manurial practices suitable for the Nagarjunasagar red and black soil tracts on all important crops.

(c) The particulars are as follows :

| Year. | Expenditure on staff | Expenditure on agricultural operations |
|---|---|---|
| | Rs. | Rs. |
| 1967-68 | 71,264 | 53,595 |
| 1968-69 | 71,[illegible]01 | 74 000 |
| | 1,43,355 | 1,82,595 |

ఎ. నుంచి సి. కి సమాధానము సభా సమక్షములో వుంచబడింది.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, నాగార్జునసాగరు ప్రాంతములో ఏర్పాటు చేస్తాము అన్నారు. పేడీ, జవార్, వీట్, కేస్టర్, బజరా అన్నారు. ఇవేకాకుండా అక్కడ జొన్న, కొర్రలు, అరిగ, వరిగకూడా డెవలప్ చేయడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా, ఏమే పైర్లు వేస్తున్నదీ వివరాలన్నీ సభా సమక్షములో వున్నవి. ఏ పైరు వేస్తే బాగా వుంటుందో రైతులకు చెబుతున్నారు.

శ్రీ ఆర్. మహానంద :—కొన్ని చేస్తున్నారు. కొన్ని వదలిపెడుతున్నారు. మిగతా పంటలకు సంబంధించి కొర్ర, అరిక కూడా డెవలప్ చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ కె. వెంకటరత్నం :—కొర్ర, అరిక పేర్లు కలవి యింతవరకు లేవు. గౌరవ సభ్యులు చెప్పినట్లు వాటిని డెవలప్ చేసే విషయము చూస్తాము.

## SRI SITARAMASWAMY TEMPLE, ARABUPALEM

573—

*952 Q.—Sri K. Govinda Rao (Anakapalli) :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether schemes have been formulated by the Endowment Board, appointing an Executive Officer in respect of Sri Sitarama Swamy Temple of Arabupalem and Satyanarayana Swamy temple of Kothuru villages of Anakapalli taluk, Visakhapatnam district ; if so, when were they formulated and when were they implemented ;

(b) whether either of the temples are being managed by the department under the schemes ; if not, why not ;

(c) whether there are any stay orders issued by Civil Courts against such a scheme formulated by the Endowment Board and if so, when ;

(d) whether the department has taken steps to get the stay orders vacated ; if not, why not ; and

(e) whether the Hereditary Trustees have been removed under the Act?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju):— (a) Schemes were formulated by the Endowments Department in Deputy Commissioner's Order No. 63/63 dated 4-6-1963 and O A. No. 108/64 dated 31-3-64 respectively. They could not be implemented as writ petitions were filed in the High Court and stay obtained by the hereditary trustees.

(b) No, Sir. As the hereditary trustees have taken the matter to the Civil Court and the High Court and obtained the stay orders, action could not be taken to bring the institutions under the management of the Endowments Department.

(c) Yes, Sir. (1) In respect of Sri Satyanarayanaswamy temple, Kothuru village, stay was granted by the High Court in C R. Case No. 7/64 dated 24-1-64. (2) In respect of Sri Sitaramaswamy temple, Arabupalem, the High Court granted temporary injunction restraining the Executive Officer from interfering in the management of the temple and it is still pending.

(d) Steps were taken by the Department to get the stay orders vacated.

(e) No, Sir.

(ఎ) డెప్యూటీ కమీషనరు దేవాదాయశాఖ ఆర్డరు నం. 63/63 తేది 4-6-63 న మరియు ఒ.ఎ. నం. 105/64 తేదీ 31-3-64 లో స్కీము తయారు చేయబడింది. రిట్ పిటిషను హైకోర్టులో ఫైల్ చేయుటవల్ల, మరియు వంశ పారంపర్యపు ధర్మకర్తలు స్టే తెచ్చుకొనుటవల్ల, ఈ స్కీము అమలు జరుపబడలేదు. (బి) లేదు. వంశ పారంపర్యపు ధర్మకర్తలు సివిల్‌కోర్టులోను, హైకోర్టులోను స్టే ఆర్డరు పొందడంవల్ల ఆ సంస్థను దేవాదాయ శాఖ ఆధిపత్యములోకి తీసుకొనుటకు వీలుపడలేదు. (సి) అవును. సి. ఆర్ నం. 7/64 తేదీ 24-1-64 లో కొత్తూరు గ్రామానికి చెందిన సత్యనారాయణస్వామి దేవాలయానికి హైకోర్టువే స్టే గ్రాంటు చేయబడింది. అరబుపాలెం గ్రామానికి చెందిన సీతారామస్వామి దేవాలయము విషయములో కూడ ఎగ్జిక్యూటివు ఆఫీసరు కలుగచేసుకొనకుండా హైకోర్టుచే తాత్కాలిక ఇంజక్షను గ్రాంటుచేయబడింది. అది యింకా పెండింగ్‌లో వున్నది. (డి) గ్రాంటు చేయబడిన స్టే ఆర్డరును ఖాళీ చేయించుటకు డిపార్టుమెంటువారు తగిన చర్య తీసుకొంటున్నారు. (ఇ) లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఈ స్కీమును ఎప్పుడు ఫార్ములేట్ చేశారు? ఏ సంవత్సరంనుంచి అమలులోకి రావలసివుంటే ఈ కోర్టు స్టేవల్ల ఆగిపోయినది? కోర్టువారు స్టే ఎప్పుడు యిచ్చారు? ఎప్పుడు వెకేషనుకు పిటీషను పెట్టారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :—డెప్యూటీ కమీషనరు దేవాదాయశాఖ విజయవాడ వారి పి. డి. సి. నం. 86 తేదీ 9-3-60 లో ఎ. ఒ. 174/58 లో ఒక స్కీము తయారు చేయబడింది.

శ్రీ ఎ. మాధవరావు :—1960 లో స్కీము వస్తే అప్పటినుంచి కోర్టులో వ్యవహారము జరుగుతున్నదా? స్టే ఎప్పుడు యిచ్చారు. వెకేషనుకు ఎప్పుడు ప్రయత్నము చేశారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అప్పటినుంచి కంటిన్యుయస్‌గా జరుగుతోంది.

### PROPERTIES OF LORD CHOWDESWARA SWAMY TEMPLE

574—

* 1160 Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Endowments to be pleased to state :

(a) what are the movable and immovable properties in the name of Lord Chowdeswara Swamy Temple, Bandarlapalli village, Ramakuppam Firka ; Palamaner taluk, Chittoor district ;

(b) under whose control the above properties are at present ;

(c) on what basis the lands are being leased out this year i.e., 1969-70 and to whom ;

(d) whether the lease is being conducted after due publication ; and

(e) whether any officer of the Endowment Department will be deputed for conducting the auction or is the Trustee being empowered ?

Sri R. Ramalinga Raju :—(a), (b), (c), (d) & (e) The information is placed on the table of the House.

### PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO CLAUSES (A) TO (E) OF L.A.Q. NO. 1160 (*) [574]

(a) There is no temple of Sri Chowdeswaraswami Temple at Bandarlapalli village or in the 14 hamlets attached to it. There are temples of Sri Chodeswari Devatha at Bagallanatham and Seginekuppam which are hamlets of Pandarlapalli and the particulars relating to the said temples are furnished below item-wise:

| Name of the hamlet. | | Name of the temple. | Immovable property | Movable property. |
|---|---|---|---|---|
| (i) Bagallantham· | | Sri Chodeswari Devathan Temple· | Ac.Cts. | |
| | | S.No. 747 | 0 89 dry | Nil |
| | | S No. 837 | 0.34 wet | .. |
| (ii) Seginekuppam· | do | S.No. 593 | 2.30 dry | Nil |
| (iii) do | do | S No. 35 | 0.15 wet | Nil |

(b) (i) The land in (a) (i) is in the possession and enjoyment o Sri Boorvalli Sooram Bhatlu, Archaka of the temple.

(ii) The land in (a) (ii) was alienated to Sri D.K. Aswatha. narayana Chetty and Sri Geriga Munaswami who are in enjoymen of Ac. 1.15 cts.each.

(iii) The land in (a) (iii) is in the possession and enjoyment o alienee Sri Godla Venkata Reddy.

(c) (i) Sri D·Sooram Bhatlu, archaka leased out the land in (a) (i) on sharing system·

(ii) Does not arise since the lands in (a) (ii) and (iii) are in the possession and enjoyment of alienees.

(d) Does not arise since the lands covered by (a) are in the possession of archaka and the alienees.

(e) Does not arise.

ఎ. బి. సి. డి. మరియు ఇ. సమాచారము సభా సమక్షమున వుంచబడినది.

శ్రీ డి. వెంకటేశం :—అవి ఎండోమెంటు శాఖకు ఎప్పుడు చేర్చబడ్డాయి? ఆ భూములు ఎప్పుడు అమ్మబడ్డాయి? అమ్మినవారు ఎవరు?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఆ వివరాలు సేకరించబడలేదు. ఆ దేవాలయం క్రింద వున్న భూమి షుమారు 8 ఎకరాల మెట్ట, పల్లము. దానిలో ఒక ఎకరం అర్చకుడిద్వారా వున్నది. రెండు ఎకరాల చిల్లర ఇద్దరు వ్యక్తులు కొన్నారు. ఎవరిద్వారా కొన్నారో ఆ వివరంలేదు. కాని వెంటనే చర్య తీసుకొని తగిన ఏర్పాట్లు చేయమని చెప్పాము.

శ్రీ డి. వెంకటేశం :—ఎప్పుడు దేవాలయంక్రిందకు వచ్చాయి? ఆ భూములు ఎవరికి విక్రయించబడ్డాయంటే వాటికి ఇన్ఫర్మేషన్ లేదంటే ఎలా?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఆ వివరాలు రాలేదు కాని దానికి తగిన చర్యలు తీసుకోమని ఉత్తర్వులిచ్చాము.

శ్రీ ఎ. మాధవరావు :—విక్రయించేటప్పుడు డిపార్టుమెంటు పర్మిషన్ తీసుకొన్నారా లేదా? అమ్మినతరువాత వచ్చిన డబ్బు ఏమి అయినది?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఎవరు అమ్మారో, ఎప్పుడు అమ్మారో ఆ వివరాలు లేవు.

శ్రీ డి. వెంకటేశం :—ప్రశ్నలోనే అన్ని విషయాలు అడిగినప్పుడు సమాచారం లేదంటే ఎలా? అమ్మినప్పటినుండి ఈరోజువరకు ప్రభుత్వం ఏమి స్టెప్స్ తీసుకొన్నది? to get back the properties.

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఆ వివరాలు తీసుకొనే తగిన చర్య తీసుకోవలసిందని చెప్పాము.

## FILM SHOOTING IN IRRIGATIONAL PROJECT AREAS

575—

*257 (1770) Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Government has decided to permit film shooting in the irrigational project areas by the film producers;

(b) if so, whether any fee has been fixed ; and

(c) the revenue derived by such film shooting during the year 1953-69?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) :—(a) Yes Sir.

(b) Yes Sir.

(c) Rs. 900.

## SATRAVADA ANICUT IN PUTTUR TALUK

576—

*207 (2531) Q.-Sri G. Sivaiah (Puttur) :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) at what stage the proposed Satravada Anicut in Puttur taluk, Chittoor district stands ; and

(b) whether the Government is aware that by constructing an anicut at the said place Irrigation facilities will be provided in Nagari, Puttur, Nindra, Firkas in Chittoor district and in addition to this water will also be supplied to the Araniar Project in Chittoor district ; and

(c) if so, what steps have been taken by the Government in this regard ?

Sri S. Sidda Reddy : -(a) and (c) The Scheme is deferred for the present.

(b) Yes Sir.

శ్రీ కె. మునుస్వామి :— ఈ ఆనకట్టవల్ల దాదాపు నగరి, పుత్తూరు, సత్యవేడు తాలూకాలో నిండ్ర ఫిర్కాలకు నీటి వసతులు కల్పించడానికి అవకాశాలు వుంటాయి. అరణియార్ ప్రాజెక్టుకు దానిక్రింద వాటర్ రావడానికి మంచి సోర్సెస్ వున్నాయి. కనుక దీనికి డిఫర్ చేయడంలో అర్థం లేదు కనుక మరొకసారి పరిశీలించి ఇంప్లిమెంట్ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఈ ఆనకట్టకు సంబంధించి మద్రాసువారు కొంచెం పేచీ పెట్టారు. జోనల్ కౌన్సిల్‌లో కూడా అబ్జెక్షన్స్ రెయిజ్ చేశారు. ఆ ఆనకట్ట నిర్మాణం కోసం మనం ప్రయత్నిస్తుంటే మద్రాసు వారికి వాటర్ సప్లయిలో ఇబ్బంది వుంటుందని పేచీ పెట్టారు. జోనల్ కౌన్సిల్‌లో అబ్జెక్షన్ రెయిజ్ చేశారు. అది కరెస్పాన్‌డెన్స్‌లో వుంది.

శ్రీ డి. వెంకటేశం :— బోర్డర్ తాలూకాలకు సంబంధించి మనం ఏది చెప్పినా ప్రక్క రాష్ట్రాల వారు అడ్డుపెడుతున్నారని ఒక సాకు చెబుతున్నారు. మద్రాసువారు అడ్డు పెట్టడానికి వారికిగల అధికారం ఏమిటి ? ఏ బేసిస్ మీద అడ్డుపెడుతున్నారు ? What are the existing cenditions.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇది సాకు కాదండీ. యదార్థమే. వారి నీటి సౌకర్యం కోసం వారు అడిగింది 10,400 టి. యం. సి. ఫీట్ వాటర్. మనం లెక్క వేసి ఇంత మీకు అవసరం లేదు మీ ఆయకట్టు చూస్తే అని మనం అంటున్నాం. వారికి, మనకు ఇందులో అభిప్రాయ భేదం వచ్చింది. వారు జోనల్ కౌన్సిల్‌లో అబ్జెక్షన్ రెయిజ్ చేశారు. జోనల్ కౌన్సిల్ వారు మనలను ఇన్ఫర్మేషన్ అడిగారు. అది కరెస్పాన్‌డెన్స్‌లో వుంది.

Sri D. Venkatesham : —Has any survey been conducted ? What is the available water in that particular river and if so what is the water available as per the agreement. If water is given to Madras, what would be the water available to us ? what is the survey report ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— మనం వాగు ప్రవాహం ఇక్కడ సర్వే చేశాము. ఆ వాగుగింటికి 692 టి. ఎం. సి. ఫీట్ వాటర్ మన లెక్క. వారి ఫిగర్సులో

వారి లెక్క ప్రకారం మద్రాసు లిమిట్స్‌లో వారి రిక్వైర్‌మెంట్ 10040 టి. ఎమ్. సి. ఎఫ్. అందువల్ల వారు చెప్పిన ప్రకారం అయితే మాకు నష్టం వస్తుందని వారు అంటున్నారు. మా లెక్క ప్రకారం 4470 అయితే మీకు సరిపోతుంది. మేము కట్టుకొన్నందువల్ల మీకు నష్టం లేదని మనం చెబుతున్నాము. వారు దానికి అబ్జెక్షన్ రెయిజ్ చేశారు. ఆ స్టేజిలో వుంది.

శ్రీ ప్రగడ కోటయ్య :— ఇప్పుడున్న టోటల్ ఎవైలబిలిటి ఆఫ్ వాటర్ ఎంత ? వారు అడిగే దానికి ఎంత క్వాంటం ఆఫ్ వాటర్ ఇవ్వవలసి వుంటుంది ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— వారు వారి ఏరియాలో వారి అవసరాలకు 10,400 టి. ఎమ్. సి. ఫీట్. కావాలని, వారి లిమిట్‌లో లభ్యం అవుతున్నది 7900 టి. ఎం. సి. అని చెబుతున్నారు. మన లెక్క ప్రకారం అంత అవసరం లేదు. 4476 అయితే చాలు అని చెబుతున్నాము. వారు మనకు వ్యతిరేకంగా జోనల్ కౌన్సిల్‌కు రిఫర్ చేశారు. వారు మనలను ఇన్ఫర్మేషన్ అడిగారు. అది ప్రొడ్యూస్ చేస్తున్నాము.

## PODU CULTIVATION IN PARVATHIPURAM TALUK

577—

* 1392 Q.—Sri S. Prataparudra Raju (Nagur) :—Will the hon. Minister for Forests be pleased to state ;

(a) the extent of land under 'Podu' cultivation in the jurisdiction of Kurupam, Bhadragiri ranges in Parvathipuram taluk, Srikakulam district now ;

(b) the extent of additional land brought under 'Podu' cultivation during the years 1968 and 1969 ; and

(c) whether permissions have been given for the additional 'Podu' or whether any action is being taken against those who resorted to podu newly, if so, the nature of action taken ?

The Minister for Forests (Sri S. Suryanarayana Raju) :— (a) The extent of land under 'Podu' cultivation in kurapam Range is not known, since no survey has been made so far.

(b) 15.55 acres in 1968 and 13.80 acres in 1969.

(c) No permission was given for additional podu cultivation. Action has been taken against the offenders either by compounding the cases and collecting 'C' fees or presenting them in Courts.

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :— ఇంతవరకు ఎటువంటి సర్వే జరగనందువల్ల కురుపాం రేంజ్‌లో పోడు సాగు క్రింద ఎంత భూమి వున్నదో ఇప్పుడు తెలియడం లేదు.

(బి) 1968 లో 15.55 ఎకరాలు, 69 లో 13.80 ఎకరాలు అదనంగా పోడు సాగు క్రిందకు తీసుకురావడం జరిగింది.

(సి) అదనపు సాగుకు ఎట్టి అనుమతి ఇవ్వలేదు. కేసులను కాంపౌండ్ చేయడం, ఫీజులు వసూలు చేయడం జరగలేదు. న్యాయస్థానాలలో నేరస్థులపై అభియోగం తీసుకురావడం ద్వారా నేరస్థులపై చర్యతీసుకోవడం జరిగింది.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు :— దేగపాడు, బోడికొండ ప్రాంతాలలో చెట్లను ఎవరు అనుమతి ఇచ్చారు ?

శ్రీ ఎస్. సూర్యనారాయణ రాజు :— ఆ విషయం నా దగ్గర లేదు.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు :— తమకు తెలియకుండా చెట్లు కొట్టేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :— 67 నుండి నక్సలైట్లు బాధవల్ల పోలీసు వారి సహాయం లేకుండా లోపలకు వెళ్లవద్దని కలెక్టరు చెప్పడంవల్ల సరైన సమాధానం లభించలేదు.

మిస్టర్ స్పీకర్ :— 67 లో నక్సలైట్స్ బాధ ఎక్కువుందండీ ?

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు :— ఫారెస్టు డిపార్టుమెంటు వారి అసిస్టెన్స్ లేకుండా చెట్లు కొట్టటం ఎలా సాధ్యమవుతుంది ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :— సభ్యులు వివరాలు పంపిస్తే ఉద్యోగుల మీద యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు :— కొట్టివేయబడిన చెట్లుకూడా కన్పించడం లేదు. రేంజ్ ఆఫీసరుపైన కూడా చర్య తీసుకోకపోతే ఎలా ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :— ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పేవరకూ ప్రభుత్వానికి తెలియదు. తమరు వివరంగా వ్రాసి పంపితే యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ డి. వెంకటేశం :— సాగు అవుతున్నవాటికి పెనాల్టీలు విధిస్తున్నారు. దానివల్ల వచ్చిన ఆదాయం ఎంత ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :— పోడు సాగు ఒకటి రెండు సంవత్సరాల కంటె ఎక్కువ చేయరు. సాగుచేసి వదిలివేసిన చోట టేకు చెట్లు పాతుతున్న విషయం నాకు తెలుసు.

HALDIVAGU PROJECT IN MEDAK DISTRICT

578—

* 1343 Q.—Sri M. Baga Reddy (Zaheerabad) :—Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :

(a) whether it is a fact that the survey has been conducted for the Haldivagu Project and Tatpally Project in Medak district ; and

(b) if so, at what stage the matter stands now ?

The Minister for Medium Irrigation and Flood Control (Sri R. Narapa Reddy) :—(a) Yes, Sir.

(b) The Project Report for the Haldivagu is being prepared. The Tatpally project was dropped.

Sri V. B. Raju :—What are the reasons for dropping the project ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :— నిజాంసాగరు ప్రాజెక్టుకు సరిపడ్డ నీరు అందుబాటులో లేనందువలన కార్యక్రమం డ్రాప్ చేయడం జరిగింది.

శ్రీ వి.బి. రాజు :—నిజాంసాగరు ప్రాజెక్టుకంటె నిజాంసాగరు రిజర్వాయరుకో వచ్చే నీరు రావటం లేకపోతే ఏ కారణం వలన ?

Sri R. Narapa Reddy :—The yield position in the Manjeera basin was examined and considered not to be taken to any cost involving further upstream from the basement of the Nizam Sagar Project in view of the precarious water supply into the Nizam Sagar Project.

HIGH LEVEL CHANNEL TO NAGAVALI PROJECT RIGHT CANAL

570—

* 461 Q.—Sri M. B. Parankusam :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether investigation has been conducted for constructing a high level channel to the Nagavali Project Right Canal, near Gurugubili in Srikakulam district ;

(b) if so, the estimated expenditure therefor and the village-wise extent of land to which water will be supplied ; and

(c) whether the Government will construct the said high level canal during 1969-70 ?

The Minister for Minor Irrigation (Sri V. Purushothama Reddy) :—(a) Investigation is being done.

(b) & (c) Do not arise.

శ్రీ ఎం. బి. పరాంకుశం :—అధ్యక్షా, కుడి కాలవ క్రింద తోటపల్లి దగ్గర హై లెవెల్ చానల్ ఏడు వేల ఎకరాలకు ఉపయోగపడుతుంది. ప్రాజెక్టు అవసరం లేదు. ఒక చానల్ హెడ్ స్లూయిస్ పెట్టి 17 లక్షలు ఖర్చుచేస్తే ఏడు వేల ఎకరాలకు ఉపయోగంగా ఉంటుంది. యీ స్కీము త్వరగా చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—తోటపల్లి రెగ్యులేటరు దగ్గర గాజ్ వేయడం జరుగుతోంది. ఆరుమాసాలవరకు అది అవసరం అవుతుంది.

RALLAVAGU PROJECT IN KHAMMAM DISTRICT

530—

* 1035 Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) the stage at which the construction Work of Rallavagu Project (Kare Gattu) in Khammam district stands at present ;

(b) whether it is a fact that the 'Kathwa' has been washed away during the second year after the construction of the said Project ;

(c) whether it has come to the notice of the Government that the ryots under the said project are being perturbed due to the delay caused in constructing the said Project; and

(d) the persons responsible for the delay in the construction of the said Project ?

Sri V. Purushothama Reddy :—(a) The earth bund, the sluice and submergible weir were completed during the year 1965-66. The work pertainding to construction of pick up weir was let out to contractor in December, 1969. The excavation of foundations is in progress. The block levelling work along the alignment of the channel is also being taken up for fixing the correct ayacut.

(b) No, Sir. Only the submergible weir constructed in 1966 was damaged due to retrogression of levels in the rear and concentrated flow of surplus course between chain 5.90 to 6 44 due to monson floods of 1966-67.

(c) & (d) Yes, Sir. Administrative sanction to the estimate was accorded in July, 1969. The scheme will be completed by June, 1971 subject to availability of adequate funds.

Sri G. Sivaiah :—Recently there was a conference between the the Engineers of Andhra Pradesh and Madras State. Have they taken any decision ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—డిసిషను ఏమీ తీసుకోలేదు. డిస్కస్ చేశారు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—అధ్యక్షా, అరణియార్ ప్రాజక్టుదగ్గర రయితులు పూర్వంనుంచి తీసుకుంటున్న నీరుకు మద్రాసు గవర్నమెంటు ఆక్షేపణ చేస్తోంది. ఇది తమ దృష్టికి వచ్చిందా ? అయితే ఏమి చర్యతీసుకున్నారు ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—ప్రాజక్టుకు క్రింద నా పైనా—క్రింద అయితే నా దృష్టికి రాలేదు.

శ్రీ కె. మునుస్వామి :—యీ ప్రాజక్టు చాలరోజులనుంచి ఉంది. శివగిరి వెంగటగిరి ప్రాంతం అంతా అరణియార్ ప్రాజెక్టు ఉంది. చానల్స్ ఉన్నాయి. చానల్స్ త్రవ్వబడ్డాయి వాటర్ ఇస్తామని అగ్రిమెంటులో ఉన్నా మద్రాసువారు ప్రతిఘటిస్తున్నారుగాని మన ప్రభుత్వం ఇలా ఉదాశీనంగా ఉంటె అక్కడ ఉండే రిప్రజెంటేటివ్స్ తిరిగి మమ్ములను మద్రాసు పంపెంచెయ్యమని ఆందోళన చేసేటట్లున్నారు. కాబట్టి కనీసం టెంపరరిగా నయినా వాటరు ఇచ్చే ఫెసిలిటీస్ కలుగచేస్తారా ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—మద్రాసు గవర్నమెంటువారు పేచీపెడుతున్నారు. కాబట్టి ఆలశ్యమవుతోంది.

Sri D Venkatesam :—There was a conference between the Andhra Pradesh State Engineers and the Madras State Engineers. What is the outcome of the Conference ? What are the things that were discussed in the meeting Sir ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—కాన్ఫరెన్సెస్ ప్రాజెక్టు మనకి ట్రాన్స్ఫరు అయిన రోజునుంచి రెండుమూడు జరిగినాయి. ప్రొసీడింగ్సు ఉన్నాయి. అందులో కొన్ని రెగ్యులేషను అవీ ఉన్నాయి. ఈ ప్రొసీడింగ్సు అయిన తరువాత రెగ్యులేషన్సులో మద్రాసు ప్రభుత్వంవారు పేచీపెట్టారు. ఆ పేచీలవల్ల ఫయినలైజు కాలేదు. అవసరమయితే అనుభవాన్నిబట్టి పది సంవత్సరములయిన తరువాత అగ్రిమెంటు

రిపైజు చేసుకోవచ్చు అన్నారు 1960 లో అయింది. 70 వచ్చింది పది సంవత్సరములయింది. ఇప్పటివరకు వారు మనలను నీరు అడగలేదు మనం ఇవ్వలేదు.

శ్రీ డి. గోవిందదాసు (ఆలూరు) :—అధ్యక్షా. ప్రస్తుతం లో లెవెల్ కెనాలు క్రింద భూస్వాములు ఎక్కువ భూమిని సాగుచేయకుండా వృథాగా ఉంచారు. అట్లాంటివాటిని తీసేసి చిన్న రయితులకు ఆ నీరు ఇస్తే ఉపయోగంగా ఉంటుంది.

శ్రీ యస్. సిద్దారెడ్డి :—అది వేరే ప్రశ్న.

శ్రీ డి. వెంకటేశం :—కాంపొజిట్ స్టేటునుంచి మనం విడిపోయినప్పుడు ఉన్న అగ్రిమెంటు కండిషన్సు ఏమిటి ? ఆ కండిషన్సులో మద్రాసు ప్రభుత్వంవారు ఏమాత్రం ఒప్పుకున్నారు ఏమాత్రం ఒప్పుకోలేదు. These lands are being cultivated since from time immemorial. What were the conditions laid when separation took place and to what extent the conditions were fulfilled by the Madras State and what are the conditions that are not agreed to by the Madras State Government ?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—మన స్టేటు సెపరేటు అయినప్పుడుకాదు తరువాత ఇది వచ్చింది పటాస్కరు అవార్డుక్రింద. తరువాత అగ్రిమెంటు ప్రకారం కొన్ని మీటింగ్సు జరిగినాయి. కొన్ని ప్రొసీడింగ్సు ఉన్నవి. ఆ రూల్సు అండ్ రెగ్యులేషన్సు ఫైనలైజు చేయలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రతిసారి మీటింగులో అనుకున్నాం తేలలేదంటారు. ఎన్నివందల మీటింగ్సు అయినాయి. మనం బయటకువచ్చి 15 సంవత్సరములయింది అగ్రిమెంటులో అనుకూలంగా ఉంటె ఎందుకు అమలు జరగదు.

శ్రీ యస్. సిద్దారెడ్డి :—మన ఒకరిపయినా లేదు. రెండవసారికూడ అంగీకరించాలి. 1960 నుంచి మిటింగ్సు జరుగుతున్నవి. మొన్న మార్చిలోకూడ చీఫ్ ఇంజనీరుగారు మాట్లాడారు. మనకి నష్టంనా ఉంటె మనం అంగీకరించడంలేదు. అందువలన కరస్పాండెన్సు జరుగుతోంది.

## PROMOTION OF ASSISTANT ENGINEERS

217—

*271 (1854) Sri R. Mahandra :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) Whether the Government prepared any list of Executive Engineers for promotion from Assistant Engineers as per the G.O.Ms. No. 1024 P.W., dated 22-8-1960;

(b) if so, whether all of them have been absorbed as Executive Engineers: and

(c) whether the Government propse to prepare a fresh list for promotions as Executive Engineers through the Chief Engineers (General) now ?

Sri S. Siddareddy :—(a) Yes Sir,

(b) out of the 53 names approved in the G. O. for appointment as Executive Engineers 22 Assistants Engineers have been appointed as temporary Executive Engineers, 31 Assistant Engineers have been placed in charg of Divisions because of the subsequent ban on promotions imposed by Government.

(c) Fresh lists are being prepared whenever they are found necessary for filling up the posts of Executive Engineers by placing Assistant Engineers in charge of Divisions

శ్రీ ఆర్. మహానంద :—56 లో 22 మందికి రెగ్యులర్ ప్రమోషన్సు ఇచ్చాం అన్నారు. తక్కినవారిని అక్కడ ఇన్‌చార్జిగా పెట్టారు. ఇండిపెండెంటుగా చార్జి ఉంటె ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టుకు వారిని ఎందుకు ప్రమోట్ చేయలేదు? ఆ 32 కాక ఇప్పుడు మళ్ళి లిస్టు తయారుచేస్తున్నారు. ఆ లిస్టులు ఎందుకు? తరువాత ఆంధ్ర తెలంగాణ మాదిరి 2 : 1 రేషియో ఉందా?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—పోస్టులు ఉన్నవి. ఆ పోస్టులకు రెగ్యులర్ ప్రమోషన్సు ఇవ్వరాదని గవర్నమెంటు బాన్ ఉంది. అందుకని ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు అంటున్నారు ఆ ఇ. యి. లకు జీతాల స్కేల్సు ఉండదు. కాని పవర్సు ఉంటాయి. తరువాత 2 : 1 రేషియో లేదు,

Sri V. B Raju (Siddipet) :—Will the Minister allow the House to know whether there was a judgment from the High Court of Andhra Pradesh that what was visualised in 1966 G O is two-stage promotion was not correct? On the basis of that judgment were the orders revised or not?

Sri S. Sidda Reddy :—I require notice Sir.

Sri. V B. Raju :—It is very relevant. Where is the question of notice here?

Sri S Sidda Reddy :—This is about making incharge arrangements. That is about one stage or two stage promotions. That is a separate question.

Sri V· B. Raju : —Sir. the reference in the question is a about G· O. dated 22-8 66 According to that G. O. promotions were made Some regularisations were made on temporary basis. It has basis contested in the Court and it is with reference to this the Court hais given orders. How can the Minister say that he wants separate notice for the question?

Sri S. Sidda Reddy :—That is about the preparation of the panel to be promoted as Executive Engineers from the Assistent Engineers. That I have mentioned, what the Hon'ble Member is saying is whether from Assistant Engineers or Sub-Engineers to Executive Engineers is one-stage or two-stage promotion? That is a separate issue· Therefore, I require notice.

Sri V. B. Raju :—But my point is that promotions are being made as per the G. O. of 1966. Now the seniority is considered of the Common Gradation List which shoud have been prepared in

1956-57. These promotions were made on a provisional basis. Then after the finalisation of the Common Gradation List should these promotions be revised according to the seniority or not and whether these promotions are irregular or irregular?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—గౌరవసభ్యులు అడిగింది, ఒక లిస్టు ఇదివరకే అప్రూవ్ అయినటువంటిది, తయారైనటువంటిది ఉన్నదండి ; ఆ తయారైనటువంటి దాంట్లో ఎన్ని పేర్లు ఉన్నాయని. ఏ విధంగా తయారైంది అనే విషయము అడగలేదు. మొత్తము పేర్లు ఎన్ని తయారైనాయి, దాంట్లో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు, ఎంతమందికి ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేకపోయినారు అనేది తప్ప ఇప్పుడు వాళ్ల ఫస్టు స్టేజా, సెకండ్ స్టేజా ఆ ప్రమోషన్సు అంటే దానికి దీనికి సంబంధము లేదండి. అది వేరే ప్రశ్న వేస్తే చెప్పుతాను.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు బ్యాన్ ఉన్నందువలన వాళ్ళకు ప్రమోషన్సు ఇవ్వలేదంటున్నారు. ఏ సందర్భంలో ఆ బ్యాన్ వచ్చింది ? సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత ఏ ఇతరత్రా కన్సిడరేషన్సు లేకుండా ఆ లిస్టు ప్రకారము ప్రమోషన్సు ఇవ్వవలసిన అగత్యము ఉన్నదికదా. కనుక ఆ బ్యాన్‌కు కారణాలు ఏమిటి ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—కామన్ గ్రెడేషన్ లిస్టులో పేచీ వచ్చిందండి. అది ఇంతవరకు ఫైనలైజు కాలేదు. ఇప్పుడు అనేక పోస్టులు వస్తున్నాయి. మనము ఆ పోస్టులు గనుక ఫిల్ అప్ చేయకపోతే వర్క్ సఫర్ అవుతుంది. ప్లాన్ అంతా చెడిపోతుంది. అందువలన ఆ కామన్ గ్రేడేషన్ లిస్టు ఫైనలైజు అయ్యేవరకు సీనియారిటీ అనేది లేకుండా టెంపరరీగా ఆ పోస్టులలో ఏర్పాటు చేస్తున్నామండి. కామన్ గ్రెడేషన్ లిస్టు ఫైనలైజు అయిన తరువాత దాని ప్రకారము ఆఖరున దీనిని రివైజ్ చేసే అవకాశము ఉన్నదండి. కనుక ఇదేమి ఫైనల్ కాదు

Sri N. Ramachandra Reddy :—Is it not a fact Sir that the Common Gradation List has been finalised on December 14th 1967 an a gazette has been issued?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అది అయిందండి. తరువాత కోర్టుకు వెళ్ళడం జరిగింది. అనేక పేచీలు వచ్చినాయి. ఇప్పుడు రీసెంట్‌గా మళ్ళీ నోటిపై చేశాము. దానిమీద మళ్లీ రెప్రజెంటేషన్సు వస్తున్నాయి. ఇంకా అది ఫైనలైజ్ కాలేదు.

Sri N. Ramachandra Reddy: -The Common Gradation List has been finalised as far as I know. As Mr. Raju has referred that it has been contested, whether it is a two-stage or one stage promotion in view of the temporary promotions made for all these years, should not it be after the finalisation and should they not be reviewed according to the High Court's Judgment?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—హైకోర్టు జడ్జిమెంటు ఉన్నది. That is under the consideration of the Government: I am not rejecting that point I am saying that it is not relevant to this question. If the Hon'ble Member wants I will tell him.

Sri V. B. Raju :—Are these promotions temporary, provisional or final?

Sri S. Sidda Reddy :—Provisionally temporary.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—ఆంధ్ర ఇంజనీర్సు నుంచి ఏదైనా రెప్రజెంటేషన్ ఉన్నదా ఈ ప్రమోషన్సు విషయములో అన్యాయము జరుగుతున్నదని?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా అనే విషయము లేదండి. అందరి దగ్గరనుంచి వచ్చినాయి, చాలా ఉన్నాయి.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇప్పుడు కామన్ గ్రెడేషన్ లిస్టు ప్రకారము, దాదాపు 51 మంది తెలంగాణా అసిస్టెంట్ ఇంజనీర్సును—ఇన్ ఛార్జు అనండి. ఏమైనా అనండి—వారిని ఎగ్జిక్యూటివ్ డ్యూటీగా ఉంచే ఇప్పుడు మళ్లీ ఆ లిస్టును మార్చడానికి ప్రయత్నం చేస్తుందా ప్రభుత్వము ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—గవర్నమెంటు ఎప్పుడూ చేస్తూనే ఉంటుంది రికార్డ్సును బట్టి, దానికేమి ఉన్నది.

శ్రీ కె. ప్రభాకరరావు :—ప్రమోషన్ స్టేజ్ వచ్చేటప్పటికి రూల్సు ఏమైనా మారుస్తున్నారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—తెలంగాణా, ఆంధ్ర అనేదేమి లేదండి. ఇందులో తెలంగాణావారు ఉన్నారు, ఆంధ్రులు ఉన్నారు, అన్ని లిస్టులలో కూడా.

శ్రీ కె ప్రభాకరరావు :—లేదండి. ఈ కామన్ గ్రెడేషన్ లిస్టులో ఈ 51 మంది అయిపోయిన తరువాత కంటిన్యూయస్‌గా ఉన్నటువంటిది 19 ఆంధ్ర పేర్లె. ఆ 19 మందిని కాకుండా క్రింద వాళ్లను పైకి తీసుకులోవడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—క్రింద వాళ్లను పైకి తీసుకువచ్చే ప్రయత్నం ఏమీ లేదండి.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—ఇప్పుడు ప్రమోషన్సు విషయంలో ఆంధ్ర ఉద్యోగులు మీకేమైనా మెమోరాండము ఇచ్చారా వాళ్ళకు అన్యాయము జరుగుతున్నదని? ఇచ్చినట్లయితే, కామన్‌గా ఒకే ఇంటరెస్టుతో ప్రమోషన్ చేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—అందరూ ఇచ్చారండి, ఆంధ్రులు ఇచ్చారు, తెలంగాణా వారు ఇచ్చారు. అన్నీ కన్సిడరేషన్ జరుగుతున్నది.

శ్రీ బి. నిరంజనరావు :—ఇప్పుడు ఆ లిస్టులో 19 మంది ఆంధ్రులు ఉన్నారు మరి, తెలంగాణా వాళ్లు అయిపోగానె. వాళ్ళందరికి ఇచ్చేస్తారా లేకపోతె అవుతారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—వాళ్ళ రికార్డ్సు బట్టి ఉంటుందండి.

శ్రీ బి. నిరంజనరావు :—పోనీ ఆ లిస్టుమ ఫాలో అవుతారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇప్పుడు లిస్టు అయిపోయింది కదా. ఎప్పుడు అవసరమైతే అప్పుడు, వేకెన్సీస్ బట్టి, ఎప్పటికప్పుడు మేము చేస్తున్నాము.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—ఈ తయారుచేసినటువంటి అసిస్టెంట్ ఇంజనీర్స్ లిస్టును పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ ఆమోదించిందా లేదా? ఆమోదిస్తే, ఇదివరకు 51 మందికి ఏవిధమైన రూల్సు వర్తింపచేశారో మిగతా 19 మందికి కూడా అదే రూల్సు వర్తింపచేస్తారా లేదా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—నేను ఇదివరకు మనవిచేశాను కదండి. ఇప్పుడు రెగ్యులర్ ప్రమోషన్సు ఏమి లేవు. All are temporary arrangements, so that work should not suffer. ఇప్పుడు కూడా వర్క్ సఫర్ కాకుండా చేసుకోవడం ఒప్పుకు మరేమి కాదు. దీంట్లో కూడా ఏదో ఒక పద్ధతి పెట్టుకొని పోతున్నాము. ఏదో 2:1 అని గాని, క్రింద వాళ్లను పైకి తీసుకోవడం అనేదేమి కాదు.

శ్రీ ఎ. మాధవరావు : ఒక లిస్టు తయారుచేశారు. అందులో కొంతమందికి ఇదివరకు ప్రమోషన్సు ఇచ్చారు. మిగతావారిని మధ్యలో ఆపివేసి క్రిందనుంచి తీసుకొని ప్రమోషన్సు ఇస్తారా అని అడుగుతున్నాను? లిస్టు తయారు చేసిన తరువాత టెంపరరీగా అయినా సరే, ఆ లిస్టు ప్రకారము ఇవ్వకుండా ఏందుకు మధ్యలో నిలిపివేయవలసివచ్చింది?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మొట్టమొదట 56 లిస్టు ఉన్నది. దాంట్లో వరుసగానే ఉన్నది. తరువాత 55 లిస్టు చేశాము. దాంట్లో కూడా వరుసగానే ఇచ్చాము.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :— ఇది చాలా అన్‌ఫార్చునేట్ సిట్యుయేషను అండి. మంత్రిగారు ఎందుకు ఆవిధమైన యాటిట్యూడ్ తీసుకొన్నారో మాకు బోధపడడంలేదు. ఇప్పుడు ఒక లిస్టు తయారుచేశారు. అది టెంపరరీ అనండి, ప్రొవిజనల్ అనండి; ఏదైనప్పటికి దాంట్లో ఒక స్టేజికి వచ్చేటప్పటికల్లా అక్కడ ఉన్న 18 మందిని వదలివేశారు. ఆ లిస్టు అంతా తప్పు అంటారా అనండి. అది కాకుండా సరిగా ఆ 19 మందిని పక్కనపెట్టేసి మిగతావారిని తీసుకోడానికి కారణము ఏమిటో చెప్పండి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : ఏ లిస్టో మీరు చెప్పేది, ఏ 19 మందో నాకు చెప్పితే నేను చెప్పుతాను. ఇప్పుడు మా దగ్గర 56 ది ఒక లిస్టు ఉంది....

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :— ఒక మారు 56 వరకు గీత గీచి మళ్ళీ దానిని మరచిపోయి 19 మందిని మరల క్రిందనుంచి తీసుకొని ఇంకొక లిస్టు తయారు చేసి ఇది ఈ రెండవ లిస్టు అని మాకు చెప్పుతున్నారు అసలు లిస్టును దాటవేసి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇప్పుడు 56 లిస్టు మాదగ్గర ఉన్నది. As it is, to-day, there is no accepted Common Gradation List.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :—మీరు ఆ లిస్టును తయారు చేసినదాంట్లో మధ్యలో మళ్లీ ఎందుకు 19 మందిని తొలగించారు?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఆ మధ్యలో ఉన్నవారు ఎవరో చెప్పండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —మొదట ఆ లిస్టు ఇవ్వండి. నేను చెప్పుతాను

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—అది కాదండి. 66 లో ఆ 56 మంది లిస్టు తయారు చేశాము తరువాత 35 మంది లిస్టు తయారుచేశాము. ఈ లిస్టు కాకుండా ఏదైనా లిస్టు ఉంటే చెప్పండి. అవి మారిస్తే, ఎందుకూ మార్చాము అనేదానికి కారణాలు చెప్పుతాను.

శ్రీ కె. ప్రభాకరరావు :—కామన్ గ్రేడేషన్ లిస్టులో ఎన్ని పేర్లు ఉన్నాయి?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—కామన్ గ్రేడేషన్ లిస్టు ఇంతవరకు ఫైనలైజ్ కాలేదండి. కాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి 2, 3 జి. ఓ. లు వచ్చాయి. ఒక జి. ఓ. ప్రకారము ఒక కామన్ గ్రేడేషన్ లిస్టు అవుతుంది, ఇంకొక జి. ఓ. ప్రకారము ఇంకొక కామన్ గ్రేడేషన్ లిస్టు అవుతుంది. వాళ్ళు చెప్పింది ఏమిటంటే మీరు దీన్నిబట్టి నోటిఫై చేయండి అన్నారు. ఇంతవరకు నోటిఫై చేశాము. కోర్టుకు పోవడం జరిగింది. ఇప్పుడు ఫైనల్‌గా నోటిఫై చేశాము.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—ఇప్పుడు నోటిఫికేషన్ చేశామన్నారు. 2,3 జి. ఓ. లు గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి వచ్చాయన్నారు. అది ఏ జి. ఓ. ను ఆధారము చేసుకొని నోటిఫై చేసినారు, లేక ఇంకేదైనా బేసిస్ పైన చేసిఉంటే ఆ బేసిస్ ఏమిటి నోటిఫై చేయడానికి.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచ్చిన జి. ఓ. ప్రకారము చేయమన్నారు. అది చేశామండి ఏ విధంగా చేయమన్నారో ఆ విధంగా చేశాము.

శ్రీ బి. రత్నసభాపతి :—అది ఏదో చెప్పండి.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—వేరే ప్రశ్న వేస్తే చెప్పుతాను

శ్రీ బి. రత్నసభాపతి :—ఆ జి. ఓ. తమ దగ్గర లేదా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇప్పుడు లేదు నా దగ్గర.

Mr. Speaker :—Common gradation list or something like that is not yet finalised. Pending the finalisation of that list, you were just telling the House that you have been making appointments on temporary basis just for the sake of getting on with the work. What is the principle, or basis on which you are making the appointments? What they are complaining is these temporary appointments are being made arbitrarily according to the whims and fancies of the Minister who is there and not according to any principle or policy. That is the only thing. What they are asking is, is it a fact that appointments on temporary basis are being made arbitrarily according to your choice and not according to any principle.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—ఇదివరకు తెలంగాణా ఇంజనీర్స్ ఎసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి ఒక అప్లికేషన్ పెట్టుకొన్నారు. కామన్ గ్రేడేషన్ లిస్టు తయారు చేసినప్పుడు తెలంగాణావారు కోరగా రిటరన్ తెప్పించడం జరిగింది. ఇంకో కామన్ గ్రేడేషన్ లిస్టు తయారు చేశారు. దాని తరువాత

ఇంజనీర్స్ హైకోర్టుకు వెడితే హైకోర్టు ఒక డెసిషన్ ఇచ్చింది. అది తెలంగాణా వారికి లాభంగా వుంది కనుక గవర్నమెంటు దానిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయ లేదు కనుక దానిని వెంటనే ఇంప్లిమెంట్ చేసి వారికి ప్రమోషన్స్ విషయంలో న్యాయం కలుగచేస్తారా ?

Mr. Speaker :—This question cannot be settled du ing Question hour. This thing ought to be settled either during the discussion on Irrigation demand or on some other occasion. Now, the question is what is the principle involved in making the appointments.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—
శ్రీ మాణిక్యరావు (తాండూరు) :— దీనిపై ఒక గంట చర్చ ఎలా చేయండి.

Mr. Speaker :—Members from the other s de are making allegations against him. p rhaps indirectly, they have not stated openly, that he is showing some kind of perference to the people of Telangana. Similarly, Members from Telangana seem to make a complaint that he is not giving preference to these people. Whatever it is, let us see what he has got to say.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అన్నిటికంటె ముఖ్యమైనది ఇప్పుడు మీరు చెప్పినట్లు కామన్ గ్రెడేషన్ లిస్టు ఇంతవరకు ఫైనలైజ్ కాలేదు.

Sri N. Ramachandra Reddy (Dornakal):—Sir, here is a Gazette Notification. "The Governor of Andhra Pradesh is pleased to furnish the final gradution list of the Junior Engineers and Supervisors of Public Health department which shall be in force retrespectively from 1st November, 1956". This is a gazette issued on 14th December, 1957.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—దాని తరువాత హైకోర్టు ఆర్డర్స్ వచ్చాయి అది రెస్టుపొజిషన్.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—కోర్టు ఆర్డర్స్ కొట్టేయలేదు. I want to know whether it is a two stage promotion or one stage promotion? It has been held that is only one stage promotion.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అది సెపరేట్ ఇష్యూ. ఈ ఇష్యూ కూడా వుంది.

Sri N. Ramachandra Reddy :—All these things are interlinked.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రీసెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం ..............I will correct myself if I am wrong; so far as I know till to-day no common gradation list is finalised.

Sri N. Ramachandra Reddy :—What does this Gazette show, Sis? "The Governor is pleased to furnish the final gradation list."

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇవి కావాలంటే రేపు కాని, ఎల్లుండి కాని ఇస్తాము.

Sri N. Ramachandra Reddy :—This is the Gazette of 1957, Sir.

Mr Speaker :—According to him, after it was finalised again there was some decision from the High Court or something and the latest position is some communication has been received . .

Sri N. Ramachandra Reddy : - At the same time, is there any G. O Memorandum dated 12-9-69 to the effect that promotions have to be reviewed after the final common gradation list. There is a Memo No. 2451, General Administration Department, dated 12-9-1969 to the effect that promotions have to be reviewed after the approval of the common gradation list ..

Sri S. Sidda Reddy :—After finalisation of the common gradation list ..

Sri N. Ramachandra Reddy :—This G. O. was from G A D. that all these temporary promotions have to be reviewed. In accordance with the High Court judgment all these things have to be reviewed.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఫస్టు స్టేజికి సెకండ్ స్టేజికి సంబంధం లేదు

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఫస్టు స్టేజ్ ప్రమోషను ఒక విధంగా వుంది, సెకండ్ స్టేజ్ ప్రమోషను ఇంకో విధంగా వస్తుంది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :- కామను గ్రెడేషను లిస్టుకు దీనికి సంబంధం లేదు. From Divisional Engineer to Executive Engineer is it one state promotion or two stage promotion Promotion from Sub Engineer to Assistant Engineer is it one stage or two stage promotion. That is the issue.

Sri N Ramachandra Reddy :—The promotions of Junior Engineers and Supervisors to Assistant Engineer whether it is two stage promotion or one stage promotion, the High Court has given a judgement on that point.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—హైకోర్టు డెసిషన్ వుంది. అది గవర్నమెంటు ఎగ్జామినేషన్‌లో వుంది. High Court judgment is there. The Government is examining as to what action should be taken on the judgment. So far as the one stage or two stage promotion is concerned.....and (గెజిట్ సంగతి నాకు తెలియదు కాని) so far as the Engineering personnel is concerned, the common gradation list is not yet finalised. Recently we have put up and the employees are giving their representations about their ranking etc ఇవన్నీ వ్రాసుకొన్న తరువాత గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపుతాము. వారు ఫైనలైజ్ చేస్తారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒక ఆర్డరు ఇచ్చింది. అది ఇచ్చింది 1966 లో అనుకొంటాను. మళ్ళీ అది ఛేంజ్ చేసింది. అప్పుడు మనం ఒక లిస్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపడం జరిగింది. దానిమీద కొన్ని అబ్జెక్షన్స్ వస్తే క్లారిఫికేషన్స్ ఇవ్వడం జరిగింది. తరువాత మళ్ళీ రిప్రజెంటేషన్స్ పెడితే మాడిఫై చేశారు, తరువాత కోర్టుకు వెళ్ళడం ఇదంతా జరిగిందనుకోండి. కాని టెంటేటివ్‌గా గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గర వున్న లిస్టును మేము ఫాలో అవుతున్నాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఎంతో మంది రిటైర్ అవుతారు, ఆ ప్రాంతం వారికి, ఈ ప్రాంతం వారికి నష్టం కలుగుతుంది కనుక దీనికి ఒక డేట్ పెట్టి ఆ డేట్ లోపు ఇవన్నీ చూస్తామని చెప్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—స్పెసిఫిక్‌గా ఒక డేట్ చెప్పలేను కాని 15, 20 రోజుల్లో చేయగలము.

Mr. Speaker :—Now, the Minister for Revenue will please reply to Q. No. 547 posted on 21st i.e.,

(Some Members rose to speak)

Mr. Speaker :—Already we have taken about twenty minutes for this question. If I were to allow every Member, it will take one hour.

Sri M. Manik Rao ;—Sir, this a very important thing. The High Court judgment was given on 23-2-1968.

Mr. Speaker ;—He said so far as this is concerned, it has nothing to do with it. That is under examination as to what action they should take in the light of the High Court judgment and as to how they should implement. They are getting it examined.

Sri V. B. Raju :—Sir, there is a misunderstanding by the Minister. The so-called common gradation list on which the promotions were based was questioned in the High Court that this list was. prepared on the assumption that it was actually two stage promotion The High Court said it was not two stage promotion but one stage promotion and therefore even that so called common gradation list shall not be followed. There is a misunderstanding that this list should have been followed. And Sri Prabhakara Rao says on what basis and on what list you are making the promotions when the common gradation list is not finalised. But, that list was also questioned in the High Court and the High Court set-aside that list also.

Sri S.Sidda Reddy :—Everything is questioned every where,Sir. ఇవన్నీ డెలికేట్ యిష్యూస్. గౌరవసభ్యులు రాజుగారు చెప్పినట్లు రెండు స్టేజిల ప్రమోషన్ అనుకొనే యిదివరకు తయారు చేసి ఉండవచ్చు. హైకోర్టు జడ్జిమెంట్ యిచ్చినది. కాబట్టి ఆ లిస్టు వాలిడ్ కాకపోవచ్చు. ఇప్పుడు ప్రతి లిస్టు క్వశ్చన్ చేస్తున్నారు. అందుకోసమే రెగ్యులర్ అప్పాయింట్‌మెంట్ చేయడం లేదు. వర్క్‌నషర్ కాకుండా టెంపరరి అరేంజ్‌మెంట్ చేసుకుంటున్నాము. దానివల్ల ఎవరికి రాంక్ పోతుందని, సీనియారిటి పోతుందని, ప్రమోషన్ పోతుందని భయపడవలసిన అవసరం లేదు. మన ప్లాన్ వర్క్‌నషర్ కాకుండా టెంపరరి అరేంజ్‌మెంట్, ఇన్‌చార్జి అరేంజ్‌మెంట్ చేస్తున్నాము.

Sri N. Ramchandra Reddy :—Another thing is, there is one general G.O issued to all the departments stating that these posts should be kept unfilled as long as things are settled.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అన్‌ఫిల్ అంటే అర్థం—ఎక్జిక్యూటివ్ యింఛార్జి పోస్టు ఉంటే—ఎక్జిక్యూటివ్ యింఛార్జిను వేయడం లేదు.

Sri N. Ramachandra Reddy ;That means you are transgressing in another way. ఇన్‌చార్జి అని పెట్టి సర్కరమెంట్ చేస్తున్నారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—దానివల్ల ఏటు వచ్చింది ? మన పని పూర్తి అవుతుంది. పోయిన మనిషికి సీనియారిటి లేదు. పోయిన మనిషికి జీతం పెరగలేదు. మన పనికోసం యిన్‌చార్జి అరేంజిమెంట్స్ చేసి పవర్స్ యిచ్చి పని తీసుకుంటున్నాము. Nothing more than that. రేపు ప్రొద్దున అతను కామన్ గ్రెడేషన్ లిస్టులో క్రిందకు పోతే పోతాడు. ఇప్పుడు అసిస్టెంట్ యింజనీరుగా ఉన్నవాడు పైకి వస్తాడు.

శ్రీ ఎమ్. మానిక్ రావు :—57 నుంచి లిస్టు టెంపరరి ఉన్నది. వీరు యింకా లిస్టు ఫైనలైజ్ చేయలేదు అని చెప్పినారు. 65, 66 లో లిస్టు అయింది. Some of the people are already working. And ther is a list If you want we can give the list also. Great injustice is done especially to the Telangana Engineers. It may be so in the other region also. There must be. Why not the Minister come out with facts and figures? ఇది కావచ్చు, యిది పోవచ్చు, యిది అయి ఉండవచ్చు అంటే .. ....

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—యిట్లా మాట్లాడితే అర్థం లేదు. మీరు స్పెసిఫిక్‌గా అడగండి. ఇన్‌ఫర్మేషన్ యివ్వాళ ఉంటే యిస్తాను. లేకపోతే రేపు తెచ్చి యిస్తాను.

Sri M. Manik Rao:—No no. You answer and say in the House. You think that all the people do not know about our case.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇవ్వాళ మేము ప్రిన్సిపుల్ ప్రకారం లిస్టు తయారు చేసినా కోర్టులో పోతున్నది. ప్రతిది క్వశ్చన్ చేస్తున్నారు. కోర్టు కూడ ఏదో ఒక ఆర్డర్ యిస్తూ ఉన్నది.

Sr. M Manik Rao:—What action have you taken?

Mr. Speaker :—No more discussion, please.

Sri M. Manik Rao :—9th March, 197 there is a G. O ..

Mr. Speaker :—The Minister (Revenue) will please answer the question relating to Bancharai land.

శ్రీ ఎస్ సిద్దారెడ్డి :—ఆఫ్ హాండ్‌గా యిట్లా అడిగితే నేను సనవి చేయలేను. స్పెసిఫిక్ క్వశ్చన్ వేయమనండి. స్పెసిఫిక్ పాయింట్ మీద నేను రిప్లయి యిస్తాను.

Sri C V. K Rao:—Sir, I put a very specific question .

Mr. Speaker : I am extremely sorry, I canno. allow any more supplementaries.

Sri C V.K. Rao :—Afterwards High Court has passed orders. On what basis has the Government passed orders?

(No answer)

Sri C.V.K. Rao :—How on earth can we proceed with this.. .

Mr. Speaker : -I am sorry. I am not allowing discussion on all these things Already forty minutes have been taken for this question Now, he has been telling the House that the common gradation list is under preparation and not yet finalised.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఫస్టు ఒక ఆర్డరు యిచ్చినది. దానిమీద కొన్ని రిప్రజంటేషన్స్‌కు ఒక క్లారిఫికేషన్ యిచ్చినది. తరువాత కోర్టుకుపోవడం జరిగింది.

రెండవది కొట్టేశారు. కొట్టేస్తే మరల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిని అడిగాము కామన్ గ్రెడేషన్ లిస్టు తయారుచేసే అధికారం మన స్టేట్ గవర్నమెంటుది కాదు. సెంట్రల్ గవర్నమెంటుది. మనం ఏమిచేయడానికి వీలులేదు. వాళ్ళు ఎట్లా చేయమంటే అట్లా చేయడమే. మొట్టమొదట ఆర్డర్ యిచ్చారు. రెండవ ఆర్డరు యిచ్చారు. కోర్టువారు ఈ జడ్జిమెంట్ యిచ్చారు. మమ్మల్ని ఏమిచేయమంటారు? ఫస్టు ఆర్డర్ ప్రకారం తయారు చేయమంటారా? రెండవ ఆర్డర్ ప్రకారం తయారు చేయమంటారా అంటే వాళ్లు మనకు చెప్పారు. ఈ ఆర్డర్‌ను ఫాలో అవండి. దానిప్రకారం లిస్టు తయారుచేయండి. అందరికి నోటీసు చేయండి. వారి అబ్జక్షన్స్ తీసుకోండి. మాకు పంపండి మేముచేస్తాము అన్నారు. మనం ఆపని చేస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ యిండియా ఏ జి ఓ ను ఫాలో చేసి లిస్టు తయారుచేయమన్నారో దానిప్రకారం లిస్టు తయారుచేసి గెజిట్ నోటిఫికేషన్ చేసి వాళ్ళు యిచ్చే రిప్రజెంటేషన్ తీసుకొని గవర్నమెంట్ ఆఫ్ యిండియాకు పంపుతున్నాము. వాళ్లు ఏది ఫైనల్ చేస్తే దానిని ఫాలో అవుతాము.

## QUESTION POSTPONED FROM 2'-3-70 to 24-3-70

### ASSIGNMENT OF BANCHARAI LAND IN ADDAGUDUR VILLAGE, RAMANNAPET TALUK.

547—

* 898 (2301) Q:—Sri S. Vemayya :—Will the hon. Minister for Revenue be pleased to state:

Mr. Speaker: —We have had enough information about this.

Sri Konda Laxman Bapujee :—I have gone through the judgment copy. Different observations are there. Impressions which we have earlier formed are wrong. I have gone through the copy of the judgment copy now placed on the table. Let us go through the resignation letters also-what facts have been mentioned therein. Thereafter, we will be in a better position to make suggestion, if at all we have to.

Sri Jaipal Reddy (Kalwakurthi): —The Court made observations with regard to allotment of certain quarters. It made some observations on the conduct of non-officials In pursuance of those observations, the non officials have resigned. They asked for an enquiry to vindicate their position. If you appoint a Committee and that Committee comes to the conclusion that the conduct of non officials in that particular respect was not unjustified, it would be to cancel the effect of the High Court decision. If the Committee agrees with

the judgment of the High Court, the purpose of appointing a Committee will be redundant. Secondly members have asked for an enquiry to vindicate their position. They have also made certain allegations against the Chairman and others. They made certain specific allegations. All this goes to prove that there is no warrant for appointment of a probe Committee.

Sri Konda Laxman Bapujee :—It is not so.

Mr. Speaker :- It is another delicate thing which we should consider.

శ్రీ జి. లచ్చన్న :—తమరు చెప్పినట్లు హైకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును యింకా ఛాలెంజి చేసే అవకాశం గవర్నమెంటుకు వుంటే గవర్నమెంటు సుప్రీం కోర్టుకు వెళ్ళాలి. మేము మంచి చెడ్డలు విచారిస్తున్నాము. అనే సందర్భం గవర్నమెంటుకు రాదని నా మనవి. ఆ తీర్పును గవర్నమెంటు accept చేస్తున్నదా, లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏదైతే తీర్పు పోర్షన్‌గా వున్నదో అది అంగీకరిస్తాము. ఏవైతే తీర్పు చెప్పే సందర్భంలో కొన్ని విషయాలు చెప్పారో అవి ఆలోచించవలసి వుంది.

శ్రీ జి. లచ్చన్న :—సభానాయకులు తీర్పుకు సంబంధించిన portion accept చేస్తున్నాం అన్నారు. చేసే వుంటారనుకొంటున్నాను. లేకపోతే అప్పీలుకు వెళ్లాలి. అయితే దీనికి సంబంధించిన వ్యక్తుల మీద, ఉద్యోగుల మీద ఏమి చర్య తీసికొన్నారు?

Sri V. B. Raju :—Let our discussions be pertinent to the point We are not going into the merits of the judgment We are only concerned about the consequences of the judgment so far as the Board is concerned, not even the House is concerned. The Board is actually functioning under the Government finances ; the Legislature has a right to actually supervise things and know about them. When the Court has said a certain thing, we have to respect it ; Government said it has accepted. When the Government has accepted it, when allegations are against the members and the Chairman, when the Court has said about it, it is for the Government suo moto to take action : it is not for the House to discuss even. You yourself have been kind enough to say why the Government should have any objection for instituting an independent enquiry enquiry not into the Judgment or the court affairs, but into the functioning of the Housing Board so far as this particular matter of allotment of houses is concerned.

Mr. Speaker.—With regard to the functioning of the member, suppose the enquiry committee comes to the conclusion that they acted properly.

Sri V. B. Raju :—It is allright.

Mr. Speaker :—Then what becomes of the observations of the High Court?

Sri V. B. Raju :—No criminal action will be taken.

Mr. Speaker :—That means the High Court judge would have made observations unwarrentedly. Members want the enquiry Commitee to vindicate their own position.

Sri V. B. Raju :—I do not want to enter into an argument with the Chair. My submission is what executive action Government should actually follow the judgment? Every judgment must be followed by Governmental action ; then only we will be respecting the Court. The Court has said that there is something which is mala fide-I do not use that word Mala fide, I would say, some irregularity . Then the Government must know whether irreguarity has taken place or not. Those persons who are responsible for that must be punished. How they should be punished ? All these things follow the judgment. That is what we want the Government to do.

Mr. Speaker : –The Chief Minister has said that they are examining the whole thing and that Government would also obtain the explanation of the Chairman and after that will decide as to what should be done, regarding Governmetal action. What else do you want the Chief Minister to do ? The question is that he has nothing more to do. Of course, the only thing is we can ask the Chief Minister to expendite this thing as early as possible.

(At this stage, some members stood up in their seats).

Mr. Speaker ;—No further discussion.

శ్రీ జి. లచ్చన్న :—దీనిలో రెండు యాస్పెక్ట్స్ వున్నాయి. జడ్జిమెంటుకు సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. ఈ హౌసింగ్ బోర్డు ఫంక్షనింగ్ ప్రాపర్‌గా లేదనే భావం శాసనసభలో వ్యక్తం అవుతున్నప్పుడు శాసనసభలోని అన్ని పార్టీలతో కూడిన కమిటీ వేసినందువల్ల ముఖ్యమంత్రిగారి హ్యాండ్స్ బలపడటం జరుగుతుంది. Functioning of the Housing Board వేరు, Juogement వేరు అని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—కోర్టు జడ్జిమెంటు దృష్ట్యా నాన్ అఫీషియల్స్ రాజీనామా ఇచ్చారు. రాజీనామా ఇస్తూ జడ్జిమెంటు గురించి ఏమీ మాట్లాడకుండా హౌసింగ్ బోర్డు ఫంక్షనింగ్ మీద ఎంక్వయిరీ చేయాల్సిన అవసరం వుందని వారు కోరారు. రిజిగ్నేషన్ లెటర్స్ మంత్రిగారికి పంపారు. మొన్న డెప్యూటీ స్పీకరుగారు ఆ లెటర్స్ కాపీలు అందరకూ అందచేస్తాం అని అన్నారు. దానిమీద విచారణ చేయించటానికి ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు. మెంబర్స్ రాజీనామా ఇచ్చి విచారణ జరిపించాల్సిన అవసరం వుందని తెల్పినప్పుడు ఎంక్వయిరీ చేయించటానికి సందేహించవలసిన అవసరం లేదు. హౌసింగ్ బోర్డు ఫంక్షనింగ్‌లో ఎలాట్‌మెంటు విషయంలో కాని, ఇతర వాటిల్లో జరిగిన వాటి గురించి ఎంక్వయిరీ చేయించి యాక్షన్ తీసికొనటానికి జడ్జిమెంటు ఏ విధంగా అడ్డు వస్తుంది అధ్యక్షా ? అధ్యక్షా, తమరు మౌనంగా వుంటే నేను ఏమి చెప్పాలి ? I am helpless.

మిస్టర్ స్పీకర్ :—నేనేమీ చెప్పదలచుకోలేదు. మీరు చెప్పదలచుకొన్నది మీరు చెప్పండి. I have gone through the letters of resignation of those members. They have made certain allegations against the Chairman. They also said that they have not been given an opportunity to explain their position. They also said that full facts were not placed before the High Court for coming to a conclusion. They have several things and they want an enquiry Committee to be appointed for enquiring into all these things. What they feel is that if the High Court had been appraised of all the facts the High Court would not have come to that decision Now, as against the judgement of the High Court, can an enquiry committee be appointed. That is one thing. It is for the Government to get it examined. Now, the position is they say they have not been given an opportunity and full facts have not been placed before the High Court. All those things can they be considered by the Enquiry Committee? It is for the Government to consider all those things, examine all those things and see what it should do.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, మాకు అర్థమయినంతవరకు హైకోర్టు జడ్జిమెంటులో ఒకటి వుంది. దానిలో మాలఫయిడ్ అనో, ఇరెగ్యులారిటీస్ అనో వారు చెప్పారు. అది అయిన తరువాత నాన్ అఫిషియల్ మెంబర్స్ అందరూ ఎలిగేషన్స్ చేశారు. ఏమైనప్పటికీ, హైకోర్టు జడ్జిమెంటుకు సంబంధించి కాకుండా, నాన్ అఫిషియల్స్ చెప్పింది మాత్రమే బేస్ కాకుండా ఒక్క ఎస్టాబ్లిష్ ఫాక్టు హౌసింగ్ బోర్డు ప్రాపర్‌గా ఫంక్షన్ చేయలేదు; చాలా ఇరెగ్యులారిటీస్ వున్నాయనేది — that is a settled fact. అందువల్ల హైకోర్టు జడ్జిమెంటు రిఫరెన్స్ లేదు. నాన్ అఫిషియల్స్ చెప్పిన ఎలిగేషన్స్‌కు మాత్రమే పరిమితి కావలసిన అవసరం లేదు. But at the same time the settled fact is that there are some serious irregularities in the functioning of the Housing Board. అయినప్పుడు ఈ House Committee ని ఎందుకు ఏర్పాటు చేయకూడదు. They can go into the whole question.

Mr. Speaker :—I asked the Chief Minister to consider all those questions.

శ్రీ ప్రగడ కోటయ్య : కనీసం గవర్నమెంటు విచారణ చేయించటానికి ఇష్టపడకపోతే తమరు ఒక House Committee వేయండి. It is House property.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి తిమ్మారెడ్డి :—నేను ఒక విషయం తమ దృష్టికి తెస్తాను. ఇరిగేషను మంత్రిగారినికూడ పిలిపించాలని కోరుతున్నాను. మార్చి 20వ తేదీ 'ఆంధ్రజ్యోతి' లో ఒక కార్టూను వేశారు. ఆ కార్టూనులో అసంబ్లీని అవమానపరిచే విధంగా వ్రాశారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఒకరే చూశారేమో, ఎవరూ చూచినట్లుగా లేదు.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—నేను కాపి కూడ తెచ్చాను. ఇది అసంబ్లీ కాదు నా పూర్తి పేరు పద్మప్రియ అటువంటి విధంగా........

మిస్టర్ స్పీకర్ :—అసంబ్లి అంటె పదిమంది కూర్చున్నచోటు అసంబ్లి అవుతుంది, లెజిస్లేటివ్ అసంబ్లి అని కాదు. నాకు పంపించండి.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, కె. సి. కెనాలు క్రింద కర్నూలు కడప జిల్లాలో నీటి పారుదల అవుతుంది తమకు తెలుసు.

మిస్టర్ స్పీకర్ :—నోటీసు ఇవ్వండి.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—నోటీసు ఇస్తాం. అది అతి తీవ్రమైన విషయం. పరిమళ్ళ ఎండిపోతున్నాయి. కొన్ని కోట్ల రూ. లు నష్టం కలుగుతున్నది. రైతులకు పంటలు పాడయి నష్టం కలిగింది. వారిని రక్షించాలి.

మిస్టర్ స్పీకర్ :—రేపో ఎల్లుండో చూస్తాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది కొత్త విషయం కాదు. కనుక్కుందాం.

Sri V. B. Raju :–The Minister for Education has promised to make a statement today on the situation of teacher's strike.

Mr. Speaker :–Let us first dispose of the points raised by the members.

Smt. J. Eswari Bai :–The Chief Minister has told this House on Friday, March 21, 1970, that the Presidential Order enlarging the powers of the Regional Committee has come into force from March 9, 1970. ఆ తరువాత మన చలపతిరావుగారు రెయిజు చేశారు. ఎవరైనా కోర్టుకుపోతే ఆర్డరును ఛాలెంజి చేస్తారు. రీజినల్ కమిటికి పవరు ఇస్తే తెలంగాణావారు సంతోషపడరు. ఇక్కడ ఆంధ్ర మెంబరుకూడ అపోజు చేశారు. దానివిషయంలో ఆర్డర్సు ఎప్పటినుంచి ఇంప్లిమెంటు చేస్తారు. ఆంధ్ర బడ్జెట్ తెలంగాణా బడ్జెట్ సెపరేట్ చేస్తారా ఇవన్నీ ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

Mr. Speaker :–He has asked the members to put a short-notice question. A short notice question has been given notice of and it has been called on 30-3-70 If you have any supplementaries they may be put on that date.

శ్రీ కె. కృష్ణమూర్తి :—రేపు 25 వ తేదీన రాష్ట్రం మొత్తంమీద సత్యాగ్రహం చేస్తున్నారని ముఖ్యమంత్రిగారికి తెలుసు. ప్రభుత్వానికి తెలుసు. సభ్యులకు తెలుసు. ఏమి చర్యలు తీసుకున్నారో ముఖ్యమంత్రిగారు శెలవివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—మీరు మాట్లాడిన విషయాలు చెబితే వారు చెబుతారు.

శ్రీ పి. వెంకట్రావు :—చాలాసార్లు పంచాయితీరాజ్ మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అసంబ్లి సమావేశంలో ఉన్నప్పుడు జిల్లాసమితి పంచాయతీ సమితి మీటింగులు పెట్టవద్దు అన్నాము. 24–3–70 న మీటింగు అని నాకు నోటీసు వచ్చింది. మీరు ఇన్‌స్ట్రక్షను ఇస్తున్నారా లేక వారు డిసొబె చేస్తున్నారా తెలియచేయ కోర్తాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ తోట రామస్వామి :—మీరు చెప్పినట్లుగా లీడర్సు ఆఫ్ ది అపోజిషన్‌ను పిలిపించండి, 30వ తేదిన పిలిపించి ఎగ్జామిన్ చేస్తామండి.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—నో, నో, మేము మొత్తుకొంటూనే ఉన్నాము. మీరు చెప్పుతూనే ఉన్నారు. అది ఒటే చేయడంలేదు.

శ్రీ తోట రామస్వామి :—దానికి నివారణోపాయము చూడాలండి.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

### re : FIFTH STEEL PLANT AT VISAKHAPATNAM

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :—నాల్గవ ప్లాన్ 824 కోట్లు నుండి 775 కు వెళ్లి, 775 నుంచి 700కు వెళ్లి, అక్కడ నుంచి 635కు వెళ్లి అక్కడ నుంచి మళ్లి తగ్గి చివరకు 420 కోట్లకు వచ్చేసింది ప్లాను ఇంకా ఎక్కడికి పోతుందో ఎవరికి తెలియదు ఈ వ్యవహారము చూస్తే "ఏ నాటి అగ్రహారము మానాటి కంద్రి కాయ మాపున తీరన్, నానాటికి తీసికట్టు నాగంబట్టు" అన్నట్లుగా ఉంది ఇక స్టీల్ ప్లాంటు గురించి మనము అసెంబ్లీకి వచ్చిన తరువాత, ఫిబ్రవరి 10వ తేదిన ఒక స్టేట్ మెంటు వచ్చింది. ఏమని........ ....

"Altering its earlier decision which envisaged a single public sector fifth steel plant, the Government is likely to make siumultaneous announ ement of setting up three steel units at Hospet, Salem and Visakhapatnam."

"While the Centre had not yet decided the order in which the three plants are to be set up, the one at Vizag and Hospet will be mild steel with a capacity of two million tons each. The Salem one will be a special steel unit."

"The Union Ministry of Steel and Heavy Engineering is tight lipped over the decisions expected on the new steel plants in Salem and other places in the South. However, a few hints that have been thrown, suggest that the Tamil Nadu Government will be able to prevail upon the Centre to sanction the long-awaited project·

The approval of the Rs. 20-crore project for the setting up of a pelletisation plant to process the Salem iron ore, is mentioned as the first step in this direction. A final desision is expected from the Centre by the time the National Development Council meets later this month."

"There are indications that the Planning Commission is in favour of including the Salem steel project in the Fourth Plan. In fact, enough hints have been thrown to suggest that the Tamil Nadu Government can now think of steps to go ahead with the project.

One remark heard in this connection is that the State Government should not insist on a conventional integrated steel plant of a million tonnes capacity with a blast furnace complex but should go in for a low alloy and carbon steel plant of half a million tonnes capacity. But this suggestion ignores the fact that the two expert reports on the project envisaged only a special steel plant."

"Mr. R. T. Parthasarathy, who is a member of the Prime Minister's Committee of M. Ps. on Planning said here today that the Union Government would announce shortly its decision approving the Rs. 100-crore Salem Steel Plan project to make special steel and including it in the Fourth Plan."

"The Chief Minister Mr· Karunanidhi had demanded an immediate announcement by the Prime Minister, Mrs. Indira Gandhi, about the Salem Steel Plant and also substantial shares from the Centre's Special assistance."

"Though the Planning Commission has already given the green signal and made a provision of Rs. 115 crores in the Fourth Plan for the proposed steel plant at Salem, Visakhapatnam and Hospet, the Prime Minister is awaiting a political opportune and advantageous moment to announce the decision." అందువల్ల దీంట్లో వారు వచ్చిన తరువాతగాని చెప్పరు అనేది ఉన్నది. ఈ అన్నింటి రీడింగు ఏమిటంటే మొట్టమొదట 500 కోట్ల రూపాయలు ఖరీదు అవుతుంది ప్లాంటు అని చెప్పారు. ఇపుడు మనది ఎంతది అవుతుందో తెలియదు. సేలం స్టీలుప్లాంటు చాలా ప్రధానంగా ఉంటుందని ఇవన్నీ బ్యాక్‌వర్డుకు పోయినాయని. ఆ తరువాత బ్యాక్‌వర్డుకు పోయిన విశాఖపట్టణముది అస్తగస్తంగా ఉన్నదని. హాస్పేటది ఏమైనా పోవాలి అనేటటువంటి కాన్ఫిడెన్సు ఉన్నది. కాని సెటల్‌డ్ ఫ్యాక్టు ఏమిటంటే ఒక సేలంకు మాత్రము ఇవ్వడం జరుగుతుందని, మొత్తము నేషనల్ డెవలప్మెంటు కౌన్సిలులోగాని. ఆ తరువాత చర్చ వచ్చినప్పుడుకూడా ప్రతివారిని అడగడం మొదలుపెట్టారు, నవ్వుతూకూడా అడిగారు—ఏమండి బ్రహ్మానందరెడ్డిగారూ, మీకు కూడా కావాలి అని అంటే ఇంకెవరో మాకుకూడా కావాలి అంటే, ఇది పిల్లల ఆటలక్రింద తయారైనట్లు పత్రికలలో కనపడుతుంది. అందువల్ల స్టీల్‌ప్లాంట్ చివరకు స్టోలన్ ప్లాంటు అయిందా ? ఆంధ్రప్రదేశ్ అడిగినటువంటి మొట్టమొదటి ఇండో-అమెరికన్ కన్‌సోర్టియమ్‌వారు తయారు చేసినటువంటి స్టీల్ ప్లాంటుయొక్క కెపాసిటీ ఏమిటి, దాని ప్రకారంగా వచ్చినస్కీము ఏమైంది ? అది మనకు వస్తుందా లేదా, మధ్యప్రదేశ్‌కు పోతుందా ? అదేమైనా వివరంగా చెప్పకతప్పదు. జనము అంతా ఆందోళనలో ఉన్నారు. దీనికోసం అనేకమంది త్యాగాలు చేసినటువంటి ప్రజానీకము ఉన్నది. అట్లాంటిదానికి ఏమి జరిగింది ? నాల్గవ ప్లాన్‌కూడా ఫయినలైజ్ అయింది. కనుక ముఖ్యమంత్రిగారిని చెప్పమని వారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఈ విషయంలో మొట్టమొదటినుంచి తమకు తెలుసు. కన్సోర్టియమ్‌వారు సిఫార్సుచేసిన విషయము. దాని దరిమలా జరిగినటువంటి ఆలస్యము, ఆ ఆలస్యంవల్ల ఆంధ్రదేశములో ఎంత నిస్పృహగా ఉందో తమకు తెలుసు. అందుకనే ఈ ప్రభుత్వము పదే పదే 3 నెలలకొకసారి, 6 నెలలకొకసారి కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, ఫిఫ్త్ స్టీల్ ప్లాంట్ విశాఖపట్టణములో వచ్చితీరాలి అనేటటువంటిది మనము చెప్పుతూ వచ్చాము. ఏ అవకాశము వచ్చినప్పటికీ నేషనల్ లెవల్‌లో ఇది స్పెసిఫిక్‌గా రెయిజ్ చేయడం జరుగుతున్నది. మొన్నకూడా 22 వ తేదీ మార్నింగు డిస్కషన్‌లో నేను మరీ స్పష్టంగా దాని విషయముకూడా లేవదీశాను. నేను ప్రైంమినిస్టరుగారితో కూడా మాట్లాడినాను. దీనివల్ల తప్పకుండా విశాఖపట్టణము స్టీల్‌ప్లాంట్ వస్తుంది అనేటటువంటి నమ్మకము నాకు ఉన్నదని మనవిచేస్తున్నాను. అనవున్స్‌మెంటు ఎప్పుడు చేస్తారు అనేది వేరే విషయము అనుకోండి. ఒకవేళ పట్టవచ్చు. 15 రోజులు పట్టవచ్చు. ఎంతైనా పట్టవచ్చు. అందుకని ఈ ఫిఫ్త్ స్టీల్‌ప్లాంటు అనేటటువంటిది విశాఖపట్టణములో రావాలని. అయితే దానికిగాను మీకు తెలుసుననుకోండి—ఇప్పుడు మనము అడ్వాన్సు యాక్షన్ చాలా చేయవలసియుంటుంది. స్టీల్‌ప్లాంట్ అంటే it is not a matter for one or two years, it is a matter for 7 or 8 years. అందుకని అది వస్తుందని గట్టి ఆశ ఉన్నది.

మాట్లాడిన ఫలితంగా అని నేను మనవిచేస్తున్నాను సభవారికి, సభవారిద్వారా ఆంధ్ర ప్రజకు మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక క్లారిఫికేషన్ అండి. దాని బట్టి చూస్తే వారు స్టీల్ ప్లాంటు చిన్నది ఏదో విశాఖపట్టణముకు ఇవ్వాలని, పెద్దది సేలముకు ఇవ్వాలని అగుపడుతున్నది. మొత్తము ప్రకటన ఏది చూసినప్పటికి కూడా సేలము మీద కాన్‌సెంట్రేట్ అవుతున్నది గాని మనది ఎక్కడా లేకుండా పోతున్నది, డ్రౌన్ అయిపోతున్న దేమో అని అనుమానము ఉన్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అనుమానము ఉండడానికి వీలులేదండి. మొట్ట మొదట సేలమ్ స్టీల్ ప్లాంటు అలాయ్ స్టీల్ ప్లాంటుగా చేయాలని మొట్టమొదట రిపోర్టు హాఫ్ మిలియన్ టన్సు కెపాసిటీ అని. But, what the present thinking is I do not know.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినది అంతా, తప్పకుండా పదే పదే మన ప్రభుత్వము చెప్పుతున్నది, ఆశగా ఉన్నది అన్న ఆ పాత మాటే చెప్పుతున్నారుగాని ఇటీవల కేంద్ర ప్రభుత్వము నుంచి, మంత్రులనుంచి వచ్చినటువంటి వార్తల దృష్ట్యా గౌరవసభ్యులు గోపాలకృష్ణయ్యగారు అడిగినట్లుగా విశాఖపట్టణానికి ప్రమాదము లేకుండా ఉంటుంది అని నేను గట్టిగా ఈ సభద్వారా ఆంధ్ర ప్రజలకు చెప్పగలను అనేటటువంటి మాట గట్టిగా చెప్పితే కొంత ధైర్యంగా ఉంటుందేమోనని నా మనవి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అదేనండి నేను మనవిచేసింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : - ఇప్పుడు వస్తుందన్నారు. మనకు ఏమి అగుపడుతున్నదంటే ప్రతి ప్రాజెక్టు వస్తున్నట్లు అగుపడుతుంది. అది మ్యుటిలేట్ అయి ముక్కలు అయి ఒక చోట బాయిలరు, ఒక చోట బాల్‌బేరింగు, ఒక చోట చివరకు చిన్న ప్లగ్సు మనకు మిగిలేటటువంటి పద్ధతిలో, తమకు తెలుసు, హెవీ ఎలెక్ట్రికల్స్‌లో జరిగినాయి. అట్లాగే విశాఖపట్టణములో ఇదివరకు వచ్చినటువంటిది ఒకటి జరిగిపోయింది. మరి ఇది కూడా అట్లాగే జరుగుతుందా లేకపోతే ఏ పద్ధతిలో ఉంటుందని, అది కూడా కాస్త ఇండికేషన్ ఇస్తే కాస్త ఉత్సాహంగా ఉండడానికి వీలుంటుంది, కనుక అది చెప్పగలరా అని అడుగుతున్నాను.

### re : NEED FOR SANCTION OF FUNDS TO THE SAMITHIS FOR REPAIRS TO ROADS AND TANKS IN KAVALI TALUK.

శ్రీ టి. రామస్వామి :—ఈ మధ్య వచ్చిన అధిక వర్షాలకు మూడు రోడ్లు దెబ్బతిన్నవి. 50 వేల రూ.లకు ఎస్టిమేట్ చేసి కలెక్టర్‌కు పంపించటం జరిగింది, కలెక్టర్ డబ్బు ఇంకా రిలీజ్ చేయలేదు. రిలీజ్ చేయటానికి చీఫ్ ఇంజనీర్‌గారు ప్రెస్ చేస్తున్నారు. పంచాయితీరాజ్ క్రింద ఉన్న 11 మైనర్ ఇరిగేషన్ టాంక్స్ దెబ్బతిన్నవి. దానికి 40 వేల రూ.ల ఎస్టిమేట్ చేశారు. 10 వేల రూ.లు ఇచ్చారు.

10 వేల రూ.ల పనులు చేశారు. కలెక్టర్‌గారు ఇంకా 5 లక్షల రూ.లు ఇస్తామని ఇండికేషన్ ఇచ్చినారు. నెల్లూరు జిల్లాలో డేమేజ్ అయిన టాంక్స్‌కు 5 లక్షలు ఇస్తామన్నారు. అందులో మిగతా ధనాన్ని తీసుకొని యీ 11 బాగుచేయటానికి ప్రయత్నం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

*re* : DIFFICULTIES OF STUDENTS WHO HAVE FAILED IN X CLASS EXAMINATION HELD IN OCTOBER, 1969.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, తెలంగాణా పోరాట సమయంలో తెలంగాణాలో, యీ జంటనగరాలలో పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ జరగలేదు. అందువల్ల ఇక్కడ ఉన్న ఆంధ్రులు పదవ తరగతి స్టూడెంట్స్ జూనియర్ కాలేజీలలో ఎడ్మిషన్స్ కోసం ఏమి కావాలి అన్న సమస్య ఏర్పడింది. అపుడు ప్రభుత్వం ఒక ఫెసిలిటీ కలుగజేసింది. తెలంగాణాలో చదువుతున్నటువంటి ఆంధ్ర పదవ క్లాస్ విద్యార్థులు ఆంధ్ర ప్రాంతంలో గవర్నమెంట్‌ద్వారా ఏర్పాటు చేయబడినటువంటి ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌లో కూర్చుని, అందులో పాసైన విద్యార్థులకు జూనియర్ కాలేజీలలో ఎడ్మిషన్స్ ఇచ్చేటటువంటి అవకాశం కలుగజేయబడింది. ఈ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ఆంధ్ర ప్రాంతంలో యూనివర్శిటీ లెవెల్‌లో చాలా కట్టుదిట్టంగా జరిగి, ఫిల్టర్ అవుట్ చేసి, 60, 70, 80 మార్కులు వచ్చిన వారిని మాత్రమే జూనియర్ కాలేజీలలో చేర్చుకోవటం జరిగింది. వారు ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్ పాసై, జూనియర్ కాలేజీలలో చేరి, కాలేజి వాతావరణమునకు అలవాటు పడి పుస్తకాలు చదువుకొంటూ ఉన్న పరిస్థితిలో—ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ పబ్లిక్ ఎగ్జామినేషన్ కాదు అనే మిషతో, వారికి మళ్ళీ అక్టోబరులో పబ్లిక్ ఎగ్జామినేషన్ పెట్టారు. వారు 6 మాసాలనుండి కాలేజీలలో చదువుతూ ఉన్నప్పుడు - వారు ఎప్పుడో చదివిన 10వ తరగతి పుస్తకాల మీద ఇపుడు వారిని జవాబులు వ్రాయమనటం ఎంత సమంజసంగా ఉంటుందో గమనించండి. ఇపుడు జరిగిన పబ్లిక్ ఎగ్జామినేషన్‌లో — గుంటూరు తదితర సెంటర్స్‌లో జరిగిన ఎగ్జామినేషన్స్‌లో 55 స్టూడెంట్స్ అపియర్ అయితే ఒకరు మాత్రమే పాసైనారు. మిగతా వారంతా ఫెయిల్ అయినారు. ఈ ఫెయిల్ అయినవారి గతి ఏమిటి ? వారు పబ్లిక్ ఎగ్జామినేషన్ పాసైతేగాని, జూనియర్ కాలేజీలలో కంటిన్యూ కావటానికి వీలులేదు అంటున్నారు. ఒకటి రెండు మార్కులతో ఫెయిల్ అయినవారు కూడ తిరిగి పదవ క్లాసులోకి రావాలా ? లేక అటువంటివారు జూనియర్ కాలేజీలలో కంటిన్యూ అయ్యే ఫెసిలిటీస్ ఇస్తారా ? తెలంగాణాలో జరిగిన ఎగ్జామినేషన్ రిజల్ట్స్ 80 పర్సెంట్, 90 పర్సెంట్ వచ్చాయి. దానిననుసరించి, పదవ క్లాసునుండి ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌లో పాసై జూనియర్ కాలేజీలలో చేరినటువంటి ప్రతి విద్యార్థికి—తిరిగి పబ్లిక్ ఎగ్జామినేషన్‌లో కూర్చునే అవసరం లేకుండా ఎగ్జంప్షన్ ఇచ్చి, వారిని జూనియర్ కాలేజీలలో కంటిన్యూ చేసేటట్లు మంత్రిగారు ఆర్డర్ పంపిస్తేనే వారికి కొంత లాభం చేకూరుతుంది. మంత్రిగారు దయతో అటువంటి అవకాశాన్ని ఆంధ్ర విద్యార్థులకు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఇందులో మినిస్టర్‌గాని, ప్రభుత్వంగాని దయతో అంగీకరించవలసినది ఏమీ లేదు. ఇదివరకు చేసిన దానిలో కూడ

దయతో అంగీకరించి చేసినది లేదు. ఇది ఆంధ్ర—తెలంగాణా అనే విచక్షణ పెట్టి, ఆంధ్ర విద్యార్థులకొరకు కూడ చేసింది కాదు అపుడు ఇక్కడ పరీక్షలు జరిగే పరిస్థితి లేదు. అవతల పరీక్షలు జరిగాయి. ఇక్కడ నుండి ఎవరైనా వెళ్ళి (అన్ దెయిర్ ఓన్ రిస్క్) మళ్ళీ ఏనాడు ఇక్కడ పరీక్షలు పెడితే ఆనాడు ఆ పరీక్షలో కూర్చుని అందులో ఉత్తీర్ణులు అయ్యే పక్షంలోనే కంటిన్యూ అయ్యేటట్లు—ఆ రిస్కుతో వారు అక్కడకు వెళ్ళి జాయిన్ అవటానికి తయారైతే దానికి ఏదో చాలా క్లుప్తమైన పరీక్ష—టెస్ట్—పెట్టటానికి విశ్వవిద్యాలయాలవారు అంగీకరించారు. అది ప్రభుత్వం చేసినది కాదు. ప్రభుత్వం పెట్టినది కాదు. పబ్లిక్ పరీక్ష లేకుండానే వారికి ప్రమోషన్ ఇవ్వటానికి వారు ఆ నాడు అంగీకరించ లేదు. ఇపుడు కూడ అంగీకరించటం లేదు. ఇది ప్రభుత్వం చేతిలోఉన్న విషయం కాదు. ఇపుడు పరీక్షలో కూర్చుని ఫెయిల్ అయినవారు మళ్లీ పరీక్షకు కూర్చోవలసివస్తుంది. పబ్లిక్ పరీక్ష పాసైనవారుమాత్రమే కన్ఫరమ్ అవుతారు. ఫెయిల్ అయినవారి ఎడ్మిషన్ కేన్సెల్ అవుతుంది. అంతకన్నా ఇపుడు చేయగలిగింది ఏమీ లేదు. వారు మళ్లీ పరీక్షకు కూర్చోవలసి వస్తుంది.

శ్రీ కె. మునుస్వామి :—ఇది దీర్ఘంగా ఆలోచించవలసిన విషయము. మెజారిటీ పీపుల్ సఫర్ అవుతున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇది డెమాక్రటిక్ కాదు. ఇది మెజారిటీ మైనారటి సమస్య కాదు. This arrangement was arrived at subject to the condition that they should pass the examination whenever it is held and also subiect to the condition that the test they had taken is not public examination ; it was only a test, an entrance test and the University has agreed to it with great difficulty and they will never agree to dispense with the public examination.

శ్రీ కె. మునుస్వామి :—ఈనాడు వారు కాలేజిలో చేరి ఆ వాతావరణానికి పూర్తిగా ఛేంజ్ అయినారు. How are they to manage.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇందులో ఎట్మాస్ఫియర్ క్వశ్చన్ ఏమీ లేదు. వారు వచ్చి పరీక్షకు కూర్చోవచ్చును.

*re :* Non-Payment of salaries to the teachers working in Eluru and Gudur Municipalities.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—అధ్యక్షా, ఇది 40 రోజులక్రితం ఇచ్చిన కాల్ఎటెన్షన్. మా ఏలూరు మునిసిపాలిటీలో ఉన్న టీచర్స్‌కు గత డిశంబరు, జనవరి, ఫిబ్రవరి—యీ మూడు నెలల జీతాలు బట్వాడా చేయలేదని తెలిసింది. దానిమీద నేను మునిసిపల్ అధికారులను అడిగితే దాదాపు 10 లక్షలు ఎరియర్స్ ఉన్నదని చెప్పినారు. సెకండరీ ఎడ్యుకేషన్ గ్రాంట్ ఎరియర్స్ చాలా ఎక్కువగా ఉంది. ఈ మధ్య మేము విద్యాశాఖామాత్యులకు చెప్పటం జరిగింది. ఈ రోజుకు 2, 3 లక్షల రూ. లు మాత్రమే విడుదల చేసినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం

రాష్ట్రం మొత్తంమీద అన్ని మునిసిపాలిటీలకు కలిపి 2 కోట్ల రూ. లు ఇవ్వవలసిన పరిస్థితిలో ఉన్నది. అసలు మేము ఇపుడు ఇస్తామన్నాము, ఇస్తామని కమిట్‌మెంట్ ఏమైనా చేశామా అని విద్యాశాఖామంత్రిగారు అర్గ్యూ చేశారు. ఆపీషియల్‌గా ఆడిట్ ఎకౌంట్ ఎంతవరకు అయినదో, అంతవరకు ఇవ్వవలసిన మొత్తం మీరు వెంటనే రిలీజ్ చేస్తే వారికి జీతాలు ఇవ్వటం జరుగుతుంది. ఈరోజు ఆదాయం తక్కువ వచ్చే మునిసిపాలిటీలు ఏ రోజుకు ఆ రోజు గండంగా గడుపుతూ చాలా కష్ట పరిస్థితిలో ఉన్నవి. మన రాష్ట్రంలోని 85 మునిసిపాలిటీలలో 80 మునిసిపాలిటీలు చాలా దరిద్రావస్థలో ఉన్నవి. ప్రభుత్వం వెంటనే ఎడ్యుకేషన్ గ్రాంట్స్ ఎరియర్స్ రిలీజ్ చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—ఈ రోజు మునిసిపాలిటీలలో టీచర్స్‌కు జీతాలు ఇవ్వకుండా పోవటం పరిపాటి అయినది. గూడూరు మునిసిపాలిటీ గురించి నేను కాల్ ఎటెన్షన్ ఇచ్చాను. ఆ మునిసిపాలిటీకి రెండున్నర లక్షలు రావలసి ఉంటే ఇంతవరకు ఇవ్వలేదు. టీచర్స్ ప్రయివేటు చెప్పుకోకూడదు అని ఇవాళ ఉదయం మంత్రిగారు అన్నారు. వారికి జీతాలు ఇవ్వక వారు ప్రయివేటు చెప్పుకోకూడదు అని అంటే. ఇక వారి పొట్ట ఎట్లా గడవాలి ? కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ టీచర్స్ సక్రమంగా, సవ్యంగా జీతాలు ఇప్పించేటట్లు చేయాలి. గూడూరు మునిసిపాలిటీకి ఇవ్వవలసిన రెండున్నర లక్షలు ఇచ్చే విషయం గురించి ప్రభుత్వం ఏమి చెబుతుందని అడుగుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఏలూరు మునిసిపాలిటీలో 69–70 లో ప్రాథమిక విద్యకు 5 లక్షల 22 వేల రూ. 173 ఖర్చు తేలింది. దాని మింజుమలె 2 లక్షల 58 వేల రూ. లు ఆదిలోనే రిలీజ్ చేయటం జరిగింది. 2 లక్షల 64 వేల 173 రూ. బాకీ ఉంది. మార్చి 4 వ తేదీన ఇది కూడ రిలీజ్ చేయటం జరిగింది. 69–70 వరకు మా బకాయి అంతా తీరిపోయిందని మనవి చేస్తున్నాను ఉన్నత విద్య గురించి ఏలూరు మునిసిపాలిటీలో schools which are eligible for 50% of the net cost of the approved expenditure. అటువంటి స్కూల్సు మాత్రమే ఉన్నవి. ఇపుడు ఉన్నటువంటి ప్రొసీజర్ ప్రకారం వారికి ఇవ్వవలసినటువంటి మొత్తములో నాలుగింట మూడు వంతులు ఎడ్వాన్స్‌గా ఇస్తారు. తక్కిన నాలుగవ భాగము చివరకు ఇసారు. ఏలూరు మునిసిపల్ కౌన్సిల్‌కు 50 పర్సెంటు గ్రాంట్ ఏదైతే ఇవ్వవలసి ఉన్నదో–అది లక్ష, 98 వేల 984 రూ. లు ఇందులో నాలుగింట మూడు వంతులు ఒక లక్ష, 49 వేల 288 రూ. ల అవుతుంది. అందులో రూ. 98,884 రిలీజ్ చేయటం జరిగింది. మిగతా 50,352 రూపాయలు 4 వ మార్చి నాడు release చేయటం జరిగింది. కాబట్టి ఇప్పుడు బకాయిలేదు Procedure ఏమంటే–ఎంత అయితే వాళ్ళకు ఇవ్వవలసి ఉంటుందో దానిలో నాలుగింట మూడువంతులు advance చేస్తారు. తరువాత 1/4th audit accounts తరువాత యిస్తారు.

In Gudur an amount of Rs. 30,290 has been fixed as grant admissible under the rules for the year 1969-70.

శ్రీ ఎ. మాధవరావు :—జీతాలు యివ్వాల్సిన విషయాన్నిగురించి ప్రభుత్వం ఏమీపట్టించుకోదా ? మునిసిపాలిటీయేనా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇచ్చాము అని చెప్తున్నాను. Current యియర్‌వి 30,290 రూపాయలు యివ్వవలసి ఉండెను. అది 4వ instalment లో పూర్తిగా release చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ప్రాథమిక విద్యకు సంబంధించి 1,23 060 రూపాయలు యివ్వవలసియుండెను. 86,330 రూ.లు అందులో యిదివరకే release జరిగినాయి. The grant of Rs. 36,730 is being released to the Municipal Council in 4 instalments during the current year 1969-70. Regarding arrears it is reported the audited financial statements have not been received from the Local Fund Audit Department. Hence the arrear grant cannot be released in the absence of financial audited statements.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు యిచ్చిన డబ్బును పాతదానికి చెల్లువేస్తారు మళ్ళీ arrears లో ఉంటారు. దానినిగురించి ప్రభుత్వం D.E O. కు పంపించి విచారిస్తాము అని ఏదీ చెప్పకుండా grants release చేశాము అంటే వాళ్ళకు సంతృప్తా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ సంవత్సరంకొరకే యివ్వమని చెప్పాము. ఈ సంవత్సరం కొరకే యివ్వమని చెప్పాము. The balance grant of Rs. 36,730 is being released by the District Educational Officer, Nellore from ou of additional allotments givenby the D.P.I. on 4-3-70.

శ్రీ మాలె వెంకటనారాయణ :—మా ఏలూరు పట్టణానికి 69-70 సంవత్సరం గురించి అడిగారుకాని 66-67 లగాయితు రావలసిన arrears వున్నాయని మునిసిపల్ అధికారులు రావడం తమకు మెమోరాండంలు సమర్పించడం జరిగింది. దాదాపు 10 లక్షల రూపాయలు. అది ఎంతవరకునిజం ? Account audit చేసినటువంటిదా, చేయనటువంటిదా ? రావాలా, అక్కరలేదా ? ఇస్తారా, యివ్వరా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆ వివరం నాదగ్గరలేదు. Audited Statement వచ్చినతరువాత చూస్తాము.

*re* : Arrest of student leaders at Hyderabad on 16-3-70.

శ్రీ టి. పురుషోత్తమరావు :—16వ తేదీన మల్లికార్జున, వీరన్న మరికొందరు విద్యార్థినాయకులను action committee మీటింగ్ జరుపుకొనే సందర్భంగా ఆ మీటింగ్‌లోపలకు పోలీసువారుపోయి arrest చేశారు. 151 Section క్రింద arrest చేశారని చెప్పారు. ఇదేదో specific గా individual nature అయిన సమస్యకాదు. యావత్ తెలంగాణా sentiment మీద reflect చేస్తున్న వ్యవహారం. ఒక సంవత్సరంగా తెలంగాణ ప్రాంతంలోవున్న ప్రజానీకానికి ఏవిధంగా బాధలు,

ఎంతటి అన్యాయాలు జరుగుతున్నాయో తమకు తెలుసు. ప్రజాస్వామ్య చరిత్రలో యిటువంటి విచిత్రమైన పరిస్థితులు చూడవలసి వచ్చినది. ఆంధ్రనుంచి వచ్చిన శాసనసభ్యులుగాని యితరులు ఎవరో కొందరు సరిగా అర్థం చేసుకుంటున్నారు గాని తెలంగాణా విషయంలో ఏదో ఒక incident అయినంతమాత్రాన ఏదో అవాకులు చెవాకులు చెపుతూ రెచ్చిపోతూ అన్యాయం జరుగుతున్నది, ఘోరం జరుగుతున్నదని శాసనసభలో, బయట అంటున్నటువంటి విషయాలు తమకు తెలుసు.

శ్రీ సి. వి. కె. రావు :—అవాకులు చెవాకులు మాట్లాడవచ్చునా ?

Sri T. Purushothama Rao :—I have not referred to him.

Mr. Deputy Speaker :—He (Sri C. V. K. Rao) has a right to refer to me.

శ్రీ టి. పురుషోత్తమరావు :— Rules వుంటే తమను అడగవలసిందే. లోకసభ స్పీకర్ గుండాయిజం అనే పదజాలాన్ని వినియోగిస్తుంటే అది అనుమతించబడ్డప్పుడు నేను ఏదో అవాకులు చెవాకులు అన్నంత మాత్రాన....

Mr. Deputy Speaker :—If it is unparliamentary, then I shall see that it is removed.

శ్రీ టి. పురుషోత్తమరావు :— బస్సులు కాలబెడుతున్నారు అనే అంశంపై— అది మంచిదని నేను అనను. కాని ఎవరో కాలబెట్టారో వారిని నిలబెట్టి కాల్చాలి. కాల్చి బస్సులముందు వ్రేలాడగట్టాలి అనే నియంతృత్వ ధోరణిలో, ఫాసిస్టు ధోరణిలో మాటలు జరుగుతూ ఉంటే ఏమి చెప్పాలి ?

Mr. Deputy Speaker :—Student leaders ను arrest చేసినారు. ఆ circumstances అన్నీ మరల...

Sri M. Manik Rao :—It is Inter-related ; it will arise this is important; we have to refer to it.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—16th arrest చేశారు. ఏమి కారణాలు లేకుండా చేశారా ? ఏమి కారణాలతో చేశారు ? చెప్పండి.

శ్రీ టి. పురుషోత్తమరావు :— కేవలం vindictive గా, కారణాలు లేకపోయినా యిష్టం వచ్చినట్లు తెలంగాణావారిని నలుగురిని arrest చేస్తే sabotage అవుతుంది. తెలంగాణా movement ను పూర్తిగా sabotage చేశామని పేరు తెచ్చుకోవాలని arrest చేయడమే గాని కారణాలు ఉన్నాయని అనుకోను. కారణాలు లేవని నిక్కచ్చిగా చెప్పగలను. గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. Steel Plant కావాలి అన్నారు. దానికి ఎన్నో త్యాగాలు జరుగుతున్నాయి. నిజంగా హర్షించదగిన విషయం. ప్రజలు వారి అసంతృప్తి ని ఎంత తీవ్రంగా వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో ఎంతమంది పోలీసువారిచే కాల్చి చంపబడ్డారు ? ఎన్ని బస్సులు కాలబెట్టడం జరిగింది ? అటువంటిది ఒక public sentiment వచ్చినప్పుడు

public feeling express అయినప్పుడు ఏదో ఒకటి రెండు సంఘటనలు జరగడంతో దానిని విచిత్రంగా సభ దృష్టికి తీసుకురావడం మంచిది కాదని వినయపూర్వకంగా కోరుతున్నాను. ఈ సందర్భంగా ఎవరిని అయితే విద్యార్థి నాయకులను arrest చేశారో, యిప్పటికైనా ఆ ఆర్డరును ఉపసంహరించుకొని వారిని release చేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, మల్లికార్జునుని, యింకా 8 మంది, 9 మందిని పట్టాలి అని పోలీసు అనుకుంటున్నది. Action Committee meeting తీసుకోవాలి అని వాళ్లు room లోకి వెళ్ళేటప్పటికి పోలీసు వచ్చేసింది. ఈ agitation ఎందుకు వచ్చింది ? 12, 13 నెలలు అయిపోయింది. తెలంగాణాలో agitation నడుస్తున్నది. పిల్లలందరు ఒకటే నినాదం ఉన్నది. తెలంగాణా కావాలి అని ఆ నినాదంపైన ఈనాడు కూడ వాళ్ళ protest meeting లు జరుగుతున్నాయి. Peaceful గా వారు strike చేస్తున్నారు. వీరన్న, జలీల్‌పాషా, కమలా మనోహర్ వీళ్ళందరిని పట్టారు. జలీల్‌పాషాను కోర్టుకు తీసుకుపోలేదు. మేజిస్ట్రేటు ఎదురుగా produce చేయలేదు. ఎక్కడనో ఒక cell లో వేశారు. తండ్రి పోయాడు కలవడానికి ఇతరులు పోయారు. కలవడానికి కూడ యివ్వడం లేదు. అన్నం తీసుకుపోతే అన్నం కూడ యివ్వడం లేదు ఇట్లాంటి provocation ప్రభుత్వం చేసినట్లయితే చాల తీవ్ర పరిణామానికి దారి తీస్తుందని చెప్తున్నాను. పిల్లలతో చెరలాటలాడడం బాగా ఉండదని చెప్తున్నాను. ఆ పిల్లలను ఎందుకు పట్టారు. వాళ్లు well educated boys. అందులో డాక్టర్స్ వున్నారు, ఇంజినీర్సు వున్నారు. వారు కాలబెట్టేటప్పుడు చూశారో వాళ్ళు peaceful గా మీటింగు చేస్తున్నారు. వారు సత్యాగ్రహం శాంతియుతంగా చేస్తున్నారు. అటువంటప్పుడు పోలీసువాళ్ళు provoke చేయడంవల్ల సహజంగా పిల్లలలో అలజడి వస్తుంది. అంతేగాక, నిన్న గౌరీశంకర్ అనే అబ్బాయిని, అతనితోబాటు మరికొంత మందిని అరెస్టుచేశారు. ఇక్కడ మొన్నకొంతమంది మెంబర్సు మాట్లాడుతూ చాలా provoking observations చేశారు. వారికి అంతకష్టంగా వున్నప్పుడు రెండు రాష్ట్రాల ఏర్పాటుకు ఎందుకు ప్రయత్నం చేయకూడదు ? తెలుగు మాట్లాడే రాష్ట్రాలు రెండువుండడంవల్ల నష్టమేమున్నది ? ఇటువంటి మాటలు తెలంగాణావారు యింకెంత మాత్రం సహించరని మనవిజేస్తున్నాను. ఆ పిల్లలను కొట్టడం, పంపడం యిదంతా మానుకోవాలి. మీకు యిష్టం లేకపోతే, ఏదో ఒకటి సెటిల్ చెయ్యండని మనవి జేస్తున్నాను.

Sri M. Manik Rao :—On a point of information, Sir మొన్న గౌలీగూడ మీ యింటి ప్రక్కనే students గొడవ చేశారని రోడ్డు మీదకు తీసుకొచ్చి, కొట్టి రెండు రోజులు Police Station లో పెట్టారు.

Sri J. Vengal Rao :—On 15th March, the Telangana students Action Committee under the chairmanship of Mr. Mallikharjun convened a meeting at their office situated at Narayanaguda cross-roads. It was attended by the student leaders and represen̈taves of

the students of various high schools including Mr. Mallikharjuna and Sri Suresh and others.

In the meeting, they conspired on the ways and means to accelerate the achievement of separate statehood for Telangana by intensifying the agitation and indulging in violence. In the meeting they also resolved that the separate state for Telangana region would not be achieved by peaceful means and that it could only be achieved by violence. It was further resolved that they should damage the A. P. S. R. T. C. buses by pelting stones and burning them, attacking and assaulting police parties with stones and brick-bats and create terror and panic by throwing bombs and also commit other overt acts from March, 16th.

In furtherance of this conspiracy, they organised the students and incited them to commit acts of violence. From March 16 onwards the students mobs have burnt seven A. P. S. R. T. C. buses and damaged another nine buses. Two other cases of arson have also been reported. As such, Mr. Mallikarjun, Sri Suresh and seven others have been arrested on March 16 and another student leader on March 18. A case under 120 (B) I. P. C. had been registered and all of them have been remanded to judicial custody immediately,

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, వారు రాళ్ళు కొట్టేటప్పుడు పట్టారా, లేక కాలబెట్టేటప్పుడు పట్టారా ? అదేమి లేదు. అంతేగాక, పోలీసు ఠానాలో 24 గంటలకంటే ఎక్కువసేపు వుంచడానికి వీల్లేదు. మరి, రెండు మూడు రోజులవరకూ ఎట్లా పెట్టారు ? తలిదండ్రులువచ్చినా, అన్నదమ్ములొచ్చినా, ఎవరినీ లోపలికి రానివ్వకుండా, అన్నం పెట్టకుండా ఎందుకు వుంచారు ; అన్-కండిషనల్‌గా వారిని వదిలిపెట్టడానికి తయారుగా వున్నారా, లేదా ?

శ్రీ జె. వెంగళరావు :—వారిని 120-బి, I. P. C. క్రింద అరెస్టు చేశారు. కోర్టులో కేసుపెట్టారు. 24 గంటలలోపలనే కోర్టులో handover చేశారు. అది న్యాయమా, అన్యాయమా, అనేది నిర్ణయించవలసింది కోర్టు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ప్రత్యేక తెలంగాణా విషయంలో ప్రభుత్వం ఏదయినా వైఖరి తీసుకోకపోతే 16 నుండి డైరెక్టు యక్షన్ తీసుకుంటాము; బాంబులు వేస్తాం అనివారు నిర్ణయించుకున్నట్లు చెప్పడం సత్యదూరం దానికి బేస్ ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :—సత్యమో, సత్యదూరమో కోర్టుకువచ్చిన తరువాత జడ్జిగారు తీర్పుయిస్తారు; నేనుకాదు చెప్పవలసింది.

Sri M. Manik Rao :— Students resolution pass చేశారనే విషయాన్ని ఆయన prove జేయగలరా? చేసేవాళ్ళు ఎవరూ రిజల్యూషన్ పాస్ చేసి చెయ్యరు. చేసేవారు ధైర్యంగా ముందుకువచ్చి చేస్తారు. మీటింగులో, ఆ రోజు కార్యక్రమం పెట్టుకుని, బయటకు వచ్చిన తరువాత—

శ్రీ జె. వెంగళరావు :— ఆ రోజున మీటింగులో పాస్ చేసినది — తెల్లవారి నుండి బస్సులు తగులబెట్టడం, రాళ్లు వేయడం,— ఎవరయినా సరే వయొలెన్స్‌కు దిగితే కఠినంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వున్నది. అందుకు ప్రభుత్వం వెనుకాడదని మరొకసారి మనవిజేస్తున్నాను.

Sri M. Manik Rao :— Why not you prove in the House. You are only inviting your own trouble by arresting the people the student leaders పోలీసువారు వారియిష్టం వచ్చినట్లుగా రిపోర్టు పంపిస్తే, దానిని వీరిక్కడ చదివేస్తాం అంటే అది వేరే విషయం. వారు అరెస్టు చేశారు, వారు House లో ఏమిటి చెప్పారు ? సత్యాగ్రహాలు చేసుకుంటే, peaceful గా పోవాలని —

శ్రీ జె. వెంగళరావు :— నేను యిప్పుడు కూడా చెబుతున్నాను_ ప్రశాంతంగా చేసుకునేవారి ప్రమేయానికి ప్రభుత్వం ఎప్పుడూ వెళ్లదు. వయొలెన్స్ ప్రీచ్ చేసే వారి విషయంలో ప్రభుత్వం దయచూపదు.

Sri M. Manik Rao :— If you are going to be violent, we are not going to keep quiet.

శ్రీ టి. పురుషోత్తమరావు :— వయొలెన్స్ ప్రీచ్ చేస్తే తప్పకుండా ఆపిస్తాం అంటున్నారు. శాంతి భద్రతల పేరుతో పోలీసులు ఏ విధంగా చేస్తున్నారో ఆ విషయాలు కూడా —

శ్రీ జె వెంగళరావు :— ఎవరెవరు ఏమి చేస్తున్నారనేది అవసరం వచ్చినప్పుడు చెబుతాను.

*re* : Attrcrities and voilence in the twin cities on 15th and 16th March, 1970.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— అధ్యక్షా, గత 10, 15, 16వ తేదీలలో — ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలలో జరిగిన అరాచకం, హింసాకాండ మళ్ళీ ఉద్యమం ప్రారంభించడానికి నాందీ వాచకమా, నాయకులు చెప్పే ఉపన్యాసాల ఫలితమా ? అనే ఆలోచన దేశ భక్తులైన వారికందరికీ కలుగకమానదు. బస్సులపై రాళ్లు విసరడం, ప్రయాణీకులపై యాసిడ్ బల్బులు విసరడం మొదలైన విధ్వంస కాండ, 15వ తారీఖున జరిగినది తమకు తెలుసు. ఆవేళ జరిగినది తమకు చదివి వినిపిస్తాను_నాలుగు బస్సులకు నిప్పు పెట్టారు ; 25 బస్సులపై రాళ్లు విసిరారు ; యివన్నీ సంఘ వ్యతిరేకశక్తులు అనండి, గుండాయిజమ్ అనండి, ఎవరయినప్పటికీ, యీ విధంగా చేసినట్టయితే యీ సమాజం ఎటువైపు వెడుతుంది ? అని నేను ఉద్యమాన్ని నడిపించే నాయకులను, దానిని అభిమానించే ప్రజలను అడుగుతున్నాను. 4, 5 రోజుల క్రిందట డాక్టర్ చెన్నారెడ్డిగారి యింటిపై మూడు బాంబులు పడ్డాయి. ఇది ఏవరికీ సంతోషదాయకమైన విషయంకాదు ; యిది చాలా విచారకరమైన విషయమని చెప్పడంలో సందేహమేమీ లేదు ; అదే విధంగా డాక్టర్ లక్ష్మీనరసయ్యగారి ఇంటిపై బాంబులు పడినప్పుడు ఆనాడు పలకని, పలకనివారు డాక్టర్ చెన్నారెడ్డిగారి యింటిపై పడినప్పుడు లేనిపోని అర్థాలకు, హంగామా చేయడానికి ప్రజలను ఎందుకు

వుసికొల్పినారు ? 'విజయమో, వీరస్వర్గమో ! రెండు మూడు రోజులలో తేలిపోవాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు చేసిన వుపన్యాసాల ఫలిత మేమిటని అడుగుతున్నాను. అరాచకాన్ని నూరిపోస్తే అది మీకే రేపు ఎదిరికొడుతుందని మనవి జేస్తున్నాను. వాదనకొరకు చెప్పాలంటే—రేపు ప్రత్యేక తెలంగాణా వచ్చిందని భావించినప్పుడు అభివృద్ధి చెందిన వరంగల్లు జిల్లా, వేరు ఆదిలాబాదు జిల్లా వేరు అనే పద్ధతిలో తిరిగి ఎదిరికొట్టే పరిస్థితులు ఏర్పడతాయని మనవి జేస్తున్నాను. మహాత్మగాంధిగారి శిష్యులుగా, భక్తులుగా, ఆయన అనుచరులముగా బ్రతుకుతున్నాము మనం. వారు చెప్పిన సువర్ణ సిద్ధాంతాలను మనం బ్రతికి వున్నంతకాలం జ్ఞాపకం వుంచుకోవలసి యున్నది. అసూయను ప్రేరేపిస్తే అసూయయే ప్రతిఫలమవుతుంది. రాయి విసిరితే రాయే తిరిగి వస్తుంది. పువ్వులు విసిరితే పువ్వులే వస్తాయి. కాబట్టి దౌర్జన్యాన్ని, హింసాకాండను ప్రేరేపిస్తే దౌర్జన్యం, హింస తిరిగి వస్తాయి. అందువల్ల పూజ్య బాపూజీ చెప్పిన మాటలను మనం మననం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. మరి, యీ విధంగా ప్రజలను దౌర్జన్యాలకు ప్రేరేపించే ధోరణులను అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందా లేదా ? ఈ పట్టణంలో శాంతిభద్రతలు లేక స్త్రీలు, పురుషులు బస్సులలో వెళ్ళినా, నడిచివెళ్ళినా రక్షణ వున్నదా లేదా ? ప్రజలు చాలా భయంతో వుంటున్నారు. ఇక్కడవున్న పోలీసుల అసమర్థతా లేక తెలిసివుండి కూడ ఊరకుంటున్నారా అనే విషయంలో ప్రజలలో అపోహలు కూడా లేకపోలేదు. అందువల్ల యిక్కడవున్న పోలీసువర్గాన్ని, పోలీసుఅధికారులను—శాంతిభద్రతలు కాపాడడానికి అవసరమైతే—తగు మార్పులు చేర్పులు కూడా చేయవలసి వుంటుంది. నేను ప్రత్యేకంగా హోం మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో అరాచకం సృష్టించడం మాకూ, వారికీ-ఎవ్వరికీ కూడా మంచిది కాదు. మనమంతా తెలుగువారము ఆంధ్రులము అని సుదూరమైన భావాలతో, శాంతియుతంగా బ్రతికేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, నేను అడ్జరన్‌మెంటు మోషను యిచ్చాను. దానిని యీ కాల్ అటెన్షన్ మోషనుతో ముడి పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో అందరూ సుఖంగా జీవించాలి. కాని యిక్కడి పరిస్థితి చాలా మందికి భయంగా ఉన్నది. కొంతమందికి సరదాగా ఉన్నది. కొంతమందికి పోలీసుల అల్లరి చేస్తున్నారు అంటున్నారు. పోలీసులు మమ్మలను కొట్టుతున్నారు అంటున్నారు. మనమంతా యిక్కడ జీవిస్తున్నాము. ఇక్కడ ఉద్యోగాలు చేసేవారున్నారు. శాంతిభద్రతలు లేవు. నేను యీ సందర్భంలో మిత్రులను ప్రత్యేకంగా కోరేదేమంటే లెజిస్లేటర్సుగా, లీడర్సుగా యీ పోలీసువారి మీద ఆధారపడకుండా వుండాలి. పోలీసువారిమీద ఆధారపడి వెంగళరావుగారు అక్కడ అది జరిగింది, యిక్కడ యిది జరిగింది, నేను యీ పోలీసులను పంపించాను, యీ కేసు పెట్టాను అంటున్నారు. తెలంగాణా ఉద్యమం పేరుతో అరాచకం లేకూడదని నేను అందరికి మనవి చేస్తున్నాను మనం అన్నదమ్ములవలె జీవించాలి. తెలంగాణా సెపరేట్ అయినప్పుడు అవుతుంది. నాకు సంబంధించినంతవరకూ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నా, రామచంద్రా రెడ్డిగారున్నా యీ రాష్ట్రాన్ని సరిగా పాలించరు. కార్మికులు అధిపతులుగా వుండే రాజ్యం అయితేనే సక్రమంగా జరుగుతుంది. ఆ పరిస్థితి వచ్చేవరకూ కార్మికులు...

కర్షకులు, అట్టడుగునవున్న ప్రజలు వీరిని గురించి తెలంగాణా ప్రజలను గురించి కూడా బాధ్యత ఉన్నది. ఎవరైనా శాంతిభద్రతలు కాపాడాలి. లా అండ్ ఆర్డరు కాపాడవలసినదే. అయితే యిందుకు నేను వెంగళరావుగారిమీద ఆధారపడడం లేదు. పోలీసుతో యీ సమస్య పరిష్కారం కాదు. ప్రజల మధ్యకువెళ్ళి, యిది తప్పు, యిది ఒప్పు అని నచ్చ చెప్పాలి. పోలీసులు, కోర్టులు, జైళ్లు అన్నట్లయితే పుండు పైన కారం పోసినట్లే అవుతుంది. లా అండ్ ఆర్డరు మెయిన్టైయిన్ చేయడానికి, ఆంధ్రప్రదేశ్ వర్ధిల్లడానికి తెలంగాణా నాయకులంతా కలిసి కృషి చేయాలని కోరుతున్నాను. రేపటినుంచైనా బస్సులమీద రాళ్ల పడవని, బస్సులకు నిప్పు అంటుకోదని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—తెలంగాణా లీడర్సు ఉద్రేకమైన స్పీచెస్ యిస్తున్నారన్నారు మంత్రిగారు.

శ్రీ జె. వెంగళరావు :—నేను తెలంగాణా స్టూడెంట్సు లీడర్సు అన్నాను కాని తెలంగాణా లీడర్సు అనలేదు.

The Telangana Students Action Committee convened a meeting of the Students' Representatives on 15-3-70in their office building at Hyderabad to chalk out the programme to obtain separate statehood for Telangana. Sri Mallikharjun, President, Telangana Student's Action Committee presided over the meeting. It was conspired in the meeting that from 16-3-70 onwards they should organise the students and incite them to commit acts of violence as such a course alone would help them to achieve their goal.

On 15th March, 1970 no incident was reported within the area under the jurisdiction of the city police. At about 8-15 a.m. some miscreants set fire to one of the compartments of a local train in between Bolaram and Bolaram Bazaar Railway Station.

In pursuance of the decision taken by the Telangana Student's Action Committee, the student mobs have burnt seven APSRTC buses and damaged another nine APSRTC buses by pelting stones, from 16-3-70. On the intervening night of 15/16-3-70 some Telangana agitators entered into Goshamahal High School and set fire to furniture etc. On the intervening night of 18/19-3-70 some miscreants set fire to the furniture of another school in Himayathnagar. On the night of 17-3-70 some miscreanfs threw country bombs at the residence of Dr. M. Chenna Reddy. In all, according to the reports so far received, the loss due to these incidents is roughly about Rs. 32000 The police have registered cases in all these incidents and they are being investigated. So far, 18 persons have been arrested.

The police have also arrested Sri V. Mallikarjun and 9 other student leaders on 16th and 18th March, 1970. A case in Crime No. 71/70 under Sec. 12) (B) I.P.C. has been registered against them. Apart from this a number of unsocial elements have also been arrested under Sec. 151 Cr.P.C. The situation is completely under control.

Presentation of the Report of the Estimates Committee.

Sri K. Prabhakara Rao :—Sir, with your permission, on behalf of the Chairman, Estimates Committee, I beg to present the Thirteenth Report of the Committee (1969-70) on the Nagarjunasagar Project with particular reference to its Ayacut Development.

Mr. Deputy Speaker :—Report presented.

Presentation of Supplementary Estimates of Expenditure for 1969-70

Sri K. Vijayabhaskara Reddy :—Sir, I beg to present the statement showing the Supplementary Estimates of Expenditure for 1969-70.

Mr. Deputy Speaker :—Supplementary Estimates presented.

श्री बदरीविशाल पित्ती :—रीजनल कमेटी के पास प्रेसीडेंट का जो आरडर आया है उसके अनुसार आंध्र और तेलंगाना के हिसाब अलग अलग बतलाना चाहिए। इसलिए अब आप जो पेश कर रहे हैं वह कैसे ठीक हो सकता है ?

Sri T.V.S. Chalapathi Rao (Vijayawada East): —You were pleased to say that you would give your ruling as for the appropriate time when my point of order regarding the validity of the Presidential Order would be allowed to be moved.

Sri K. Vijayabhaskara Reddy:—Sir, we are in the middle of the Budget Session. At this stage for this year it may not be possible and definitely the order will be obeyed in future. Even before the order was issued we were in the middle of the Budget session and it is a thing which takes a lot of time. In future it may be done.

श्री बदरीविशाल पित्ती :—व्यवस्था की परेशानी हो गई है। मैंने तेलुगु में भी पाईंट आफ आरडर उठाया है और अंग्रेजी में भी।

Sri Konda Lakshman Bapuji: —This House cannot go with any Budget Demand unless the budget is submitted as per the Constitution and the Constitution says after the order of the President the Budget would be in certain form. And unless that budget is presented in certain form, no demand can be discussed and it will be unconstitutional. Therefore, it will not be a question of convenience or inconvenience of the Government to move any demand. Therefore, it is quite constitutional point andt his House cannot overlook the constitutional position. Even from 8th onwards whatever the business we have undertaken, the budget demand is null and void and because this point was not properly raised or discussed at that time, this is the very appropriate time when the Finance Minister is moving the budget demand we are saying that it is a out of order; As per the constitution the President issued an order under Act. 371 of the Constitution. Therefore it is a part of the Constitution. It is not an administrative instruction of what the President has issued. Therefore, it is perfectly correct. The point of order should be held valid and then the business of the House as far as the budget is concerned cannot be discussed. It will be against the Constitution.

Dr. T. V. S. Chalapathi Rao :—While I am agreeing with the view of the members I am of the opinion that the only way out for the Government is to support my point of order. That is the only way out.

Mr. Deputy Speaker :—Where is the opportune time? My ruling is only at the opportune time.

Dr. T. V. S. Chalapathi Rao :—Once you give a rulling at a particular time, we raise a point of order. If you agree that the Presidential Order Amendment is valid what Mr. Lakshman Bapuji and others said must be valid. On the other hand when the Presidential order amendment comes into force, the two separate budgets will arise In the face of the Presidential Order it comes into force according to the Gazette of India from 9-3-70· How can both things co-exist. It is impossible.

Sri K Vi ayabhaskera Reddy :—The budget for 1970-71 was presented on 24th February and the Presidential Order was issued in March. This is a common budget for 1970-71 which was presented earlier than the Presidential Order. Both the points raised by the hon. Members do not stand Sir, for this year. This is the procedure and the Presidential Order will definitely be valid.

Dr. T. V. S. Chalapathi Rao :—In the Presidential Order now here it is stated.

Sri Konda Lakshman Bapuji :—What he said that it does not apply for this year is not correct because the budget pertains to next year. Therefore, the budget was presented already on the 24th of last month that does not mean that on every demand which they will be submitting for consideration the question of constitution cannot be raised. What I say is it is not only the question of splitting the budget into region wise budget but the right of the Regional Committee to consider the budget provisions of Telangana also is there.

Sri K Vijayabhaskara Reddy :—I made it very clear· The presentation of the Budget was this is the programme of one year i.e., the budget for 1970-71. The Presidential Order is in March and for this year it is not possible. The Presidential Order will be agreed to and accordingly the whole thing will be considered.

श्री बदरीविशाल पित्ती :—बजट के विषय में मंत्री ने जो कहा वह ठीक हो सकता है लेकिन मेरा पाइंट आफ आरडर बजट के विषय में नहीं है। यह पाइंट आफ आरडर मिनिस्ट्री आफ फाइनास के पेश किए हुए सपलिमेंटरी डिमांड के एटम नंबर ४ के संबंध में है। इसमें जो एक्सपेंडीचर आप ६९,७० के २४.३ करोड के पेश कर रहे हैं वह ठीक नहीं है क्योंकि प्रेसीडेनशल आरडर के तहत इसमें अलग अलग हिसाब बतलाना जरूरी है। बजट की हद तक मैं सहमत हो सकता हूं लेकिन सपलिमेंटरी एस्टिमेट जो आप पेश कर रहे हैं वह इसके अनुसार नहीं।

(Mr. Speaker in the Chair)

శ్రీ ప్రగడ కోటయ్య :—ఆర్టికల్ 371 క్రింద ఇచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డరు చెల్లుబడి అవుతుందా లేదా అనేది తేల్చవలసిన విషయం అని అనుకోండి. యూర్ ఆనర్ ఈ ఆర్డరు చెల్లదు అని నిర్ణయం మనము చేయలేము. అందువల్ల ఈ ఆర్డరు ప్రకారమే ప్రొసీడ్ కావాలి. It shall come into force on the 9th day of March 1970. Therefore, the order has come into effect. అందువల్ల

ఎఫెక్టులోనికి వచ్చిందాలేదా. వచ్చే సంవత్సరం చేస్తాము అని చెప్పడానికి ఆస్కారం లేదు. ఈ ఆర్డరు చెల్లుతుందా లేదా అనే మీమాంస ఉందనుకోండి. ఆర్టికలు 371 క్రింద ఒక ఆర్డరును ఎమెండ్ చేయడానికి ప్రశిడెంటుగారికి కూడా అధికారం లేదు. ఒకసారి చేయడానికి ప్రశిడెంటుగారికి అధికారం ఉంది తప్ప ఎమెండ్ చేయడానికి ప్రశిడెంటుగారికి అధికారం లేదు. We will have to go to a Court of Law. అది ఛేర్‌లో కూర్చుని రూలింగ్ ఇవ్వడానికి సాధ్యమో కాదో తెలియదు. కోర్టులో తేల్చవలసిన విషయం. యాజ్ ఇటీజ్‌గా అమలులో ఉన్న విషయం. బడ్జెటు వచ్చింది కనుక సప్లిమెంటరీ గ్రాంట్లను మామూలుగా ప్రవేశపెడతామని చెప్పడానికి వారికి ఏ విధమైన అధికారం లేదు. దీనిని రివైజ్ చేసుకుని ఆంధ్రకు సపరేట్‌గాను తెలంగాణాకు సపరేట్‌గాను ఆర్డరు అమలులోనికి వచ్చింది కనుక దానిని అనుగుణంగా ప్రెజంట్ చేయాలి తప్ప మరేమీకాదు. In the present form it is not possible for the Finance Minister to present it.

Sri C. V. K. Rao :—We have already given notice that this Order under Art. 371 is not a valid one. That is a temporary, transitional and special provision. Under that this particular Andhra Pradesh Regional Committee Order has come into force. So, it cannot be amended.

Mr. Speaker :—According to Mr. Konda Lakshman Bapuji and other friends the Presidential Order has come into force on the 9th day of Mardh 1970. That is, after 9th March after this Order has come into force, the financial estimates for Telangana area and the rest of Andhra Districts shall be presented separately to the House. Upto the 9th they are justified in presenting Supplementary Estimates.

Sri Konda Lakshman Bapuji :—Not necessary Sir.

Mr. Speaker :—Kindly hear me. Please have patience to hear me. The Budget for the year 1969-70—these are all Supplementary Estimates for the year 1969-70 and not 1970-71. For 1970-71 the Budget has got to be presented separately. On that day when the Finance Minister presented the Budget for 1970-71 this Order had not come into force. Hereafter since the order has come into force, it will be the duty of the Government in future to have separate accounts with regard to the receipts and expenditure of the Telangana area as well as the rest of Andhra Districts.

Sri Konda Lakshman Bapuji :—That is not the correct position.

Mr. Speaker :—Your contention is, if I am able to understand you correctly, after this Order has come into force from 9th March 1970 they have got to maintain separate accounts both for Telangana and Andhra areas.

Sri Konda Lakshman Bapuji :—No, Sir. That is not the intention. My contention is this. According to the Presidential Order, whichever financial statement is placed before the House, whether about the past period or for the future period, that should be split into region-wise and the Regional Committee shall have the right to discuss those things.

Mr. Speaker :—Please go through the Order. Kindly go through the Order. It is stated in Clause (5) that the Annual Financial Statement which we usually call as Budget in the ordinary parlance-but strictly speaking it is called only Annual Financial Statement details regarding the receipts and expenditure in relation to Telangana region and the rest of the State shall be showed in separate columns for facility of reference and consideration by the Regional Committee.

Sri Konda Lakshman Bapuji :--That what we wanted·

Mr. Speaker :--That is, after this has come into force in the Annual Financial Statement that is to be presented to the House they must show these things separately in separate colums.

Sri Konda Lakshman Bapuji : —(Interruption)

Mr. Speaker :—Let us try to understand things clearly. Please hear me. In this it is clearly stated that the Annual Financial Statement, which we call budget, is not the budget. It is supplementary estimate which is being presented.

Sri Konda Lakshman Bapuji :—No. No, Sir.

Mr. Speaker :—No. Under the Constitution the Annual Financial Statement has got to be presented. Now, as per the Presidential Order naturally in future after this order has come into force, it will be the duty of the Finance Minister or the Government to show separate receipts and expenditure in Telangana and Andhra areas. So far as this is conserned, it is being presented under Rule 161, i. e., Supplementary or additional demand. That is not an Annual Financial Statement. Please make a defference. That is not the Annual Financial Statement, which is being presented to the House. This is Supplementary or Addition Demand. Another point which the House has got to consider is in future not only Annual Financial Statement shall be presented to the House and showed in separate receipts of income and expenditure for Telangana and rest of the State but also with regard to Supplementary Estimates. That I cannot say now at this stage. I am sure about it. I am not in a position to say about it at this stage.

Sri Konda Lakhman Bapuji :—Let us discuss because Agriculture Demands are being moved. Therefore this problem would again be raised. Let us discuss thoroughly whether it is supplementary budget or the Annual Budget because in that, budget also is being considered, from 9th onw rds. Therefore, I would like to suggest that to avoid all these things it is better to invite the Advocate General and hear him as to what is the constitutional position.

(Interruption)

Why should we give emphasis on our own knowledge when it is a constitutional point and my point is let us hear the Advocate-General.

Mr. Speaker :—Very good. Now you have made a suggestion that it is better to consult the Advocate - General in your opinion. When I feel it, certainly I will do it.

Sri Konda Lakshman Bapuji :—It is not a question whether Speaker wants it or not.

Mr. Speaker :—If every member wants it I cannot call the opinion of the Advocate-General.

Sri Konda Lakshman Bapuji :—If the Treasury Benches do not want to hear the Advocate General's views on the legal and constitutional point and if you on the strength of the feeling want to go ahead, how is it?

Mr. Speaker :—You seem to be of the opinion that this is a point on which the Advocate General should be called upon to the House.

Sri Konda Lakshman Bapuji :—Every Hon'ble member has to apply his mind. It is an important point. It is really a matter of importance. Even though we are lawyers let us also hear the others too

Mr. Speaker :—More than lawyers we are legislators.

Sri Konda Lakshman Bapuji :—The constitutional points should be thoroughly examined.

Mr. Speaker :—You have raised a point that after the Presidential Order has come into force after the 9th March, whenever financial statement comes, it has got to be presented with the accounts both for Telengana area and the rest of the State separately. That is of cource correet. Nobody is disputing that point.

Dr. T. V. S. Chalapathi Rao :—Before we go to that point, there is another aspect which you have to examine. తమరు మొన్న లేరు. 20 వ తేదీన ప్రెసిడెన్షియల్ ఆర్డరు టేబిల్ ఆఫ్‌ది హౌస్ మీద పెట్టినప్పుడు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశాను. 20 వ తారీఖున తమరు చెయిర్‌లో లేరు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు డిబేటులో ఉంది. నేను రెయిజుచేసినది ఏమిటంటే ఆర్టికల్ 371 (1) క్రింద అమెండు చేశాము అన్నారు, కోటయ్యగారు చెప్పినట్లు అప్పుడే నేను రెయిజు చేస్తూ 371 క్రింద మెయింటెయినబుల్ కాదని ఎట్ ది స్టెయినబులిటీ ఆఫ్ ది ప్రెసిడెన్షియల్ ఆర్డరు రెయిజు చేశాను. డిప్యూటీ స్పీకరుగారు ఏమన్నారంటే వోటింగ్ స్టేజి వచ్చింది. అప్పుడు రెయిజ్ చేయవచ్చునా అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డరు ఎప్పుడైనా రెయిజ్ చేయవచ్చునన్నాను. దానిమీద రూలింగు యిస్తామన్నారు. ఈ స్టేజిలో దానిని వర్తించదలచుకుంటే అది మెయింటెయినబుల్ అవునో కాదో విచారించవలసిన అవసరం ఉంది. దానిమీద రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ యమ్. మాణిక్ రావు :—అధ్యక్షా, 9 మార్చి నుంచి ప్రెసిడెన్షియల్ ఆర్డరు ఫోర్సులో వుండాలి ఉందని తమరు ఒప్పుకొంటే then we will take the opinion of the Advocate-General. Mean while, you adjourn the House. You can then decide this issue. It is a very important point, Sir, whether we discuss or not, we have to take the opinion of the Advocate-General.

Mr. Speaker :—If it is a very intricate point, which is not understood by us certainly we can requisition the services of the Advacate-General. But, the question is as I have already told you

the Presidential Order is very clear about it. It applies only to the Annual Financial Statement, that is, Annual budget. You have raised the point and you have given your suggestions. I am only sorry that we are losing much time over this. We won't have time for discussing on the demands which is very important.

Sri Konda Lakshman Bapuji :—Sir, I have raised a point of order.

Mr Speaker :—Very good. Having raised a point of order, you allow the Chair to give a ruting.

Sri Konda Lakshman Bapuji :—I want both the things to be..

Mr. Speaker :—Please hear me: It is Annual budget for the year 1969-70 not 1970-71. Please do not try to confuse one with the other.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇది యాన్యువల్ బడ్జెటు కాదని అంటున్నారు. ఇది ప్రత్యేకముగా యాన్యువల్ బడ్జెటు కాకపోవచ్చును. కాని ఇది పార్టు ఆఫ్ ది యాన్యువల్ బడ్జెటు.

Mr. Speaker :—Yes, it is the Annual Budget for the year 1969-70 and not for 1970-71.

Sri Pragada Kotiah:—It is now being presented before the House, 69-70 దా, 70-71 దా. అనేది ప్రశ్నకాదు. It is now being presented before the House and it has come before the House and it is part of the Annual Budget. యాన్యువల్ బడ్జెటు అంటే ఫిబ్రవరిలోనో, ఎప్పుడో ప్రెజెంటు చేసేది యాన్యువల్ బడ్జెటు అని, ఇది యాన్యువల్ బడ్జెటు కాదని అంటున్నారు. Then they need not come before the House also. This is purely part of the Annual Budget and thererore, they will have to go back and give fresh figures.

Sri C. V. K. Rao :—There are two points to be considered, Sir.

Mr. Speaker :—You had your say, it is enough of it. There must be end to these things.

(Interruptions).

Mr. Speaker :—Please hear me. Let us follow some order. I will hear every Member one after the other. All of you had your say and would you allow me to give my ruling or not? What is the point in everybody trying to get up over and over again?

श्री बदरी विशाल पित्ती :—इस में दो प्रश्न हैं। एक तो यह कि सपलिमेंटरी एस्टीमेट, फाइनांशल एस्टिमेट का हिस्सा है या नहीं। दूसरी बात यह है कि क्यों ९ मार्च के बाद भी ६९, ७० को ७०, ७१ से संबन्धित कर सकते हैं।

Sri C. V. K. Rao :—My contention is this, Sir. First of all you have got to give a ruling on our contention. That is, that the order itself is ultra vires of the Constitution. The very order amending the Andhra Pradesh Regional Committee is *ultra vires* of the Constitution because under Article 317 when once the Regional Committee has been

formed and certain procedure is laid there could be no amendment whatsoever. Now violating that provision, there has been an amendment. Therefore, under that we need not take into account this order at all.

Mr. Speaker:—Very good, Mr. Rao. I hold that it is intra virus of the Constitution. Are you satisfied? Here the Constitution is very clear. It authorises the President to issue orders. Let us now go to the other thing. So far as this is concerned, the Presidential order is very clear. It refers to only Annual Financial Statement which of course is called the General budget. That is ofcourse for the next year.

(Interruptions).

Mr. Speaker:—Please hear me.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఈ రోజున సప్లిమెంటరీ డిమాండ్స్ మన ముందుకు తీసుకువచ్చారు. అప్రూవ్ అయిన తరువాత అమలులోకివస్తుంది. Whatever we are passing, we are passing for this year's account only. సప్లిమెంటరీ డిమాండ్స్ యాన్యువల్ బడ్జెటు టైములో రావడానికి కారణము Government have already incurred certain expenditure or sanctioned certain projects. They have placed before us for ratification. లాస్ట్ టైము శాంక్షను యివ్వలేక పోయారు. Those things could not be visualed therefore, they could not get the sanction of the House for Appropriation of the Accounts. అందుచేత ఈ సంవత్సరము తీసుకువచ్చారు. ఇప్పుడు తీసుకొని వచ్చిన తరువాత that expenditure becomes part and parcel of this year's expenditure and not last year's expenditure. ఎట్లా అవుతుంది? ఏమైనప్పటికీ ఈ సంవత్సరము బడ్జెటు ప్రొసిడింగ్స్‌లో వచ్చినంత వరకు ఈ బడ్జెటులోనిదే అవుతుంది.

Mr. Speaker:—You are perfectly right, Mr. Ratnasabhapthi. For the year 1969-70, he is presenting the Supplementary estimates and not for 1970-71.

శ్రీ బి. రత్నసభాపతి :—శాంక్షను ప్రెసిడెంటు ఆర్డరు అయిపోయిన తరువాత వచ్చినది కదా.

Mr. Speaker:—It is for the year for the expenditure incurred over and above the sanctioned expenditure. Naturally they come in the form of supplementary demands. That is with reference to the year 1969-70, not with regard to 1970-71. It does not arise at all.

Sri B. Ratnasabhapathi:—I would like to have a clarification on this. When is the Appropriation and when is the actual expenditure taking place? From the date the Assembly gives sanction to it, Sir. కనుక ఈ ఎక్స్‌పెండిచర్ ప్రెసిడెన్షియల్ ఆర్డరు వచ్చినతరువాత మనము చేయబోతున్నాము.

Mr. Speaker:—The Appropriation Bill is going to be passed before 30th March and then over and above what is spent for the year 1969-70, that is going to be ratified by the House by an Appropriation Bill.

Sri B. Ratnasabhapathi :—There is no room for doubt. It is quite clear. The Presidential Order came into existence.

Mr. Speaker :—I do not know why there is difference of opinion. I am clear in my mind that so far as this Presidential order is concerned, it does not apply to the year 1969-70. Second thing is this is a Supplementary demand and they are presenting under Rule 16'. So in future after this Order has come into force it applies for all the financial statements that the Government are going to come forward before this House. So far as supplementary demands are concerned, in future, I cannot say about it.

శ్రీ బి. రత్న సభాపతి :—మీరు చెప్పిన తరువాత మాట్లాడేదేమి లేదను కోండి. డిస్కషన్ క్లోజ్ చేస్తా మనుకోండి. What is the difficulty on the part of the Government to give us clear figures between the two regions, now itself.

Mr. Speaker :—That is a separate thing.

Sri K. Vijayabhasker Reddy :—Now itself, it is not possible. What you have said is correct, Sir. I have presented the budget in February and the Presidential order has come into force on 9th of this month. When I have presented the Annual Budget for 1970 71, in February the Presidential order has come into effect from 9th March. When I present the budget for 1970-71, it means I have presented the demands, the Supplementary budget for 1968-69. It is a part of the programme. Once I present all these things to the Assembly as laid down under the procedure, it comes into effect. Only for business purposes for allowing hon. Members to discuss, separate demands are moved.

Mr. Speaker :—I would like the Government to consider one thing. Unfortunately the order came after the presentation of the budget. I think last month the budget was presented. Now, again the next Annual Financial statement, you will be presenting somewhere in February, 1971 or so. If you say that this order applies only for 1971-72, does it mean that hereafter upto 1972 you are not going to give separate figures for Telangana as well as Andhra both with regard to income and expenditure ?

Sri K. Vijayabhasker Reddy :—Sir, for 1970-71 definitely we are going to make arrangements.

Mr. Speaker :—Whatever it may be, I would only ask you to consider about this matter on behalf of the Government. You see now the demands will be passed. So far as income and expenditure are concerned, if it is possible by the next session, you can consider by next session or some time afterwards will it be possible for you to give separate figures for Telangana as well as Andhra? I am only putting a suggestion to you.

Sri K. Vijayabhasker Reddy :—Do you want for 1969-70 ?

Mr. Speaker :—No, for 1970-71 only.

Sri K. Vijayabhasker Reddy :—For 1970-71, we will definitely give.

Mr. Speaker :--If it is with regard to other years the Members can get information by some other methods.

Sri K. Vijayabhasker Reddy :—So far as 1970-71 figures are concerned, the Presidential order shall be carried.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : — ఈ సమావేశంలోనే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఎమెండ్‌మెంట్ రావడంవల్ల మన బడ్జెటు మొదట ప్రెజెంట్ అయింది కాబట్టి ఇప్పుడు ఫిగర్స్ మొత్తం స్ప్లిట్టు చేసి ఈ సంవత్సరం చదువుకోవాలంటే గత సంవత్సరంవి కూడా కావాలి కొబట్టి 31 మార్చి లోపల అది కష్టసాధ్యం కాబట్టి తమరు చెప్పినట్లు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ యొక్క ఎమెండ్‌మెంట్ 70-71 వ సంవత్సరపు ఫిగర్స్ ఏవి వున్నాయో వాటిని డిటైల్డుగా స్ప్లిట్ చేసి సబ్‌మిట్ చేస్తే తప్ప 71-72 ఫిగర్స్ అర్థం కావడం కష్టం అవుతుంది.

Mr. Speaker :—You are going into the spirit of it. I agree with you. That is why I am suggesting to the Government like that. I think, now it is very clear. Let there be no confusion about it.

Dr. T. V. S. Chalapathi Rao :—The Presidential Order amendment dated 7th March, 1970 intravires గా హోల్డు చేసినట్లు బ్రీఫ్‌గా చెప్పారు. తమకు మనవిచేసేది ఏమిటంటే తమరు డీప్‌గా ఆలోచించి పునఃపరిశీలన చేయవలసి వుంది. If you read 371 (1), it is a temporary, transitory and special provision that came into existence as a result of the amendment of the Constitution after the States Re-organisation Act came into force.

Mr. Speaker :—Now that I have given my ruling, it is over. No further discussion is necessary.

Dr. T. V. S. Chalapathi Rao :—I bow to your ruling. Sir but I beg to submit respectfully that it deserves reconsideration because that part. Withers away the moment the Presidential Order came into force in 1958. It cannot be sustained and it has no legs to stand. I beg of you to please reconsider. I bow to your ruling.

Mr. Speaker :—Very good. Later on I will consider about it.

Sri Konda Lakshman Bapuji :-The question is this. The Regional Committee is empowered from 9th March onwards to consider the budget. Please take it that it is a Constitutional right. The Regional Committee has been empowered by the Constitution to consider the budget from 9th March whether the budget was introduced previously or not. Now, the budget has to be passed, introduction is not an important factor. Consideration and sanction of the budget is an important factor. From 9th March, the President wanted under Constitution that the Telangana Regional Committee should consider about the income and expenditure position whichever is considered by the House. So, do you mean that the Regional Committee shall not have the right this year to consider the budget? That point I want from you to be clearly mentioned. I want a ruling on this. The question about the presentation of the budget in a strict manner is a different matter and whether physically it is possible or not is different matter. Otherwise, they can bring vote on account for a sum of Rs. 30 crores or 80 crores for three or four months and without showing all the details they can come up and it can be sanctioned.

Then they can call for budget session after two or three months with all the details.

Mr. Speaker.—I do not know if you have understood me correctly, Mr. Konda Lakshman Bapuji. Let me make myself clear once again. So far as the presentation of the Supplementary estimates fo the year 1969-70 is concerned my ruling is quite clear. Now with regard to the other thing since the Annual financial statement for the year 1970-71 was presented before the issue of the Presidential Order I said for the guidance of this House and for the benefit of everybody, it is better that the Government prepares a separate statement showing the income and expenditure for Telangana and rest of the State separately and furnish not only to the Members, more than Memebsr to the Regional Committee for its reference etc. so that...

Sri Konda Lakshman Bapuji:-You are giving advice for practical purpose and I am raising the Constitutional position. I say from 9th March, the Regional Committee has got Constitutional power to consider the budgetory provision pertaining to Telangana portion and from 9th onwards no budget can be considered unless it is referred to the Regional Committee and the Regional Committee has an opportunity to consider the income and expenditure position.

Mr. Speaker: —This point, if I remember correct was raised even on the first day when the demand was moved and I think, I remember having given my ruling also.

Sri Konda Lakshman Bapuji:—I want to hear the Constitutional provision, Sir.

Mr. Speaker:—Let us hear Mr. Chokka Rao.

శ్రీ జె. చొక్కారావు (కరీంనగర్): —అధ్యక్షా, ప్రెసిడెంటుగారి ఆర్డర్ రావటంతో 9-3-70 నుండి ఫైనాన్షియల్ స్టేటుమెంట్సు రెండు ప్రాంతాలకు వేరు వేరు చేయాలని, రీజనల్ కమిటీ దానిని చర్చించాలనేది స్పష్టంగా వుంది. కాని ఈ సంవత్సరం ఈ ఆర్డరు రాకముందే శాసనసభలో బడ్జెటు ప్రజెంటు అయినది కాబట్టి దానికి ఏ విధంగా మార్గం ఆలోచించాలనేది మీరు ఆలోచించాలి. ఒకసారి శాసనసభలో ఆర్డర్ రాకముందు ప్రవేశపెట్టబడింది కనుక ఈ సంవత్సరం రీజనల్ వైజ్ ఎకౌంట్సు తెల్పటంకాదు. ఒకవేళ పూజ్యులు చలపతిరావుగారు చెప్పినట్లు ఇది కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధం అయితే అది ఎవరికి ఆక్షేపణ ఉండదు. కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధం అయితే కాన్‌స్టిట్యూషన్ మారాలా, లేక్క ఫిగర్స్ వేరే కాకుండా సెపరేట్ బడ్జెటు ఏర్పడే పరిస్థితి వస్తుందా అనేది ఆలోచించాల్సి వుంటుంది. అది కాన్స్టిట్యూషను ప్రకారం నిర్ణయమవుతుంది. అవసరమై వుంటే యింకో మార్గాన్ని అన్వేషించవలసి వస్తుందని చలపతిరావుగార్కి మనవిచేస్తున్నాను. ఈ స్టేటుమెంటు విషయంలో తమరు ఆలోచించి నిర్ణయానికి రావాలి. ఆర్డర్ రాక ముందు బడ్జెటు ప్రజెంటు అయినది కనుక దానికి ఒక మార్గం కనిపెటాలి. ప్రెసిడెంటు ఆర్డరుతోపాటు మన రూల్సును మార్చటం కూడా అవసరం. కేంద్ర ప్రభుత్వంవారు ప్రెసిడెంటు ఆర్డరును మార్చాలకాని దానితోపాటు రూల్సుకూడ మార్చవలసిన అవసరం వుంది. అది కేంద్ర ప్రభుత్వంవారు తేల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వంవారు కూడ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రూల్సులో మార్పు ఏవిధంగా

వుండాలనేది కూడ ఒక నిర్ణయానికి రావలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం లెక్కలతోపాటు గత సంవత్సరపు లెక్కలు కూడ ఇవ్వవలసి వుంటుంది. కనుక స్పీకరుగారికి నేను మనవిచేసేది దీనిని ఇప్పుడే వెనువెంటనే కాకుండా శాసనంకు సంబంధించిన విషయం కనుక దీర్ఘంగా ఆలోచించి మీరు సరైన నిర్ణయానికి రావాలి. అన్ని పార్టీల నాయకులతో, ముఖ్యమంత్రిగారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని మాత్రమే మనవిచేస్తున్నాను.

Dr T.V.S. Chalapathi Rao :—Mr. Speaker, Sir, sub clause 4 of clause of the Presidential order says "It shall come into force on the 9th day of March, 1970." So there is no option given here, Sir. The only course is to guillotine the rest of the Demands or bring in a Vote on Account and prepare two separate budgets as contemplated in the Presidential order of 7th March, 1970. There is no alternative to this Sir. That is my humble submission.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—రాష్ట్రపతి ఉత్తరువు ప్రకారంగా తెలంగాణకు సెపరేట్ ఎకౌంటు ఆంధ్రకు సెపరేట్ ఎకౌంటు అన్నప్పుడు ఇంటిగ్రేషనుకు బదులు డిసింటిగ్రేషనుకు దావు తీయవచ్చును. తెలంగాణ బడ్జెటు తెలంగాణ మినిస్టరు పర్సులోను, ఆంధ్ర బడ్జెటు ఆంధ్ర మినిస్టరు పర్సులోను ఉంచాలనేది కూడ రావచ్చును. ఇది అర్థం కావడం లేదు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—చలపతిరావుగారు తమ అభిప్రాయం వెలిబుచ్చిన తరువాత ప్రెసిడెంటు ఆర్డరుకు ప్రిఫరెన్సు ఉంటుందా రూల్సు ఏమయినా మారతాయా కాన్‌స్టిట్యూషనల్ పొజిషను చూడాలి. రేపు కోర్టులో ఎవరయినా ఛాలెంజి చేసినప్పటికి ప్రెసిడెంటు ఆర్డర్సు ఎంతవరకు అమలులోకి రావలసిన అవసరం ఉంటుంది. ఎప్పటి నుంచి వస్తుంది లీగలు పొజిషను ఏమిటి అనేది ఉంది. రూలు ఆలోచించే ఇదివరకే తమరు చేయవలసిన అవసరం ఉండె. యీ రూలు ఇదివరకే సరిచేసినట్లయితే తొందరలో అమలులోకి రావడానికి వీలుండేది. కోర్టులో ఛాలెంజి చేస్తే దాని పొజిషను ఎలా ఉంటుందో తెలిసేది.

Mr. Speaker :—I have already given my ruling and I will go to the next item.

Sri Konda Lakshman Bapuji :—As a protest against the Ruling and as the Right of the Telangana has not been upheld by the Chair under the Constitution, I walk out, Sir, (walked out).

Sri N. Ramachandra Reddy :—We, the opposition Members are also walking out on the same point (walked out).

Smt. J. Eswari Bai :—Sir, I am also walking out, Sir.

## PRESENTATION OF THE DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE FOR 1964-65.

Sri K. Vijayabhaskara Reddy :—Sir, I beg to present the Demands for Grants for excess expenditure for the year 1964-65

Mr. Speaker :—The Demands for grants for excess expenditure for the year 1964-65 presented.

శ్రీ సి. వి. కె. రావు :—25 వ తేదీన ఎడ్యుకేషను మంత్రిగారు స్టేట్‌మెంటు చేస్తాం అన్నారు. That is regarding admissions in the University Colleges.

## POINT OF INFORMATION

### *re* : ADMISSION OF ANDHRA STUDENTS INTO THE OSMANIA UNIVERSITY COLLEGES.

Dr. T. V. S. Chalapathi Rao :—On the other day, you have promised to place the G. O. on the Table of the House.

Sri P. V. Narasimha Rao :—There is no G. O. There was a cut-motion regarding that matter. I have answered it.

Dr T. V. S. Chalapathi Rao :—If he wants to refer to the proceedings he may do so; on the other day, he specifically said that he is going to place that G. O. on the Table of the House.

శ్రీ పి. వి. నరసింహారావు :—అది ఏమిటో చెప్పండి.

డా. టి. వి. యస్. చలపతిరావు :—ఆంధ్ర ఎంప్లాయిస్ పిల్లలకు ఇవ్వట ఎడ్మిషను లేదు. అలాగే ఇంజనీరింగు కాలెజెస్ విషయంలో కూడ ఎడ్మిషను విషయమయి జి. వో. ఇస్తాం అన్నారు. లేపయినా ఇప్పించమనంది. హైద్రాబాదు సికింద్రాబాదులో ఉన్న ఆంధ్రుల బిడ్డలకు యూనివర్సిటీ కాలెజెస్‌లో ఎడ్మిషను నిరాకరిస్తున్నారు. దానికి సంబంధించిన జి. వో. ను హవుస్‌లో పెడతాం అన్నారు.

Sri P. V. Narasimha Rao :—Whatever G. Os. have been issued they have been issued at the instance of the Regional Committee according to the rules made by the Regional Committee. That was what I have submitted.

Dr. T. V. S. Chalapathi Rao :—You have repeatedly said that you are going to place on the Table of the House.

Sri P. V. Narasimha Rao :—If I have promised any thing further, I shall refer to the proceedings myself and do.

Dr. T. V. S. Chalapathi Rao :—Atleast by tomorrow. నాలుగు రోజులలో యీ సెషను అయిపోతుంది. మేమురయిజా చేస్తున్నాం వారు వెళ్తున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను వెళ్టేయ లేదు. In the matter of admissions, I have never tried to slur over any thing. I have been very clear, very specific and very unambiguous. రిజినల్ కమిటీకి రైట్స్ ఉన్నాయి. వాటితో సంప్రతించాలని చెప్పాను. ఆ పని జరుగుతుంది. అవసరంగా ప్లేస్ చేస్తానని చెబితే రివకు చేసి ప్లేస్ చేస్తాను.

Mr. Speaker :—I will go through the proceedings, If I remember correct యాల్బ్యా ఉన్నాయి. రీజనల్ కమిటీలో సంప్రదించి చేస్తాం అన్నారు.

( Interruption )

Sri P. V. Narasimha Rao :—Let me explain Sir..

*re* : TEACHERS STRIKE

Dr. C. V. K. Rao :—There the Teachers' strike is going on. That is a life and death question, to the entire teaching personnel. Let the Minister first reply on this issue and then only about other things.

Mr. Speaker :—Your point of order is upheld by the Chair.

Sri P. V. Narasimha Rao :—The position as it obtains at this minute, I am trying to place before the House. "The Chief Minister held talks with representatives of teachers, Officials of the Education and Finance Departments on the 21st March, 1970. The Finance and Education Minister were also present. The subjects discussed included adjustments in the revised pay-scales of teachers, further weightage and the date of commencement of the revised scales. An understanding covering all the matters was attempted. Government are of the view that the attempts should continue".

Sri V. B. Raju :—We wanted to know the gap. Where is the gap ? It covered all the subjects and recommendation of the Kothari Commission. But the House is anxious to know the missing link so that the House can help the Government.

Sri P. V. Narasimha Rao :—That is why I said there was time to arrive at an understanding covering all the things together. It is not easy for me to disassociate one item from the other. Because in some matters they took a stand and in some matters, we took a stand. The impression created in some matters was that the stand taken by them might be considered by the Government and in some other matters, the stand taken by the Government might be considered favourably by the Teachers' representatives. I am not here to pin down either the Teachers or the Government on a particular stand. Finally, that is why, I appealed to the House that when the negotiations are still going on, at that stage it would not be useful for me either to pin down the Teachers' Unions or the Government on a particular stand.

Sri V. B. Raju :—We have not become wiser even by a fraction. The statement of the Minister has not added anything to our information. The Minister has promised to make a statement ...

Sri P. V. Narasimha Rao :—I promised to make a statement correctly, and acurately as it stands. I never said that I am going to give additional information. I have given the position as it stands today.

Sri V. B. Raju :—This could have been done on the same day. We wanted to know whether it is in respect of scales or in respect of date of implementation or in respect of weightage or any such thing. We wanted to know what is going on.

శ్రీ పి. వి. నరసింహారావు :— నేను అంత ఏకసంత్రగ్రాహిని కాదు. క్షమించాలి. నేను ఏదో నలుగురిని ఆలోచించి చెప్పుతాను అన్నాను.

శ్రీ వి. బి. రాజు :— నలుగురిని ఆలోచించి చెప్పించేమిటండి, అన్ని విషయాల మీద సమగ్రంగా పరిశీలన చేసే కొరకు ప్రయత్నం చేస్తున్నందుకు నేను ఆలోచిస్తున్నాను. We want to know whether it is in respect of scales or with the date of implementation or in respect of weightage--we want to know the exact difference.

శ్రీ ఎ. మాధవరావు :— మొన్న మీరు లేనప్పుడు నేను ఒకటి అడిగాను. ఇందులో దేనిలో డిఫరు అవుతున్నారు. దేనిలో అగ్రీ అవుతున్నారు చెప్పమని అడిగితే, వారు దాన్ని గురించి స్టేట్‌మెంటు చేస్తామని అన్నారు. ఆన్నీ కాంప్రెహెన్సివ్‌గా చేస్తామని అన్నారు.

The House must be in a position to know where we are differing and where we are agreeing. There is no other consideration.

Sri P. V. Narasimha Rao : At the meeting, there was no final settlement or commitment from either side of having agreed to any thing or disagreeing to any thing.

Sri A. Madhava Rao :—The request is, that there are certain points which have been referred to them. When they have been referred to them, they must be in a position to on what point they are disagreeing and on what point they are agreeing.

Mr. Speaker :—I would like to inform the House that the Minister has promised to make a statement on the other day. He has made a statement. Now if the Members are not satisfied what next? The question is whether I should allow the discussion. If a this rate, we carry on the business ....

( Interruption )

Sri A. Madhava Rao :—Sir. ..

Mr. Speaker :—For every point of order, there is discussion by the Members. For every point raised during the question hour, there is discussion for hours together. I do not know whether I should tolerate this kind of discussions.

(Interruption)

I am sorry, Sir. At some stage I have got to take a firm attitude. I am not allowing any discussion. Kindly excuse me. Now the Minister for Social Welfare will give the reply.

(Interruption)

You may not be satisfied with the Minister's reply. I am only anxious to go as per the programme of the B. A. C. We are utilising more time perhapes than is required for a particular point raised.

( Interruption )

Sri G. Latchanna :—Sir, one request, Sir.

మిస్టర్ స్పీకర్ :—అయ్యా దయచేసి కూర్చోంటారా ? ఎవరెవరు లేస్తే వాళ్ళందరిని ఎలా చేయమంటారా ? Either you must have your way of doing or I must have my way of doing.

శ్రీ జి. లచ్చన్న :—అల్టర్నేటివ్స్ మీరు హౌసు ముందు విసరేస్తే న్యాయమా ?

మిస్టర్ స్పీకర్ :—రూల్సు ప్రకారము నడుచుకొంటున్నాము. మరి మీరేమో 12 మంది లేస్తే ఏమి చేయాలి. If the House want that I should give opportunity to everydody, I am prepared to give. It is not proper We cannot go against rules

శ్రీ జి. లచ్చన్న : - మీరు సభాధ్యక్షులు, ఇర్రిటేట్ కూడదు.

మిస్టర్ స్పీకర్ :—మీరు కొంతసేపు ఓర్పు వహిస్తే వినవచ్చు మీరేవో ఉద్రేకంతో మాట్లాడితే నేను కూడా ఉద్రేకముతో మాట్లాడితే ఉపయోగము లేదు...

శ్రీ జి. లచ్చన్న : —ఈ విషయంలో మాట్లాడడానికి ఎన్నిమార్లు ప్రయత్నం చేసినా మీరు అవకాశము ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ :—నేను బహుశా మీకు అవకాశము ఇవ్వలేకపోయినందుకు విచారిస్తున్నాను. మీకు ఇచ్చిన తరువాత, మిగతా వాళ్ళకు ఇవ్వమంటారా వద్దంటారా ? పదిమంది లేచి నిలుచుకొనిన తరువాత ఒక సభ్యునికి అవకాశము ఇచ్చిన తరువాత ఈ విషయాన్ని గురించే మాట్లాడడానికి ఇంకా ఇతర సభ్యులకు అవకాశము ఇవ్వాలా వద్దా అని అడుగుతున్నాను

శ్రీ జి. లచ్చన్న : — ఇవ్వవద్దు అని కాదు.

Mr. Speaker:–Then it will amount to discussion.

శ్రీ జి లచ్చన్న :— డిస్కషన్ గురించి నేను అడగడం లేదండి. తమరు అబ్సర్వేషన్‌లో ఒకమాట అన్నారు, ఆ మాట మీద నేను మనవి చేసుకోవానికి నిలబడినాను. ఏమిటన్నారంటే మినిస్టరుగారు వాగ్దానం చేసినారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి, అ విధంగా స్టేట్‌మెంట్ ఇవ్వమని అన్నారు. వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, మీకు తృప్తిలేకపోతే నేనేమి చేస్తాను అని. స్టేట్‌మెంట్ అంటే మొన్నటిదానికి ఈనాటికి ఏదైనా కొత్త విషయము చెప్పితే అది ఒక స్టేట్‌మెంట్ వారు ఎవేసివ్‌గా మాట్లాడితే కూడా మీరు దానిని స్టేట్‌మెంట్ క్రింద తీసుకొని మినిస్టరుగారి వాగ్దానము ఫుల్‌ఫిల్ అయిపోయింది అంటే ఇంక హౌసుకు ఏమి గతి. There must be an additional point than the previous one. He must give a new point. చెప్పిందే ఆయన చెప్తూ ఉంటే, ఆయన పని అయిపోయిందంటే, ఇక మాకు ఏమి గతి ?

మిస్టర్ స్పీకర్ :. లచ్చన్నగారు చెప్పిన విధంగా, వారికి ఏదోవిధంగా తృప్తికరంగా మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలనేనా అంటున్నారు ? అంతేనా మీ వాదన ?

శ్రీ జి. లచ్చన్న :—ఆయన చెప్పిందాంట్లో కొత్త విషయము ఏమి ఉన్నదండి ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఒక మనవి, నేను ఇప్పుడు మనవి చేశాను.

Sri G. Latchanna : —You can say that I am not in a position to make a statement'. That would be proper.

Sri P.V. Narasimha Rao :-Since I did not make a statement the other day, when the point was raised, I submitted to the House that I would make a statement today. I also said that I will have to consult the people Regarding the impression created at the meeting, because it was more or less an informal meeting. There was nothing on record. No tape recorders and nothing like that. There was no question and answer. It was an explanatory type of a meeting. At that meeting, If I had risked a final op nion on that very day, I would have been doing some thing wrong.

Sri V. B. Raju :- There was a statement made by the Teachers' Union that the talks have been broken down. When they said so, we requested the Minister to verify and find out and to explore whether that was the fact or not.

Sri P. V. Narasimha Rao :—I have expo ted every thing. I have spoken to the friends who had participated in the discussions and the overall situation is that the talks did not break down They are coninuing. Even at this minute, after I make the statement I am going out to contact.

Sri D. Venkatesam : From tomorrow onwards, people from Andhra region are also going on strike. That is why, uprodre is there and anxiety is there and we are requesting the Minister te give the latest information.

Sri P. V. Narasimha Rao :—Between now and tomorrow, any thing could happen. we are in a habit of taking mid-night decisions.

Sri V. B. Raju :—Is he hopeful and optimstic?

Sri P. V. Narasimha Rao :—I am always optimistie. Talks are still going on against the heavy provocations from extraneous sources They are continuin, and still I am hopeful.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఒకసారి అవకాశం ఇచ్చిన తర్వాత ఇంకొకసారి అవకాశం ఇవ్వకపోతే అది సరైనది కాదు.

శ్రీ వి. బి. రాజు :—ఐదు పేజీల స్టేటుమెంటు వస్తుందని, అందులో యీ డెటెయిల్స్ అన్నీ ఉంటాయని మేము భావించాము. ఇప్పుడు మేము డిస్‌ఎపాయింట్ అయినాము.

Mr. Speaker :—This is a matter which is a vital concern to the fate of thousands of people. We cannot treat it very lightly.

My point is, after the Minister has made a statement, why should allow all the members to Speak ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, మొన్న మీరు [illegible]. మొన్న డిస్కషన్ జరిగినప్పుడు మంత్రిగారు కాంప్రిహెన్సివ్ స్టేటుమెంట్ చేస్తామని వాగ్దానం చేశారు. [illegible] సంబంధించి అనేక [illegible].

Mr. Speaker :—He has not mads a comprehensive statement.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఈ స్పెసిఫిక్ పాయింట్స్పైన మంత్రిగారు ఏదైనా చెబుతారేమోనని భావించాము. మంత్రిగారు మొదలే లేచి కొత్తగా చెప్పే విషయంలేదని అంటే—యీ సమస్య ఉత్పన్నము కాకుండా పోయేది. ఇపుడు స్టేటుమెంట్ చేసినట్లు చేసినారుగాని అందులో కొత్త విషయాలు ఏమీ చెప్పబడలేదు. రేపటినుండి ఆంధ్రటీచర్స్‌కూడ సమ్మెచేయబోతున్నారు కాబట్టి మంత్రిగారు కాంక్రీట్‌గా ఏమి చేయబోతున్నారో చెబితే కొంతవరకు మాకు సంతృప్తి కలిగేది.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇపుడు ఉన్న పరిస్థితి చెప్పాను. మొన్నటికి ఇవ్వాళటికి మధ్య కొత్త డెవలప్‌మెంట్స్ ఏమీ లేవు. ఇదే మాట మొన్న నేను ఎందుకు చెప్పలేదంటే—నేను బాధ్యతతో అందరిని అడిగి చెప్పాలని అనుకొన్నాను. ఇపుడు ఉన్న విషయాలు అవి కనుక, అంతకన్నా ఎక్కువ ఇపుడు మనవిచేసేది లేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అది ప్రథమంలోనే చెబితే యీ డిస్కషను వచ్చేది కాదు కదా.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇపుడు ప్రథమంలేదు ద్వితీయంలేదు; చెప్ప వలసివచ్చినపుడు ఏదైనా చెబుతాము.

శ్రీ వి. బి. రాజు :—మళ్లీ ఎపుడు స్టేటుమెంటు చెబుతారు ?

Sri P. V. Narasimha Rao :—Whenever I am able to place some thing new before this House, I will do it at the earliest.

శ్రీ వి. బి. రాజు :—రేపు వీలుంటుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—రేపటి పొజిషను ఏటటో చెప్పమంటే రేపు మళ్లీ చెబుతాను If the House desires that I should place before it the position as it obtains tomorrow at 11.00 a.m., I am going to do so. But I should not be blamed if nothing new comes.

శ్రీ వి. బి. రాజు :—రేపు—ఏమిలేదని—స్టేట్‌మెంట్ చెప్పమనటం లేదు. రేపు—ఏదైనా ఉన్నది—అని చెప్పమంటున్నాము.

Mr. Speaker :—If there is nothing new, it cannot be considered as a statement.

Sri P. V. Narasimha Rao :—My submission is this, Sir. Whatever position is there tomorrow, I will inform the House.

Mr. Speaker :—If there is nothing, you can say that 'I am not going to make any statement'. If you are in a position to make a statement tomorrow, you can do so.

Sri P. V. Narasimha Rao :—I shall not suppress any information, Sir.

Sri V. B. Raju :—It is safe to take the House into confidence. That is my advice to the Minister and the Government.

Sri P. V. Narasimha Rao :—That is why, I am prepared to take the House into confidence very frequently, Sir.

Mr. Speaker :—If there is mutual confidence, it would always be better.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : ప్రభుత్వానికి టీచర్స్‌కు మధ్య జరిగిన ఒప్పందం గురించి, జరుగుతున్న చర్చలగురించి యీ క్షణమే ప్రభుత్వం వివరమైన స్టేట్‌మెంటు చేయాలని యీ సభవారి ఉద్దేశ్యం ఉన్నట్లు నేను అనుకోవటం లేదు. ప్రభుత్వం టీచర్సు మధ్య పరస్పరము చర్చలు జరగాలని, అవి ప్రోగ్రెస్ కావాలని, సమస్య పరిష్కారం కావాలని మేము అంతా కోరుతున్నాము. అయితే ఆ చర్చలు ఫెయిల్ అయినపుడు—ఒకవేళ విఫలమైనప్పుడు దానికి కారణాలేమిటో యీ సభవారు తెలుసుకోవటం చాలా అవసరమై ఉంటుంది. చర్చలయొక్క పరిస్థితి మంత్రిగారు స్టేట్‌మెంటు చేయవలసి ఉన్నది. స్టేటుమెంటు చేయటం స్టేటుమెంటు కొరకు—అనే ఉద్దేశ్యంతో ఏదో ఒక స్టేట్‌మెంట్ చేయటం కాకుండా చర్చలు ఆలస్యమైనా ఫరవా లేదు. చర్చలు రెండు రోజులు జరిగినా ఫరవాలేదు; చర్చలు జరపటం అవసరము. చర్చలద్వారా ఫలితాన్ని సాధించటం అవసరము. చర్చలు ఫెయిల్ అయినపుడు ఏ స్టేజిలో ఫెయిల్ అయినవో—ఆ చర్చల వివరాలు యీ సభవారికి తెలిపితే సమస్య తెలుసుకోటానికి అవకాశం ఉంటుంది.

Mr. Speaker :—Ultimately, whether the talks have failed or succeeded, they want you to make a statement.

Sri P. V. Narasimha Rao :—I will do so, Sir.

శ్రీ బి. నరసింహారెడ్డి :—మంత్రిగారు ఏదో విధంగా సమాధానం చాతుర్యంగా చెప్పటంకాదు ఇక్కడ ఉన్న సమస్య. ఈ నాడు సమ్మెకు అవకాశం ఇచ్చినటువంటి ప్రభుత్వమే దానిని సరిచేసుకొనటానికి టీచర్స్ సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వము ఏమి చేయబోతున్నదో తెలుసుకోవాలనేదే మా ఆందోళన. అది చెప్పకుండా ఏదో చాతుర్యంగా సమాధానం చెప్పినంతమాత్రమున టీచర్స్ సమస్య పరిష్కారానికి అది తోడ్పడదు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చేయబోతున్నారు?

శ్రీ పి. వి. నరసింహారావు : ఒకరి చాతుర్యాన్ని ప్రదర్శించుకోవాలనే కక్కుర్తి ఎవరికీ ఏమీ లేదు. Talks are going on. The concern of the Government is to solve the problem. We are doing all the consultations. We are in a crucial stage. God-willing, everything will be settled and I shall take the House into confidence at the earliest.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇప్పుడు 17 వ తేదీ నుండి సమ్మె జరుగుతున్నది. ఇప్పటికే పిల్లలకు ఒక సంవత్సరం వృధాపోయింది. మళ్ళీ యీ టీచర్స్‌సమ్మెవల్ల పిల్లలు బాధపడుతున్నారు. ఈ సంవత్సరం [illegible] పిల్లల చదువు పాడైపోతున్నది. మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో కొత్త విషయం ఏమీ చెప్పకుండా [illegible] అంతా వేస్టు చేశారు.

శ్రీ [illegible] :—ప్రభుత్వం [illegible] సంవత్సరం 5 కోట్ల రు.ల [illegible] సాధించు కొరకు 8 లక్షల రు.లు [illegible] ద్రోహం కలుగ

జేశారు. తెలంగాణా ప్రాంతంలో టీచర్స్ ఇవాళ రంగంలోకి వచ్చారు. రేపు ఆంధ్ర ప్రాంతపు టీచర్స్ సమ్మె చేయబోతున్నట్లు నోటీసు ఇచ్చారు. ఇదంతా ఒక క్లయిమాక్స్‌కు వచ్చిన తర్వాత ప్రభుత్వం అటు ఇటు కాలుకాలిన పిల్లిలాగ దేవులాడుకొనే పద్ధతి ఎందుకు? ఈ సమస్యయొక్క తీవ్రతను వెంటనే గ్రహించి-పరిష్కారం చేయాలి. గత సంవత్సరం విద్యార్థులు నాశనం అయిపోయారు. ఈ సం. టీచర్స్ స్ట్రయిక్‌వల్ల ఎగ్జామినేషన్స్ ఆగిపోయే దుస్థితి దాపురించినపుడు ఏదో లాజిక్ అన్సర్స్ చెప్పి వైండప్ చేస్తే ప్రయోజనం ఏమి ఉన్నది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆంధ్ర area లో, తెలంగాణ area లో ఉన్న teachers అంతా notice యిచ్చి ఉన్నారు. N. G. Os కూడ notice యిచ్చి ఉన్నారు. వారితో సంప్రతింపులు జరపాలని మా కోరిక. అది సాఫల్యం అయ్యేందుకు ప్రభుత్వం పూనిక వహిస్తే అవుతాయనే విశ్వాసం ఉన్నది. అది సాఫల్యం అయ్యేందుకు యిద్దరు కలిసి ప్రయత్నించాలి. Strike ను avert చేస్తే మేము చాల సంతోషిస్తాము. అది ప్రజల యొక్క అభిప్రాయము. ప్రభుత్వం దీనికి ఎక్కువ బాధ్యత వహించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి :— మేము మా అభిప్రాయాలు యిచ్చి, తీవ్రతగురించి గట్టిగా చెప్పినా అటునుంచి ఉన్న response ఏమిటి? కంఠశోష మాది. మా కంఠశోషను వెలిబుచ్చుకోవడమేనా ఏమైనా ఫలితం ఉన్నదా?

మిస్టర్ స్పీకర్ :— ఇంతకు ముందుగానే పి. వి. నరసింహారావు గారు సమాధానం చెప్పారు.

శ్రీ మహమ్మద్ రజబలి :— జీవం లేనటువంటి శల్యాలు మాట్లాడుతున్నాయా ఇక్కడ ఏమీ మాట్లాడుతున్నాయి? దీనికి సమాధానం ఉన్నది అంటారా లేదని అంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దేనికి?

శ్రీ మహమ్మద్ రజబలి :— సమస్యను తీవ్రంగా తెచ్చి నెత్తిమీద పెట్టుకొన్న తరువాత ఆలోచించే బదులు ముందుగానే ఆలోచించి న్యాయం కలుగజేయండి అని కోరుతున్నాను. ఆ రకంగా తలకాయ ఊపితే ప్రయోజనం ఏమి వున్నది?

శ్రీ పి. వి. నరసింహారావు :— Specific point మీద నేను యిదివరకే చెప్పాను. General lecture కు నేను ఏమి సమాధానం చెప్పేది?

శ్రీ మహమ్మద్ రజబలి :— Strike కు మీరు అనుమతి యిస్తున్నారు అన్నమాట.

శ్రీ పి. వి. నరసింహారావు :— వారు strike మా అనుమతితో చేయలేదు. మా అనుమతితో విరమించరు. పరిస్థితులవల్ల వారు strike చేయడం జరిగింది. [illegible] సాధక బాధకాలు....)

శ్రీ మహమ్మద్ రజబలి :—Strike చేయాలని మీ ఉద్దేశ్యం.

మిస్టర్ స్పీకర్ :—సభ్యులు ఎవరు చెప్పినా దానిలో విచక్షణ లేకుండా తారతమ్యం లేకుండా, సరైన సమాధానం చెప్పవలసిన బాధ్యత యున్నది. రజబలి గారు ఒక పాయింట్ raise చేస్తే సమాధానం చెప్పకపోతే వారికి ఎంత బాధగా ఉంటుంది? అసలు విషయం వారు చెప్పారు. సానుభూతితో పరిశీలిస్తున్నాము. దేవుని దయ బాగా ఉంటే తప్పకుండా పరిష్కారం అవుతుంది. శక్తివంచన లేకుండా మేము ప్రయత్నం చేస్తున్నాము అని చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :—గవర్నమెంటులు దేవుని దయమీద నడవవు.

శ్రీ పి. వి. నరసింహారావు :—దేవుని దయవల్ల జరుగుతున్నాయని మేము నమ్ముతున్నాము.

మిస్టర్ స్పీకర్ :—మీరు నమ్ముతున్నారు. వారు నమ్మవలె గదా!

శ్రీ వి. బి. రాజు :—దేవుని దయవల్ల జరిగేటట్లయితే మీ ప్రయత్నం ఎందుకు?

మిస్టర్ స్పీకర్ :—మా సాధ్యమైనంతవరకు కృషి చేస్తున్నాము, ఫలిస్తాయి అని ఆశిస్తున్నాము అని చెప్పారు.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

## VOTING OF DEMANDS FOR GRANTS

### DEMAND NO. XXVIII WOMENS' WELFARE DEPARTMENT-Rs. 40,11,100

### DEMAND NO. XXIX WELFARE OF SCHEDULED TRIBES, CASTES AND OTHER BACKWARD CLASSES—Rs. 7,86,54,000

శ్రీ డి. పెరుమాళ్లు :—అధ్యక్షా, ఈ demand పైన 22 మంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. ఈ జాతుల అభ్యున్నతికి చాలమంది సూచనలు చేసినారు. హరిజనులు గిరిజనులు తదితర వెనుకబడిన జాతులవారు తరతరాలనుంచి అనేక యిబ్బందులకు గురై దుర్భర జీవితాన్ని అనుభవిస్తూ వచ్చారు. వారియొక్క సముద్ధరణకు ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టి కార్యక్రమాలు చేస్తూ ఎక్కువగా వారి అభివృద్ధికి కృషి చేస్తూ ఉన్న విషయం మీకందరికి తెలిసినటువంటిదే. వారు కొంతవరకు అభివృద్ధి చెందారు. కాని పూర్తిగా యింతవరకు అభివృద్ధి చెందలేదు అనడం వాస్తవం. పూర్తిగా అభివృద్ధి చాలాకాలం పడుతుంది అని సభ్యులకు మనవిచేస్తూ ఉన్నాను. ఈ పథకాలు చాలవరకు నా note లో మనవి చేసినాను. సభ్యులు చదువుకొని ఉంటారని నేను అనుకుంటూ యున్నాను. Backward Commission report విషయం లచ్చన్నగారు House లో చాలసార్లు అడిగినారు. నిన్న debate సమయంలో రత్నసభాపతిగారు report ఎప్పుడు వస్తుంది, చెప్పవలెనని చెప్పినారు. High Court, Supreme Court వారు 1966 లో వెనుకబడిన జాతుల lists కొట్టివేసిన తరువాత ఆర్థిక ప్రాతిపదిక మీద scholarships

యివ్వడం జరుగుతున్నది. 68 లో Justice మనోహర ప్రసాద్‌ను Backward Commission Chairman గా వేశారు. ఈ కమిషన్ జిల్లాలలో పర్యటించి ఈ కులముల పరిస్థితుల గురించి enquiry చేశారు గాని పూర్తిగా జిల్లాలన్నీ తిరగడం కూడలేదు. ఈలోగా వారు resignation పెట్టడం. తిరిగి అనంతరామన్‌గారిని Chairman గా నియమించడం జరిగింది. వారు యిప్పటివరకు అన్ని జిల్లాలు తిరిగినట్లు తెలుస్తున్నది. మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలకు కూడ వెళ్ళి అచ్చటి పరిస్థితులను చూచి త్వరితంగా report అందజేస్తారని సభ్యులకు మనవిచేస్తూ ఉన్నాను. రత్నసభాపతిగారు వెనుకబడిన తరగతులవారు ఏ విధంగాను అభివృద్ధి చెందలేదు, ప్రభుత్వం వారికి ఏ విధంగాను సహాయం చేయడంలేదు అని చెప్పినారు. 1968–69 లో ఆర్థికంగా వెనుకబడినవారికి 20,302 మందికి residential scholarship 47,85.700 రూపాయలు scholarships యివ్వడం అయింది. Non-residential scholarships ద్వారా 25,740 మందికి 9 లక్షల రూపాయలు ఖర్చు చేయడంజరిగింది. Government of India scholarship 2.180 మందికి economically backward కు 12,46.469 రూపాయలు ఖర్చు చేయబడింది. Hostels 10%, E. C. B. లకు seats కేటాయించబడ్డది. స్థలాలలో 12% E. C. B. లకు యివ్వడం జరుగుతూ ఉన్నది. Separate hostels కూడ వారి కొరకు నిర్వహించబడుతూ ఉన్నాయి. ఈ విధంగా economically backward classes కు, ఈ కమిషన్ రిపోర్టు వచ్చేంతవరకు వారి అభివృద్ధి కొరకు ఎక్కువ కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. Untouchability గురించి చాల మంది మాట్లాడారు. ఇది తరతరాలుగా వస్తున్న సాంఘికమైన దురాచారం. దీనికి Act ఒకటి pass చేసినారు. దీనికి వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరించినట్లయితే వారిమీద శిక్ష తీసుకొనడం జరుగుతూ యున్నది. అనేక విధాల కార్యక్రమాలు అస్పృశ్యతా నివారణ కొరకు చేస్తున్నమాట చాలమంది సభ్యులకు తెలుసు. వేరే చెప్పవక్కరలేదు అనుకుంటున్నాను. Bogus certificates తో hostels నడుపుతున్నారు అని, bogus income certificates పొంది scholarships పొందుతున్నారని చాలమంది సభ్యులు విమర్శించారు. బాధ్యత కలిగిన వ్యక్తులు ఈ certificates యివ్వడం జరుగుతున్నది. తప్పుడు certificates ఏవైనా ఉంటే తెలియజేసిన ఎడల పరిశీలించి తగిన చర్య తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. House sites విషయం చాలమంది మాట్లాడినారు. ఇళ్లు కట్టుకోడానికి యిళ్ళ స్థలాల సేకరణకు సొమ్ము పెంచమని కోరారు. ఈ మొత్తం ప్రతి సంవత్సరం gradual గా పెంచడం జరుగుతున్నది. 67–68 లో 11.87.270 రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 69-70 లో 45.30,000 రూపాయలు కేటాయించడం జరిగింది. వచ్చే సంవత్సరం 86,50,000 రూపాయలు పెంచడం అయింది. భూసేకరణలో ఆలస్యం ఉన్నమాట వాస్తవమే. అందరికీ తెలిసిన విషయమే. పంచాయతీరాజ్ సంస్థలనుండి ఈ subject ను తొలగించడం గురించి ఆలోచనలో యున్నది. ఇది ఆలోచిస్తామని మనవిచేస్తూ ఉన్నాను. ఇళ్ళు కట్టుకోవడానికి వందరూపాయలు యివ్వడం జరుగుతున్నది. వచ్చేసంవత్సరం [illegible] వందలరూపాయలు యివ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నాను. ఇంకా

ఎక్కువ యివ్వడానికి ప్రస్తుతం ఆర్థికపరిస్థితులు బాగాలేవు. అందుచేత, 70-71 నుండి యీ వందరూపాయలను పెంచి, ఎరెక్షన్ ఆఫ్ స్ట్రక్చర్స్ నిమిత్తం రెండు వందల రూపాయలవరకు యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. జంటనగరాలలో scavengers కు, sweepers కు యిళ్లు కట్టుకోవడానికి 4 లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగింది. మెహ్తాలు తెగలవారికి 70-71 లో ఒక లక్ష రూపాయలు ఇళ్లుకట్టుకోవడానికి కేటాయించడం జరిగింది. తరువాత, స్కాలర్‌షిప్స్ గురించి చాలామంది మాట్లాడారు 70-71 నుండి యీ స్కాలర్‌షిప్స్ తలిదండ్రులకు యివ్వాలనే వుద్దేశం వున్నది ప్రభుత్వానికి. మేనేజర్సుకు కాకుండా, తలిదండ్రులకు యిచ్చినట్లయితే బాగుంటుందనే ఆలోచన వున్నది. తప్పకుండా తలిదండ్రులకే యివ్వాలని ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కాలర్‌షిప్స్ పెంచడం విషయంలో.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :— ఈ స్కాలర్‌షిప్స్ ప్రయిమరీక్లాస్ నుండికూడా యివ్వమని చెబుతున్నాను.

పశువుల ఆసుపత్రి పశుసంవర్ధక శాఖ డైరక్టరుగారి ఆధీనములో, వారి సలహాపై స్థానిక జిల్లా వెటరినరి ఆఫీసరుగారి ద్వారా నడుపబడును.

పశుసంవర్ధకశాఖ అధికారులందరికి ఎల్లప్పుడు ఆసుపత్రి పనిజేయు వేళలో తనిఖీ చేసి సలహాలిచ్చే అధికారము గలదు. సలహాలను కమిటీవారు మన్నించవలెను.

జిల్లా వెటరినరి ఆఫీసరుకు పశువుల ఆసుపత్రి డాక్టరుపై పూర్తి అధికారము ఉండును. జిల్లా వెటరినరి ఆఫీసరుగారు పశువుల ఆసుపత్రి సంఘమునకు సలహాదారుగా కూడ పని చేయుదురు.

పశుసంవర్ధక శాఖ పశువుల ఆసుపత్రి డాక్టరుగారిని లిఖిత కోరికపై జిల్లా వెటరినరి ఆఫీసరువారి ద్వారా టీకాలు, మందులు, యింద్రియము ఆ ప్రాంతమునకు సరిపోవునంత ఉచితముగా సరఫరా చేయబడును.

డిపాజిటు చేయబడిన సొమ్ము రూ. 15,000 లేదా రూ. 4,500 అధ్యక్షులు యిచ్చిన సెక్యూరిటీ బాండు ఆసుపత్రి మొదలు పెట్టిన తేదీనుండి అనగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది చేరిన తేదీనుండి మూడు సంవత్సరముల అనంతరము విడుదల చెయబడును.

పశువుల ఆసుపత్రి సక్రమముగా పని చేయనప్పుడు, కమిటీవారుగాని అధ్యక్షులుగాని పై వుదహరించిన ఏ నిబంధన వుల్లంఘించినప్పటికి పశుసంవర్ధకశాఖ వారికి ఆసుపత్రిని మూడు నెలల నోటీసుతో మూసివేయుటకు సర్వ స్వతంత్రము గలదు.

పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి సిబ్బంది అనగా డాక్టరు, నౌకరు, జీతాలు మొదటి మూడు సంవత్సరములవరకే భరిస్తారు. అటు తర్వాత ముందుగా సంవత్సరమునకొకసారి అనగా ప్రతి సంవత్సరము ఏప్రిల్ 1 వ తేదీనాటు ఆసుపత్రి సిబ్బందికి సంవత్సరమునకు సరిపోవు జీతభత్యాలు తాలూకా ట్రెజరీలో కట్టవలెను.

పశువుల ఆసుపత్రి కమిటీ పై నిబంధనలకు కట్టుబడి వుందునట్లు పశుసంవర్ధక శాఖ డైరక్టరుగార్కి ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

## 1970–71 సమీకృత పాల ప్రాజెక్టు డిమాండు గురించి వివరణ

పసిడి పంటలకు నిలయమై, దక్షిణ దేశానికి ధాన్యాగారమై, భారత దేశంలో "అన్నపూర్ణ" గా ప్రఖ్యాతి గాంచిన ఆంధ్రప్రదేశ్, బృహత్తరమైన పాడి పథకాలతో "పాలపుంత" గా తయారై "పాలవెల్లువ" పథకంతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయమై "కామధేనువు" గా రూపులు దిద్దుకొంటున్నదని చెప్పడానికి నేనెంతో గర్విస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయిక రాష్ట్రం. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయోత్పత్తులు ప్రముఖ పాత్ర వహిస్తూనే ఉంటాయి. నాగార్జునసాగర్, పోచంపాడు వంటి అనేక ప్రాజెక్టులు అంచెల వారీగా ఆరంభించడంతో చాలా ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఇన్ని యకరాల భూమి నెమ్మదిగా యాంత్రిక సేద్యంలోకి ఇచ్చినా, తక్షణ వ్యవసాయపు పనులకు పశువుల మీదనే ఆధారపడవల్సి ఉంటుంది. ఇంకా కొంత కాలంవరకు ఇలా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా కాపాడటంలో పశువులు చాలా ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

ఈ రాష్ట్రంలో మంచి పశుజాతులు ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో 12,3 మిలియనుల తెల్ల పశువులు, (మొత్తం భారత దేశంలో 7%) మరియు 6.7 మిలియనుల గేదెలు (మొత్తము భారత దేశములో 13%) ఉన్నాయి. రాష్ట్రంలో పాల ఉత్పత్తి మొత్తం దాదాపు 1.9 మిలియన్ టన్నుల వరకు ఉంటుంది. అందులో ¾ వంతులు గేదెల పాలు ఉంటాయి. శాకాహారులైన చాల మంది ప్రజలు రోజూ, తమకు కావల్సిన మాంసకృత్తుల కొరకు పాలు, పాల ఉత్పత్తి పదార్థాల మీద ఆధార పడుతున్నారు. కనుక అధిక పాల ఉత్పత్తికి ప్రాధాన్యం యివ్వాల్సిన అవసరం ఎంతో ఉంది. సంఘానికి స్వచ్ఛమైన పాలు అందజేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

రాష్ట్ర మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రైతు తన ఆదాయాన్ని ఎక్కువ చేసుకోడానికి, తన పశువులను శ్రద్ధగా పోషించడమే కాకుండా, ముఖ్యమైన పట్టణ ప్రాంతాలలో పాలకొరత తీర్చడానికి, పాడి పరిశ్రమ, పాల సరఫరా పథకాలకు ప్రాముఖ్యత యివ్వడం జరిగింది. ప్రణాళిక కార్యక్రమాలలో 4.35 కోట్ల రూపాయలతో బృహత్తరమైన సమీకృత పాల ప్రాజెక్టును పబ్లిక్ రంగములో స్థాపించడం జరిగింది. ఈ ప్రాజెక్టు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో అదనంగా, విస్తారంగా లభ్యమయ్యే పాలను సేకరించి, హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలకు కావలసిన నాణ్యమైన పాలు సరఫరా చేయడానికి ఉద్దేశించబడింది.

ఈ ఆశయం కార్యరూపం దాల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కావల్సిన నిధులు కేటాయించింది. వార్షిక ప్రణాళికలలో

హైదరాబాదు, విజయవాడలోనే కాకుండా, విశాఖపట్నం, నెల్లూరు, గుంటూరు, వరంగల్, రాజమండ్రి, చిత్తూరు మొదలైనటువంటి ముఖ్య పట్టణాలలో కూడా ఆధునిక పాడి కేంద్రాలు స్థాపించడానికి నిధులు కేటాయించబడ్డాయి.

పథకాల వారీగా ఒక్కొక్క పాడి పథకానికి సంబంధించిన భౌతిక ఆర్థిక లక్ష్యాల అంచనాలు, సాధించిన లక్ష్యాల వివరాలు ఇందులో తెల్పబడ్డాయి.

పాడి పరిశ్రమ అనుబంధ వృత్తిగా చాల లాభదాయకమైనదని, స్వల్పకాలిక ఋణాల అవసరాలు తీర్చగలుగుతుందని రైతులు బాగా గుర్తించారు. ఈ విషయంలో గౌరవ సభ్యులకు నేనొక విషయం చెప్పదలచాను. ఈ మధ్య కొందరు శాసన సభ్యులతో కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులతో కలసి నేను, గుజరాత్ రాష్ట్రంలోని ఖైరా జిల్లా ఆనంద్ ప్రాంతం దర్శించినపుడు అక్కడ జరిగిన ఉపయోగకరమైన అభివృద్ధి పని చూసే భాగ్యం నాకు కలిగింది. రెండు లేక మూడు గేదెలు గల సూర్తి లేక మెహశానా గేదెల మందలతో సుమారు 50,000 పైగా రైతులు, తమ ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచుకొంటున్నారు. ఆనంద్ మిల్క్ యూనియన్ లిమిటెడ్ మరియు మెహశానా జిల్లా దూద్ సాగర్ డెయిరీ సంస్థలు మరియు బరోడా డైరీ, పాల ఉత్పత్తిదార్లకు అద్భుతమైన పశువైద్య సౌకర్యాలే గాక, పాలకు లాభకరమైన మార్కెటు వసతులు కల్పించి, రైతులకు పశువుల మేత, పోషణ విషయంలో చాల సహాయం చేశాయి. పాడి పథకాలు, మంచి ఆదాయపు వనరులుగా ఉంటూ తమ స్వల్పకాలిక ఋణాల అవసరాలు తీరుస్తాయనే ఆత్మవిశ్వాసం రైతులలో బాగా బలపడింది.

మన రాష్ట్రంలో కూడా కొన్ని ప్రాంతాలలో రైతులు పాల పథకం యొక్క ఆర్థిక విలువలు, ఉపయోగాలు గుర్తించారు. కృష్ణా, గుంటూరు, తూర్పు మరియు పశ్చిమ గోదావరి వంటి కోస్తా జిల్లాలలోనే గాక, వెనుకబడ్డ జిల్లాలలోని రైతులు కూడా పాడి పశువులు పెంచడానికి ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. వారు ఉత్పత్తి చేసే పాలకు లాభకరమైన మార్కెటు వసతులకొరకు, పాల పథకాలకొరకు ఎదురు చూస్తూ సంప్రదాయకమైన తృణధాన్యాల పంటలకు బదులు యితర అనుబంధ ఆర్థిక మార్గాలు అవలంభించడానికి చాల ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాదు, విజయవాడ ప్రాంతంలో ఈ సంవత్సరం పాల సేకరణ ఇదివరకటి సంవత్సరం కంటె దాదాపు రెండు రెట్లు ఎక్కువ అయినది. (గత సంవత్సరం విజయవాడ ప్రాంతంలో అధిక పాల ఉత్పత్తి కాలంలో పాల సేకరణ రోజూ 45,000 లీటర్లు ఉంటే, ఈ సంవత్సరం రోజూ 78,000 లీటర్లు ఉంది. అట్లాగే అధిక పాల ఉత్పత్తి కాలంలో హైదరాబాదులో గత సంవత్సరం రోజూ 27,000 లీటర్ల పాలు సేకరించడం జరిగితే, ఈ సంవత్సరం రోజూ 42,000 లీటర్ల పాలు సేకరించడం అవుతున్నది). క్రొత్త పాల సేకరణ సెంటర్లు యేర్పాటు చేయుటనీ, క్రొత్త పాల కూలింగ్ సెంటర్లు యేర్పాటు చేయుటనీ, ఇప్పటివున్న పాల కూలింగ్ సెంటర్లను అన్ని హంగులూ కలిగిన బిల్డింగ్ [illegible] పూర్తిచేసి [illegible] చేస్తున్నాము. అందుకే ఈ [illegible] ప్రాధాన్యం ఇస్తూ ఉన్నది. ఈ సంవత్సరం హైదరాబాదు [illegible] గత్వేలులో ఒక "పాల కూలింగ్ సెంటర్" ప్రారంభించబడినది. [illegible] భువనగిరిలో 'పాల కూలింగ్

సెంటర్' అత్యధిక శక్తికి పెంచడంతో, ఇప్పుడు దానిని [illegible] చిల్లింగ్ కేంద్రంగా మార్చి, అక్కడి కూలింగ్ [illegible] చిట్యాలకు తరలించి యింకా ఎక్కువ ప్రాంతాలలో పాలసేకరణ జరుప దలచాము. అట్లాగే కర్నూల్‌లోని కూలింగ్ సెంటరును చిల్లింగ్ కేంద్రముగా మార్చిన తరువాత అక్కడి రెండు కూలర్లను, కల్వకుర్తి, [illegible] జరుగుతుంది. దీనివల్ల హైదరాబాదు డెయిరీకి కావలసిన పాలన్నీ [illegible] హైదరాబాదు డెయిరీ మొదటిసారిగా స్వయం సమృద్ధి చెందగలుగుతుంది.

హైదరాబాదులో పాల విక్రయం ఎక్కువ చేయడానికి, ఎక్కువమంది వాడకందార్లకు సరఫరా చేయడానికి (6% వెన్న పదార్థంగల) "[illegible]" సరఫరా చేయడం జరుగుతున్నది. వాడకందారులుకూడా దీనికి సమ్మతించారు

దీనికి అనుగుణంగా పాలసేకరణ [illegible] పెంచడానికి, హైదరాబాదు ప్రాంతంలో 5.5% విజయవాడ ప్రాంతంలో 6% వెన్న పదార్థంగల పాలు ప్లాంటర్లు హెచ్చుచేసి తీసుకోవడానికి కృషిజరుగుతున్నది. [illegible] పాలసలహాసంఘం సమావేశం జరిగినప్పుడు, ప్రాథమిక పాలసేకరణ, పరిశీలన మరియు పెద్ద మొత్తంలో పాలుపోయడంవంటి కార్యక్రమాలు చూడడానికి, గ్రామీణ పాల సహకారసంఘాలు అభివృద్ధి చేయాలని సూచనలు వచ్చాయి. అందుకే భూమిలేని కూలీలు, రెండు యకరాల మాగాణి, మూడు యకరాల మెట్టకంటే తక్కువగా భూవసతి కలిగిన చిన్న రైతుల ఉపయోగంకొరకు 300 మొదలు 400 వరకు పాల సహకార సొసైటీలను గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడ మైనది. బీదవాళ్ళకు సహాయం చేయడానికి ఒక్కొక్క గ్రామంలో 50 మంది సభ్యులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలచొప్పున మొత్తం 50 వేల రూపాయలను పాడిపశువుల కొనుగోలుకొరకు ఋణంగా ఇవ్వడానికి ప్రతిపాదించడమైనది. కృష్ణా జిల్లాలో గ్రామీణ పాల సహకార సొసైటీల రిజిస్ట్రేషన్ అప్పుడే ప్రారంభమైనది. గ్రామస్థాయిలో పాలసేకరణకొరకు హైదరాబాదు ప్రాంతంలో సహకారసంస్థలు ఏర్పడి పనిచేస్తున్నాయి. సుమారు 14 లక్షల రూపాయలు, పాల ఉత్పత్తిదారులకు అప్పులుగా యివ్వబడ్డాయి. దీనికితోడు కొన్ని వ్యాపారబ్యాంకులుకూడా పాడి పరిశ్రమదారులకు అప్పులివ్వడానికి ముందుకు వచ్చాయి.

ఒక పాశ్చరైజేషను ప్లాంటు వరంగల్‌లో వచ్చేస్తున్నది. ములుగులో ఒక పాల కూలింగ్ సెంటరు స్థాపించబడుతుంది. నిజామాబాదులో పాలపథకం అమలు చేయడానికి ప్రభుత్వం మంజూరీకూడా యిచ్చింది. అది అతి త్వరలో పూర్తి చేయబడుతుంది. కరీంనగర్ ఆదిలాబాదు జిల్లాలలోకూడా 'పాల కూలింగ్' సెంటర్లు స్థాపించడానికి ప్రతిపాదించడమైనది. కృష్ణాజిల్లాకు దగ్గరగా వున్న ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు తిరువూరులో స్థాపించే 'పాల శీతల కేంద్రం' క్రిందికే వస్తాయి. అవసరమయితే మరొక కూలింగ్ సెంటర్ స్థాపించడానికి ఖమ్మం జిల్లాలోని ఒక స్థలం ఎన్నుకోబడగలదు. ఈ విధంగా తెలంగాణాలోని అన్ని జిల్లాలుకూడా వచ్చే సంవత్సరం అనగా [illegible] పాల [illegible]లో ఉంటాయని, హైదరాబాదు డెయిరీ స్వయంసమృద్ధి [illegible]

చెప్పవచ్చు. అయితే గౌరవ సభ్యులకు నేనొక విషయం చెప్పదలిచాను. చాలవరకు పాల పథకాలు వ్యవస్థీకరణ దశలో ఉంటూ మొదటి మూడు లేక నాలుగు సంవత్సరాల వరకు అవి పరిమితంగా పనిచేస్తాయి. ఎంత నైపుణ్యంతో పనిచేసినా మొదటి కొద్ది సంవత్సరాలలో లాభాలు చూపించడం అంతగా సాధ్యంకాదు. వాటిని ప్రజాశికలో అభివృద్ధి పథకాలుగా పరిగణించాల్సి ఉంటుంది.

ఆంధ్రప్రాంతంలో పాలపొడి ఫ్యాక్టరీ 1969, ఏప్రిల్‌లో ప్రారంభించబడింది. అది ఇప్పుడు రోజూ సుమారు 78,000 లీటర్ల పాలు చేపట్టుతున్నది. అదే గత సంవత్సరం 45,000 లీటర్లు మాత్రమే చేపట్టేది. ద్రవ రూపంలో పాలు చేపట్టడమేగాక ప్రతిరోజూ ఇది రెండు టన్నుల వెన్న తీసిన పాలపొడిని, రెండు టన్నుల నెయ్యిని తయారు చేస్తున్నది.

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీలో తయారయ్యే వెన్నతీసిన పాలపొడికి, నెయ్యికి బొంబాయి, కలకత్తా మార్కెట్లలో బాగా గిరాకీ వచ్చింది. అతి త్వరలో ఇక్కడ రోజూ 1.25 లీటర్ల పాలను చేపట్టి 'బేబీఫుడ్" మరియు "హోల్ మిల్క్ పౌడరు" వంటి క్రొత్త పదార్థాలను ఉత్పత్తి చేయడానికి ఇది ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నది.

గుంటూరు జిల్లాలో అయిదు, ఒంగోలు జిల్లాలో ఒకటి, పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకటి, కృష్ణా జిల్లాలో ఒకటి చొప్పున చిల్లింగు కేంద్రాలను స్థాపించడం ద్వారా పాల పథకం ఇంకా విస్తృతం చేయబడుతుంది. ఈ ఎనిమిది కేంద్రాలలో ఈ సంవత్సరం మూడు కేంద్రాలు మాత్రం ఉత్పత్తి ప్రారంభిస్తాయి. [illegible] లోని చిల్లకల్లు, [illegible] గోదావరిజిల్లా [illegible] మరొకటి స్థాపించడానికి ప్రతిపాదనలు [illegible]

[illegible]

పాల ఉత్పత్తి ఎక్కువచేసి ముఖ్య నగరాలలో పట్టణ పశువుల ఒత్తిడి తగ్గించడానికి, ప్రపంచ ఆహార ప్రణాళిక, మరియు భారత ప్రభుత్వం ఒక బృహత్తరమైన పథకాన్ని రూపొందించినవి. ఈ పథకం విలువ రూ. 100 కోట్లు ఉంటుంది ఈ పథకంలో చేరడానికి మన రాష్ట్రానికి కూడా ఆహ్వానం అందింది. దీనిని ఆపరేషన్ ఫ్లడ్— "పాల వెల్లువ పథకం" అంటారు. మన రాష్ట్రానికి పశుగణాభివృద్ధి. ఫీడ్ మిక్సింగ్ ప్లాంటు, అనేక కూలింగ్ సెంటర్లు, శీతల కేంద్రాల నిర్మాణం, మార్కెటు వసతులు వగైరా కలిపి 3.9 కోట్ల రూపాయలవరకు వాటా ఉన్నది. ఇది ఏప్రిల్ నుండి రాబోతున్నది. 1970 జనవరి నెలలో బరోడాలో జరిగిన 7 వ పాడి పరిశ్రమ సమావేశంలో, మన రాష్ట్ర అధికారులు, కలకత్తా పాల కమీషనరుతో సంప్రదింపులు జరిపారు. వారు రైలు టాంకర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ నుండి అదనపు పాలు తీసుకొని పోవడానికి ఆసక్తి చూపించారు. కనుక 'పాల వెల్లువ' పథకం క్రింద ఆంధ్రప్రదేశ్, మద్రాసుతోనే కాక కలకత్తా మార్కెటుతో కూడా కలుపబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమను ఇంకా అభివృద్ధి చేయాల్సి వున్నది. ఈ ఆశయం కొరకే మేము ఎక్కువ నిధులు కేటాయించాలని అడుగుతున్నాము.

ఇక రాయలసీమ విషయంలో 17.5 లక్షల రూపాయల వ్యయంతో చిత్తూరులో పాడి కేంద్రం ప్రారంభించబడింది. ఉత్పత్తి కూడా జరుగుతూనే ఉంది. తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఒక 'కోల్డు స్టోరు' (శీతల గది) నిర్మించగలదు. ఇది [illegible] ప్రాంతాలలో మంచి పాలు సరఫరా చేయడానికి అనుకూలంగా [illegible] కడప జిల్లా [illegible] పాల పథకం ప్రారంభించడానికి ప్రభుత్వం [illegible] ఇప్పుడు తీసుకోబోతున్నారు. 1970-71 సంవత్సరంలో [illegible] ఒక డెయిరీ ప్లాంట్, అనంతపూర్‌లో ఒక పాల కూలింగ్ సెంటర్ [illegible] అనుకొంటున్నాము. మెస్సర్స్ గ్లాక్సో (ఇండియా) లిమిటెడ్ [illegible] ఒక [illegible] ఫ్యాక్టరీ, ప్రారంభించాలను [illegible] ప్రాథమిక సర్వే జరిపినారు.

[illegible]

[illegible] 1969-70 [illegible]

(రూపాయలు లక్షలలో)

| | | |
|---|---|---|
| 2. వరంగల్ డెయిరీ, ములుగులో పాల కూలింగ్ కేంద్రం. | .... | 3.90 |
| 3 నిజామాబాదు పాల కూలింగ్ సెంటరు. | .... | 1.20 |
| 4. కరీంనగర్ పాల కూలింగ్ సెంటరు. | .... | 1.00 |
| 5. ఇంజనీరింగ్ సిబ్బంది. | .... | 0.34 |
| మొత్తం | .... | 18.72 |

ఆంధ్రలో పథకాలు

| | | |
|---|---|---|
| 6. దేశీయ పరికరాల కొనుగోలు. గుంటూరు ప్రాంతంలోని 5 శీతల కేంద్రాలకు సివిల్ నిర్మాణం పనులు. దేశీయ పరికరాలకు ఇది వరకే ఆర్డరు చేసిన వాటికి దిగుమతి చేసుకొన్న పరికరాలు. | .... | 8.50 |
| 7. విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీ సివిల్ మెకానికల్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, నీటి సప్లయి, బొగ్గుతో మండే బాయిలర్లను నూనెతో మండే బాయిలర్లుగా మార్చడం. మిగిలిన పేమెంట్లు | .... | 5.00 |
| 8. విజయవాడ ఫ్యాక్టరీ ప్రాడక్ట్సు విభాగాన్ని పటిష్టం చేయడం బేబీఫుడ్ తయారుచేయడానికి కావల్సిన అనుబంధ పరికరాలు, అదనపు విడి భాగాలు. | .... | 1.50 |
| 9. తిరుపూరులో శీతల కేంద్రం ఏర్పాటు-భీమవరం ఒంగోలులో పాల చిల్లింగ్ కేంద్రాలు, చల్లపల్లి, చిల్లకల్లులో మెషినరీ సివిలు పనులు | .... | 3.75 |
| 10. కన్‌స్ట్రక్షనల్ స్టాఫ్ సివిల్, మెకానికల్ | .... | 1.30 |
| 11. రాజమంద్రి డెయిరీ, మిగిలిన పేమెంట్లు. | .... | 0.75 |
| 12. నెల్లూరు డెయిరీ, మిగిలిన పేమెంట్లు. | .... | 0.50 |
| 13. విశాఖపట్నం డెయిరీని విస్తృతం చేయడం, పాడి పరికరాల కొనుగోలు, అదనపు సివిల్ పనులు. | | [illegible] |
| 14. శ్రీకాకుళం జిల్లా [illegible] కూలింగ్ సెంటరు | | [illegible] |
| 15. [illegible] | | [illegible] |
| మొత్తం | .... | [illegible] |

రాయలసీమలో పథకాలు

| | | రూపాయలు లక్షలలో |
|---|---|---|
| 16. పాలకూలింగ్ సెంటర్, మైదుకూరు. | .. | 2.50 |
| 17. కర్నూలు డెయిరీ. | .... | 5.00 |
| 18. పాలకూలింగ్ సెంటర్, అనంతపూర్. | .... | 1.61 |
| 19. చిత్తూరు డెయిరీ. | .... | 1.00 |
| 20. ఇంజనీరింగు సిబ్బంది. | .... | 0 22 |
| మొత్తం | .... | 10.33 |

పైన చెప్పిన పథకాలను పూర్తిచేయడానికి, డిపార్టుమెంట్ రూ. 80 లక్షల పెట్టుబడికోరకు ప్రతిపాదించింది. కాని. రూ. 55 లక్షలు మాత్రమే పరిమితం చేయడంవల్ల రాష్ట్రపు మొత్తం ప్రణాళికకు అనుగుణంగా ఈ కేటాయింపులు చూప బడినవని మనవి చేస్తున్నాను.

చాలా పథకాలకు చూపించినట్లుగా, ఆ మొత్తం వాటికి సరిపోదనే చెప్పాలి. ఏమైనా నామమాత్రంగా కొంత డబ్బు బడ్జెటులో కేటాయించబడింది. అయినా ప్రజలనుండి "జిల్లా సంక్షేమగ్రాంట్లు" సన్నకారు రైతుల స్కీము వంటి పథకాలనుండి అధికంగా ఆర్థిక సహాయం రావచ్చునని ఆశించబడుచున్నది.

రాష్ట్రం మొత్తంలో పాడి పథకాలు చేపట్టిన పాల పరిమాణం 1969_70 సం. లో రోజూ సుమారు 1.35 లక్షల లీటర్లు. వచ్చే సంవత్సరంలో ఈ పరిమాణాన్ని 2 లక్షల లీటర్లు (రోజుకు) పెంచాలని ఆశిస్తున్నాము.

పథకాలవారీ వివరాలు

## తెలంగాణా ప్రాంతం

సమీకృత పాల ప్రాజెక్టు సెంట్రల్ డెయిరీ, సికిందరాబాద్:

| | | |
|---|---|---|
| (a) 1969_70 లో సవరించిన అంచనాలు | .... | రూ. 14.58 లక్షలు |
| (b) 1970_71 సం. లో కేటాయింపు | .... | రూ. 12 28 లక్షలు |
| (c) 1969_70 సం. లో పాల సరఫరా లక్ష్యం } పాల నిర్వహణ సరాసరి | .... | రోజుకు 47,000 లీటర్లు |
| (d) 1970_71 సం. లక్ష్యం | .... | రోజుకు 60,000 లీటర్లు |

హైదరాబాద్ [illegible] ప్రాంతంలో పాలు సేకరిస్తూ జంటనగరాల అవసరాలు తీరుస్తున్న సెంట్రల్ డెయిరీ ఈ పథకంలోకి వస్తుంది. ఈ డెయిరీ 1967 లో పని ప్రారంభించింది. [illegible] విద్యుదీకరణ, సిబ్బంది క్వార్టర్లు, [illegible] సెంట్రల్ డెయిరీ [illegible] రోజుకు 50,000 [illegible]

ప్రస్తుతం 6,000 మంది బడి పిల్లలకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేయడమైనది వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ సంఖ్యలో బడిపిల్లలు ఈ పథకంలో చేర్చుకోబడుతారు. తక్కువ ఆదాయంగలవారికి సబ్సిడీ పద్ధతిన పాలు సరఫరాచేసే పథకం ప్రతిపాదించడమైనది. భువనగిరిలోని కూలింగ్ సెంటర్ చిల్లింగ్ కేంద్రముగా మార్చబడుతుంది. ఎందుకంటే యిప్పుడున్న బల్కు కూలర్లు, అధికపాల ఉత్పత్తి కాలంలో వచ్చే 12 లేక 13 వేల లీటర్ల పాలను నిల్వయుంచే స్థితిలో లేవు. కనుక యిప్పుడున్న భవనాలను తగువిధంగా మార్చడం జరుగుచున్నది. శీతల కేంద్రాల పరికరాలు కొనడానికి ఆర్డర్లు వేయబడ్డాయి. యిప్పుడున్న రెండు బల్క్ కూలర్లు నల్గొండజిల్లా, ఆలేరు. చిట్యాలలకు తరలించబడుతాయి. ఇక్కడ అవసరంగా పాలకు మార్కెట్ వసతులు లభిస్తాయి. అట్లాగే వచ్చే సంవత్సరం కల్వాల్‌లోని కూలింగ్ సెంటర్ అన్ని హంగులుగల శీతల కేంద్రముగా మార్చబడుతుంది. అక్కడున్న రెండు కూలర్లు మహబూబ్‌నగర్, కల్వకుర్తి (మహబూబ్‌నగర్ జిల్లా) లకు తరలించబడుతాయి. సెంటర్లు డెయిరీకి కావలసిన పాలు అందజేయటానికి 2,000 లీటర్ల శక్తిగల బల్క్ కూలర్లు జహీరాబాద్, గజ్వేలులో స్థాపించబడ్డాయి.

పాల కూలింగ్ సెంటర్లను పర్గి, నిర్మల్, మెదక్‌లలో స్థాపించడం గురించి ప్రభుత్వం యోచిస్తున్నది. బడ్జెటులో ఈ పథకాలకొరకు కొంతడబ్బు కేటాయించడమైనది.

వరంగల్ డెయిరీ :

1. 1969-70 లో కాగల ఖర్చులు ... రూ. 5.00 లక్షలు.
2. 1970-71 లో కేటాయింపు .... రూ. 3.90 లక్షలు
3. 1969-70 లో లక్ష్యసాధన } పాలనిర్వహణ రోజుకు 1,000 లీటర్లు సరాసరి
4. 1970-71 లక్ష్యాలు } ,, .... రోజుకు 2,000 లీటర్లు

ఇది ప్రారంభ దశలో వున్నది కాబట్టి యిక్కడ తక్కువ పాల సేకరణ జరుగుచున్నది. ముందు ముందు యింకా అభివృద్ధిలోనికి వస్తుంది. ఈ సంవత్సరం పరికరాలు కొనడానికి, భవనాలు నిర్మాణానికి, రోడ్లకు నీటి సరఫరాకు, సిబ్బంది క్వార్టర్ల కొరకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేయబడ్డాయి. పని ముమ్మరంగా సాగుతున్నది. వచ్చే సంవత్సరంలోనే యంత్ర పరికరాలు రావడం, తర్వాత వాటిని బిగించడం, తుది మెరుగులు దిద్దడం జరుగుతుంది. అన్ని హంగులుగల, డెయిరీకి కావలసిన పరికరాలు రాకుండానే బల్క్ కూలర్లు ఏర్పాటు చేయబడ్డాయి. వరంగల్ పట్టణానికి రోజూ 1,200 లీటర్లు చల్లబరచిన పాలు సప్లై చేయబడుతున్నాయి.

1970-71 సం॥లో ములుగు పాల పథకానికి కావల్సిన పరికరాల కొరకు ఆర్డర్లు చేయబడ్డాయి. ఇక మిగిలిన సివిల్ పనులు, నిర్మాణములు పూర్తి చేయడానికి మొత్తం రూ. 3,90 లక్షల రూపాయలు ములుగు, వరంగల్ డెయిరీ పథకాలకొరకు కేటాయించబడ్డాయి.

*నిజామాబాద్ పాల కూలింగ్ సెంటర్ :*

| | | | |
|---|---|---|---|
| 1. 1969-70 లో కాగల ఖర్చులు | | .... | రూ. 4.00 లక్షలు |
| 2. 1970-71 లో కేటాయింపు | | .... | రూ. 1.20 లక్షలు |
| 3. 1969-70 లో లక్ష్యసాధన | పాల నిర్వహణ | ... | లేదు |
| 4. 1970-71 లక్ష్యాలు | సరాసరి | .. | రోజుకు 4,000 లీటర్లు |

1969-70 సం॥లో నిజామాబాదులో కొత్తగా పాల కూలింగ్ కేంద్రం నిర్మాణం చేపట్టబడింది. స్థలం సర్వే చేయడం, లెవర్ చేయడం అభివృద్ధిలో వుంది. ఈ సెంటర్ స్థాపించడానికి కావల్సిన యంత్ర పరికరాల ఆర్డర్లు చేయబడ్డాయి. 1970-71 సం॥లో యంత్ర పరికరాలు కొనడం, ఏర్పాటు చేయడం, సివిల్ పనులు పూర్తి చేయడం వగైరా తీసుకోబడుతాయి. అందుకు 1970-71 సంవత్సరానికి 1.20 లక్షల రూపాయలు బడ్జెటులో కేటాయించబడ్డాయి.

*కరీంనగర్‌లో పాల కూలింగ్ సెంటర్ :*

1. 1969-70 లో కాగల ఖర్చులు .... లేదు
2. 1970-71 లో కేటాయింపు ... 1.00
3. 1969-70 లో లక్ష్యసాధన .... లేదు
4. 1970-71 సం.లో పాల నిర్వహణ లక్ష్యం రోజుకు 4,000 లీటర్లు

కరీంనగర్, నిర్మల్‌లలో ఒక్కొక్కటి చొప్పున కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వుంది. 1970-71 సం. లో కూలింగ్ సెంటర్ భవన నిర్మాణం చేపట్టి, దానికి కావలసిన యంత్ర పరికరాల కొరకు ఆర్డర్లు ఇవ్వబడతాయి. 1970-71 జూన్ నాటికి ఈ కేంద్రం రోజూ 4,000 లీటర్ల పాలు ఉత్పత్తి చేయ గలదని ఆశించడమౌతున్నది. ఈ పాలను ఇక్కడి పట్టణ వాడకందారులకు సరఫరా చేయవచ్చు.

## ఆంధ్ర ప్రాంతం

**1.** *పాలపొడి ఫ్యాక్టరీ :*

| | | | |
|---|---|---|---|
| (a) 1969-70 సం.లో కాగల ఖర్చులు | | ... | రూ. 27.75 లక్షలు |
| (b) 1970-71 సం. కేటాయింపు | | ... | రూ. 20.05 లక్షలు |
| (c) 1969-70 సం.లో లక్ష్యసాధన | పాల నిర్వహణ | ... | రోజూ 50,000 లీటర్లు |
| (d) 1970-71 లక్ష్యాలు | సరాసరి | ... | రోజూ 78,000 లీటర్లు |

విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీలో యంత్రాలు అమర్చే పనులు పూర్తి అయినాయి. గుంటూరు జిల్లాలోని 5 చిల్లింగ్ కేంద్రాలు, ఒంగోలు జిల్లాలోని ఒక చిల్లింగ్ కేంద్రం, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, కృష్ణా జిల్లా తిరువూరులలో చిల్లింగ్ కేంద్రాల కొరకు దేశీయ యంత్రాలను కొనవలసి వుంటుంది. ఇంటర్నేషనల్

రోడ్లు, అప్రోచ్ రోడ్లు, సిబ్బంది క్వార్టర్లు వగైరా పనులు ఈ కేంద్రాలలో బాగా సాగుతున్నాయి. ప్రొటెక్షన్ గోడ నిర్మాణం, విద్యుదీకరణ యిప్పుడు జరుగుతున్నాయి. కాని ఈ పనులు 1970-71 సం లో స్పిల్ ఓవర్ పథకాలుగా రావచ్చు. 1969 ఏప్రిల్ నెలలో పాలపొడి ఫ్యాక్టరీ వుత్పత్తి ఆరంభించింది. ఈ ప్రాంతంలో గత అక్టోబరు నెలతో ప్రారంభమైన అధిక పాల వుత్పత్తి కాలంలో, పాలసేకరణ బాగా వృద్ధి చెందింది. గత సంవత్సరం అధిక పాల వుత్పత్తి కాలంలో రోజుకు 45,000 లీటర్ల పాలను సేకరిస్తే, ఈ సంవత్సరం రోజూసరాసరి 78,000 లీటర్ల పాలు సేకరించడమౌతున్నది. ఇది యింకా ఎక్కువగా వుండేది కాని కొన్ని పరిమితులవల్ల ద్రవరూపంలోని పాలకు మార్కెటు వసతులు పరిమితంగా వుండడంచేత, వీలైతే విజయవాడలో రెండవ బాటిలింగ్ లైను లేకపోవడంవల్ల, కొన్ని ముఖ్యపట్టణాలకు సరఫరా చేయలేకపోవడంవల్ల పాలసేకరణ పెరుగలేదు. 1970 ఫిబ్రవరి నెలలో యంత్రాలను పూర్తిగా పనిచేసే స్థితిలో ఒప్పజెప్పడమైనది. కనుక ఈ ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం, పాల వుత్పత్తి, పదార్థాలు అనగా పాలపొడి, బేబీఫుడ్, నెయ్యి వగైరాలను పూర్తిగా పెద్దఎత్తున వుత్పత్తి చేయడం జరుగుతుంది.

(A) గుంటూరు ప్రాంతంలోని 5 శీతల కేంద్రాలకు గేయ
యంత్ర పరికరాలు కొనుగోలు, సివిల్ పనులు
ఒంగోలు శీతల కేంద్రం. ....రూ. 8.50 లక్షలు

ప్రభుత్వం (Vide G. O M. S No. 298 Food & Agri Dept. For III M. S. Dated 6-1 -1969లో) దేశీయ పరికరాలను (బాయిలర్, పైపులైనులు, కాన్ వాషర్లు, వగైరా) మొత్తం 15.00 లక్షల రూపాయలకు కొని, గుంటూరు ప్రాంతంలో కూలింగ్ సెంటర్లు స్థాపించడానికి ఇదివరకే శాంక్షను చేసింది. ఈ కేంద్రాలు అదనంగా 50,000 లీటర్ల పాలు సేకరించడంలో తోడ్పడతాయి. 1969-70 లో ఈ 6 కేంద్రాలలో పని ప్రారంభించి, దేశీయ పరికరాల కొరకు, ముందుగా కొంత అడ్వాన్సు ఇవ్వబడింది. మిగిలిన రూపాయలు 1970-71 సం.లో చెల్లించబడతాయి.

విజయవాడ డెయిరీ కొరకు బాటిల్ వాషర్, ఫిల్లర్లు కూడా కొనడానికి ఆర్డర్లు యిచ్చారు (Vide G O. M. S. No-16351 Food & Agri Dept dated 3-969) కాని అవి వచ్చే సంవత్సరంలోనే సరఫరా చేయబడతాయి. కనుక 1970-71 సం.లో డబ్బును చెల్లించవలసి వుంటుంది. చిల్లింగ్ సెంటర్ల వద్ద సివిల్ పనులు చురుకుగా సాగుతున్నాయి. అందుచేత ఈ ప్రణాళిక క్రింద వచ్చే సంవత్సరం కొరకు మొత్తం రూ. 8.50 లక్షలు కావల్సి వుంటాయి. నిజంగా యింకా ఎక్కువే కావాలి. కాని తక్కువ కేటాయించడం జరిగింది.

(B) విజయవాడ పాల పొడరు ఫ్యాక్టరీ సివిల్ మరియు
మెకానికల్ పనులు. ....రూ. 5.00 లక్షలు

విజయవాడ పాల పొడి ఫ్యాక్టరీ 1969 ఏప్రిల్ నెలలో వుత్పత్తి ప్రారంభించింది. ఇది రోజూ 75,000 లీటర్ల పాలను వినియోగిస్తున్నది. అయినా యింకా

చాలా పనులు పూర్తికావల్సి వున్నాయి. విద్యుద్దీకరణ, బొగ్గుతో మండే బాయిలర్లను. నూనెతో మండే బాయిలర్లుగా మార్చడం, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం, కాంక్రీటు పేవ్‌మెంట్లు, ఇంటర్నల్ రోడ్లు, నీటి సప్లయి, డ్రైనేజివంటి ఆమోదం పొందిన పనులు పూర్తికావలసి వున్నవి. ఈ మొత్తం పనుల పూర్తి చేయడానికి, మెయింటెన్ చేయడానికి 6 లక్షల రూపాయలు కావల్సి వున్నాయి. అయినా ఈ పద్దు క్రింద 5 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడమైనది.

(C) విజయవాడ ఫ్యాక్టరీ ఉత్పత్తి విభాగాన్ని పటిష్టం
చేయడం, విడిభాగాలు కొనుగోలు. .. రూ. 1.50 లక్షలు

విజయవాడ ఫ్యాక్టరీలో వుప వుత్పత్తుల విభాగాలు రెండే వున్నాయి. "స్కిమ్ మిల్క్ పౌడర్ విభాగం" నెయ్యి విభాగం. కానీ యిప్పుడు మార్కెట్‌లో బేబీఫుడ్, చీజ్, వెన్న, ఐస్‌క్రీమ్, హోల్‌మిల్క్ పౌడర్ వంటి పదార్థాలకు బాగా గిరాకి వుంది. పెద్ద మొత్తంలో స్కిమ్ మిల్క్ పౌడరు విక్రయించడానికి అవకాశాలు చాలా తక్కువ అయినాయి. కనుక యిప్పుడున్న యంత్ర పరికరాలలో కొంతమార్పు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఫ్యాక్టరీ ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి 1.50 లక్షల రూపాయలు ఈ పద్దు క్రింద పరికరాలు, ముఖ్యమైన విడిభాగాలు. కొనడానికి కేటాయించడమైనది.

(D) తిరువూరు, భీమవరం, నర్సారావుపేటలలో చిల్లింగ్
కేంద్రాలు. చల్లపల్లి, చిల్లకల్లులలో కూలర్లు
ఏర్పాటు చేయడానికి. ... రూ. 3.75 లక్షలు

ఎనిమిది చిల్లింగ్ సెంటర్లు స్థాపనకై "యునిసెఫ్" నుండి మనము తీసుకొన్న గిఫ్ట్ పరికరాలు గుంటూరు జిల్లాలోని 5 కేంద్రాలు స్థాపించడానికి నిర్ణయం చేయడమైనది. మిగతా మూడు సెంటర్లు కృష్ణా జిల్లా తిరువూరులోనూ, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోనూ, మరొకటి ఒంగోలు జిల్లాలోనూ ఏర్పాటు చేయడానికి తాత్కాలికంగా నిర్ణయించడమైనది. అయితే పాల ఉత్పత్తి గల అవకాశాలు, రవాణా ఖర్చులు లెక్కలోకి తీసుకోవడం కూడా జరిగింది. తిరువూరు కేంద్రం ఖమ్మం జిల్లాలోని పాల ఉత్పత్తి దారులకు కూడా ఉపయోగపడుతుంది. 1970-71 సం॥లో ఈ కేంద్రాలు స్థాపించి విజయవాడ పాల ఫ్యాక్టరీకి పాలు సరఫరా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి విజయవాడ పాల పథకం ప్రాంతంలో, పాల ఉత్పత్తికి గల అవకాశాలు విస్తృతం చేసి విజయవాడ పాల ఫ్యాక్టరీ ఉత్పత్తులు ఎక్కువ చేయడానికి చాలా అవసరం. భీమవరంలో పని ప్రారంభించడమైనది. 1970-71 సం॥లో కొన్ని దేశీయ యంత్ర పరికరాలు కొనుగోలు చేయబడి శీతల కేంద్రాల భవనాలు సాధ్యమైనంత వరకు పూర్తి చేయబడుతాయి. అంతేగాక పాల ఉత్పత్తి బాగా అవకాశాలు గల చల్లపల్లిలోనూ, జగ్గయ్యపేట సమీపములోని చిల్లకల్లులోనూ బల్క్ కూలర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడమైనది. మొదట 3.75 లక్షల రూపాయలు కేటాయించడమైనది. అదనంగా నిధులు కేటాయిస్తే ఈ కార్యక్రమం త్వరగా పూర్తి చేయవచ్చు.

(E) సివిల్, మెకానికల్ రంగంలో
సిబ్బంది .... .. రూ. 1.30 లక్షలు

మొత్తం ... రూ. 20.05 లక్షలు

II రాజమండ్రి డెయిరీ :

(a) 1969-70 సం॥లో కాగల ఖర్చు ....రూ. 4.00 లక్షలు

(b) 1970-71 సం॥లో కేటాయింపు ....రూ. 0.75 లక్షలు

(c) 1969-70 సం॥లో నిర్వహణ
పాలు ....రోజూ 1000 లీటర్లు

(d) 1970-71 సం॥ లక్ష్యాలు ....రోజూ 10,000 లీటర్లు

రాజమండ్రి డెయిరీ ఇదివరకే ప్రారంభించబడింది. కాని విద్యుద్దీకరణ, రోడ్లు, అనుబంధ భవనాలు యింకా పూర్తి కావలసి వున్నాయి. కేటాయించిన 0.75 లక్షల రూపాయలు ఈ పనులు పూర్తి చేయడానికి వినియోగింపబడుతాయి. ఈ డెయిరీకి అనుబంధముగా, పాలు సరఫరా చేయడానికి మరొక చోట పూర్తి సర్వే చేసిన తర్వాత ఒక పాల కూలింగు సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదింపబడ మైనది.

III నెల్లూరు డెయిరీ :

(a) 1969-70 సం॥లో కాగల ఖర్చు .... రూ. 0.50 లక్షలు

(b) 1970-71 కేటాయింపు .... రూ. 0.50 లక్షలు

(c) 1969-70 లో నిర్వహణలో నున్న
పాలు .... రోజూ 1,500 లీటర్లు

(d) 1970-71 లక్ష్యాలు .... రోజూ 5.000 లీటర్లు

నెల్లూరు డెయిరీ గత సంవత్సరమే పూర్తి చేయబడింది. కాని సిబ్బంది క్వార్టర్ల పని చురుకుగా కొనసాగుతున్నది. డెయిరీని నిర్వహించడానికి, క్వార్టర్లు పూర్తి చేసి కంట్రాక్టర్ల బిల్లు చెల్లించడానికి 0.50 లక్షల రూపాయలు కావల్సి వున్నాయి. వచ్చే సంవత్సరం డెయిరీ టర్నోవర్ బాగా వృద్ధిచెందుతుంది. విక్రయ కేంద్రాలు యింకా ఎక్కువ చేయడమే గాక, గూడూరు పట్టణానికి కూడా పాలు సరఫరా చేయబడతాయి.

IV విశాఖపట్నం డెయిరీ :

(a) 1969-70 సం.లో కాగల ఖర్చులు .... లేవు

(b) 1970-71 సం. కేటాయింపు .... రూ. 3.00 లక్షలు

(c) 1969-70 సం.లో నిర్వహణ.
పాలు. .... రోజూ 5,000 లీటర్లు

(d) 1970-71 సం. లక్ష్యాలు .. రోజూ 8,000 లీటర్లు

విశాఖపట్నం డెయిరీ యిదివరకే ప్రారంభించబడినా చాలినన్ని పరికరాలు లేకుండా పనిచేస్తున్నది. ఉదాహరణకు బాటిల్ వాషర్, బాటిల్ ఫిల్లర్ యంత్రాలు ఏమీలేవు. ఎక్కువపాలు నిర్వహించడానికి సరిపోయిన రిఫ్రిజిరేషన్ పరికరాలులేవు. ఇక్కడ బాయిలర్ చిన్నది కాబట్టి చాలినంతగా ఆవిరి ఉత్పత్తికావడం లేదు. ఇట్లాంటి లోపాలవల్ల డెయిరీ పని కుంటుబడుతున్నది. విశాఖపట్నంలో పాలసీసాలు అవసరం చాలావున్నా, డెయిరీ శక్తిని ఎక్కువచేయలేని స్థితిలో ఉన్నాం. వచ్చే సంవత్సర కార్యక్రమంలో అదనంగా, కంప్రెసర్లు, బాయిలర్లు, స్టోరేజి టాంకులు బాటలింగ్ యూనిట్‌లకు కొంతడబ్బు చెల్లించడం, ముఖ్యమైన సివిల్ పనులు చేయించడంద్వారా యీ డెయిరీని పటిష్టం చేయాల్సివుంది. అందుకే 3.00 లక్షల రూపాయలు కేటాయింపు ఆవసరం అయింది. నిజానికి యివికూడా సరిపోవు.

V శ్రీకాకుళంలో బల్క్ కూలింగ్ సెంటర్ స్థాపన :

(a) 1969-70 దాగల ఖర్చులు .... లేవు

(b) 1970-71 సం. కేటాయింపు.... రూ 1.00 లక్ష.

(c) 1969-70 లో నిర్వహించిన
పాలు. .... లేవు

(d) 1970-71 సం.లో లక్ష్యాలు .... రోజూ 4,000 లీటర్లు.

శ్రీకాకుళంజిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం, అక్కడి రైతులు కేవలం వ్యవసాయంద్వారానే తమ ఆర్థికస్తోమత అభివృద్ధిచేసుకోడానికి తగిన అవకాశాలులేవు. రామభద్రాపురంలో బల్క్ కూలింగ్ సెంటర్ స్థాపించడానికి కావల్సినన్ని పాలు వుత్పత్తి అవుతున్నాయి. దీనికి అదనంగా శ్రీకాకుళంజిల్లాలో మరొక కూలింగ్ సెంటర్ కూడా ఏర్పాటుచేయబడుతుంది. సన్నకారురైతుల పథకంక్రింద యీ పాడిపరిశ్రమను ఏర్పాటుచేయడానికి తగిన నిధులు లభిస్తాయని ఆశించడమైనది.

1970-71 ప్రణాళికలో 1.00 లక్ష రూపాయలను కేటాయించడం జరిగి నప్పటికీ యీ మొత్తం యంత్రపరికరాలకు, భవనాలకుకూడా సరిపోదు. అవసరపు నిధుల కేటాయింపు ఇంకా తెలియకున్నా యీ జిల్లాఅభివృద్ధికి ప్రణాళిక కార్యక్రమంలో తాత్కాలికంగా ఒక లక్ష రూపాయలు కేటాయించబడినవి.

సిబ్బంది పొడిగింపు .... రూ. 0.65 లక్షలు.

ఆంధ్రలో మొత్తం .... రూ. 25.95 లక్షలు.

## రాయలసీమ ప్రాంతం

రాయలసీమప్రాంతం అభివృద్ధికిగాను యీ పథకాలు అమలుచేయడానికి ప్రతిపాదించడమైనది.

(1) కడపజిల్లా కేంద్రస్థానంలో వున్న మైదుకూరులో ఒక కూలింగ్ సెంటర్ ఏర్పాటుచేయడం. మొదట యీ కూలింగ్ సెంటరు రోజుకు 4,000 లీటర్లు నిర్వహిస్తుంది. పాలసేకరణ అభివృద్ధిచెందుతున్న కొద్దీ, యీ కేంద్రం, పెద్ద ఆధునిక పాడిపరిశ్రమ కేంద్రంగా మార్చబడి 10,000 లీటర్ల పాలు పాశ్చరైజ్ చేయగల యంత్రాలు నెలకొల్పబడుతాయి.

(2) ప్రస్తుతం కర్నూలులో ఉన్న డెయిరీలోని యంత్రపరికరాలు చాలా పాతవి. అదిగాక యీ డెయిరీ అనారోగ్యకరమైన ప్రాంతంలో వుంది కనుక, ఈ డెయిరీని మరొక మంచిస్థలంలోకి మార్చి, దీనికి కావల్సిన పాడి పరికరాలు కొనాల్సిన అవసరం ఎంతోవుంది.

(3) మార్కెట్ వసతులు సక్రమంగా లేకపోవడంవల్ల పాడిపరిశ్రమ రంగంలో చెప్పుకోతగ్గ అభివృద్ధి జరగలేదు. కనుక ఆధునిక పద్ధతులలో పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రారంభకృషి చేయాల్సివుంటుంది. అనంతపురంలో ఒక కూలింగ్ యూనిట్ స్థాపించి, మొదట పాలసేకరణ, మరియు చల్లబరచిన పాల అమ్మకం రోజూ 4,000 లీటర్లవరకు చేయాలని ప్రతిపాదించడమైనది. అయినా పాలసేకరణ, అమ్మకంలో అభివృద్ధి కనిపించినట్లయితే యీ కేంద్రాన్ని సంపూర్ణ పాడి కేంద్రంగా అభివృద్ధి చేయడమౌతుంది.

(4) తిరుపతిలో పాలసీసాలు నిలువయుంచడానికి, ప్రజలకు అమ్మడానికి ఒక కోల్డు స్టోరేజి స్థాపించాల్సిన అవసరం ఉంది.

ఈ ఆశయాలన్నీ నెరవేర్చడానికి, 10.[illegible] లక్షల రూపాయల అంచనా వ్యయంతో పథకాలు 1970-71 సం॥లో అమలుచేయడానికి రూపొందించబడ్డాయి.

ప్రతి పథకంక్రింద కార్యక్రమాల వివరాలు యీ దిగువ సంక్షిప్తంగా రూపొందించబడ్డాయి :

I చిత్తూరు డెయిరీ :

(a) 1969-70 సం. కాగల ఖర్చులు .... రూ. 2.00 లక్షలు

(b) 1970-71 సం. కేటాయింపు .... రూ. 1.00 లక్ష.

(c) 1969-70 సం.లో నిర్వహించిన పాలు .... రోజూ 1,000 లీటర్లు

(d) 1970-71 సం.లో లక్ష్యాలు .... రోజూ 4,000 లీటర్లు

చిత్తూరులో 17.50 లక్షల రూపాయల వ్యయంతో అన్ని హంగులు గల పాడి కేంద్రం ప్రారంభించబడింది. సిబ్బంది క్వార్టర్లు, రోడ్ల పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. వచ్చే సంవత్సరం పై పనులకు గాను ఒక లక్ష రూపాయలు కావలసి వుంటుంది. తిరుపతిలో ఒక కూలింగు సెంటర్, కోల్డు స్టోరు ఏర్పాటు చేయడానికి తిరుమల-తిరుపతి దేవస్థానం బోర్డును కూడా కోరడమైనది. ప్రస్తుతం ఆరంభ దశలో వున్న ఈ డెయిరీని వచ్చే సంవత్సరం పటిష్టం చేసి, దాని వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

II మైసూరు :

(a) 1969-70 సం.లో కాగల ఖర్చులు .... రూ. 2.00 లక్షలు.

(b) 1970-71 సం. కేటాయింపు .... రూ. 2.50 లక్షలు.

(c) 1969-70 సం.లో నిర్వహించిన పాలు .... లేదు

(d) 1970-71 లక్ష్యాలు . . .... రోజూ 4,000 లీటర్లు.

11.89 లక్షల రూపాయల వ్యయంతో ఒక కూలింగు సెంటరు స్థాపించడానికి ప్రభుత్వం మంజూరు యిచ్చింది. ఈ సంవత్సరం వ్యయం 2 లక్షలకే పరిమితం చేయబడుతుంది. (బల్క్ కూలర్లు, వాహనాలు వగైరా). 1970-71 సంవత్సరంలో, ఈ కొనుగోలు బాపతు మిగిలిన చెల్లింపులు, యంత్రాల స్థాపన ; క్యానుల వంటి పాడి పరిశ్రమ వుపకరణాలు, భవనాల కార్యక్రమం, పాల సేకరణ, పాల అమ్మకం వగైరా వ్యవస్థీకరణ పనులను మొత్తం రూ. 2.50 లక్షలతో పూర్తి చేసుకోవచ్చు. నాన్ ప్లాను బడ్జెటులో పాల కొనుగోలుకు, నిర్వహణ ఖర్చులకు చాలినంత నిధులు వుంటాయి.

III కర్నూలు :

(a) 1969-70 సం.లో కాగల ఖర్చులు .... లేవు

(b) 1970-71 సం.లో కేటాయింపు ... రూ. 5.00 లక్షలు.

(c) 1969-70 సం.లో నిర్వహణ, పాలు .... లేవు

(d) 1970-71 లక్ష్యాలు .... .... లేవు

రోజుకు 10,000 లీటర్ల శక్తిగల మధ్యతరహా పాడి కేంద్రం స్థాపించడానికి ప్రతిపాదించడమైనది. 1970-71 లో ప్రణాళికా కార్యక్రమం క్రింద, పాశ్చరైజర్ పాడి ఉపకరణాలు, వాహనాలు, భవనాలు చేర్చబడ్డాయి. మొట్టమొదట యంత్ర పరికరాల కొరకు ఆర్డర్లు చేయబడి 1970-71 సం లో వాటి సగం ఖరీదు చెల్లించబడుతుంది. భవనాలు పూర్తికావడంతో యంత్ర పరికరాలు స్థాపించబడుతాయి. పరికాల కొరకు 2.50 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. సివిల్ పనులు, డెయిరీ భవనాలు, బాయిలర్ గృహం, సిబ్బంది క్వార్టర్లు వగైరాల కొరకు రూ. 2.50 లక్షలు కేటాయించబడ్డాయి.

IV అనంతపురం :

(a) 1969-70 సం.లో కాగల ఖర్చులు .... లేవు

(b) 1970-71 కేటాయింపు .... .... రూ. 1.61 లక్షలు.

(c) 1969-70 సం.లో నిర్వహణ .... లేదు

(d) 1970-71 లక్ష్యాలు .... .... రోజూ 4,000 లీటర్లు.

మొదట బల్క్ కూలర్ కొనుగోలు చేయడమౌతుంది. 1971 మార్చినాటికి భవనాలు పూర్తి అయినట్లయితే, యంత్రాలు కూడా నెలకొల్పబడతాయి. పాడి పరికరాల కొఱకు రూ. 0.61 లక్షలు కేటాయించగా, సివిల్ భవనాల కొఱకు రూ. 1.00 లక్ష కేటాయించడమైనది.

రాయలసీమ మొత్తంలో ... రూ. 10.33 లక్షలు.

V కేంద్ర సహాయ పథకాలు : .... రూ. 00.02 లక్ష.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీలో రెండు పరిశోధనా పథకాలు ఏర్పాటు చేయడానికి ఒప్పుకొన్నది.

(i) అదనంగా/స్టాండర్డ్ తక్కువగా వున్న పాల వినియోగం .... రూ. 0.001 లక్ష.

(ii) పాల శీతలీకరణ, రవాణాకొఱకు ఆల్-ఇండియా కో-ఆర్డినేట్ ప్రాజెక్టు .... రూ. 0.001 లక్ష.

ఈ పథకాలు పూర్తి చేయడానికి యింకా కొంతకాలం పడుతుంది. భారత ప్రభుత్వం ఈ పథకపు మొత్తం ఖర్చులు భరిస్తుంది. ప్రణాళిక మొత్తం కార్యక్రమంలో ప్రతి పథకం క్రింద తాత్కాలికంగా రూ. 100 కేటాయించబడ్డాయి.

— మొత్తం రూ. 0.002 లక్షలు.

1970-71 సం. బడ్జెటులో నాన్ ప్లాన్ కార్యక్రమాల క్రింద అన్ని డెయిరీల నిర్వహణ ఖర్చులు, పాల సేకరణ. పాల కొనుగోలు వగైరాల నిమిత్తం 5.60 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లోని 21 జిల్లాలలోను 1970 జూన్ నాటికి అన్ని పాల ప్రాజెక్టులు, చిల్లింగు కేంద్రాలు, కూలింగు కేంద్రాలు, బల్క్ కూలర్ల కార్యక్రమాలు అమలులోనికి వచ్చి పాల సేకరణ, పాల పంపిణీ పనులు ముమ్మరంగా జరుగగలవని తెలుపడానికి నేను చాలా గర్వపడుతున్నాను.

## హైదరాబాద్, విజయవాడ సమీకృత పాల ప్రాజెక్టు మొత్తం మరియు ఖర్చుల వివరాల పట్టిక

హైదరాబాదు-విజయవాడ

రూపాయలు లక్షలలో

| | ఆంధ్ర | తెలంగాణా | మొత్తం |
|---|---|---|---|
| 1. హైదరాబాదు-విజయవాడ సమీకృత పాల ప్రాజెక్టు విలువ అంచనా. | 260.95 | 174.15 | 435.10 |
| 2. మార్చి 1970 వరకు కాగల ఖర్చు వివరములు. | 201.73 | 141.95 | 343.68 |

## అనుబంధము-I

### 1–10–69 నుండి 31–3–70 అధిక పాల వుత్పత్తి కాలంలో గేదెపాల కొనుగోలు ధర

| | ఒక లీటరు ధర పైసలలో | |
|---|---|---|
| వెన్న శాతము | విజయవాడ ప్రాంతము : | హైద్రాబాదు ప్రాంతము : |
| 50 నుండి 5.2 | | |
| 5.9 | 58 | 65 |
| 5.2 | 62 | 69 |
| 5.3 నుండి 5.5 | | |
| 5.3 | 68 | 75 |
| 5.4 | 70 | 77 |
| 5.5 | 72 | 79 |
| 5.6 నుండి 5.8 | | |
| 5.6 | 70 | 83 |
| 5.7 | 78 | 85 |
| 5.8 | 80 | 87 |
| 5.9 నుండి 6.1 | | |
| 5.9 | 82 | 89 |
| 6.0 | 84 | 91 |
| 6.1 | 86 | 93 |
| 6.2 నుండి 6.4 | | |
| 6.2 | 88 | 95 |
| 6.3 | 90 | 97 |
| 6.4 | 92 | 99 |
| 6.5 నుండి 6.7 | | |
| 6.5 | 94 | 101 |
| 6.6 | 96 | 103 |
| 6.7 | 98 | 105 |
| 6.8 నుండి 7.0 | | |
| 6.8 | 100 | 107 |
| 6.9 | 102 | 109 |
| 7.0 | 104 | 101 |

| వెన్న శాతము | ఒక లీటరు ధర పైసలలో | |
|---|---|---|
| | విజయవాడ ప్రాంతము | హైదరాబాదు ప్రాంతము |
| 7.1 నుండి 7.3 | | |
| 7.1 | 106 | 113 |
| 7.2 | 108 | 115 |
| 7.3 | 110 | 117 |
| 7.4 నుండి 7.6 | | |
| 7.4 | 112 | 119 |
| 7.5 | 114 | 121 |
| 7.6 | 116 | 123 |
| 7.7 నుండి 7.9 | | |
| 7.7 | 118 | 125 |
| 7.8 | 120 | 127 |
| 7.9 | 122 | 129 |

పాలలో 8 శాతంకన్న మించి వెన్న వున్నట్టయితే ప్రతి 0.1 శాతమునకు ఒక పైసా చొప్పున, విజయవాడ మరియు హైద్రాబాదు ప్రాంతములో అధికంగా యిస్తారు.

నోటు :—(1) గేదె పాలలో ఎస్. ఎన్. ఎఫ్. పరిమాణము 9 శాతమునకు తక్కువగా యుండరాదు.

(2) ప్రాజెక్టు సిబ్బంది వున్నచోట కాంపోజిట్ శాంప్లింగ్‌ను తప్పనిసరిగా చేయడానికి వత్తిడి చేయవలెను.

(3) పైన వుదహరించిన విజయవాడ ప్రాంత ధరలు నెల్లూరు, వరంగల్లు, అనకాపల్లి, విజయనగరం ప్రాంతాలకు వర్తించును. విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతాలకు హైద్రాబాదు ధరలు వర్తించును.

(4) పైన వుదహరించిన విజయవాడ ప్రాంతపు ధరలను, ప్రతి 0.1 వెన్న శాతమునకు 4 పైసలు తగ్గించి రాజమండ్రి, చిత్తూరు ప్రాంతములకు వర్తింప చేయవలెను.

(5) 1–2–1970 నుండి హైదరాబాదు ప్రాంతములో 5.0 నుండి 5.4 వెన్న శాతము, విజయవాడ ప్రాంతములో 5.0 నుండి 5.9 వెన్న శాతముగల పాలకు లీటరు ఒక్కింటికి 50 పైసలు యివ్వబడు చున్నది. విజయవాడ ప్రాంతములో 1–2–70 నుండి 6.0 ఆ పైన వెన్న శాతముగల ప్రతి 0.1 వెన్న శాతమునకు 2 పైసలు చొప్పున అధికముగా యివ్వబడుచున్నది.

(6) 16-2-1970 నుండి రాజమండ్రి ప్రాంతములో కూడ 5.0 నుండి 5.9 వెన్న శాతముగల పాలకు లీటరు ఒక్కింటికి 50 పైసలు చొప్పున యివ్వబడుచున్నది. 6.0 ఆ పైన వెన్న శాతముగల పాలకు ప్రతి 0.1 వెన్న శాతమునకు, 1-2-1970 నుండి విజయవాడ ప్రాంతములో అమలులో వున్న ధరలకు ప్రతి 0.1 వెన్న శాతమునకు ¼ పైసలు తగ్గించి యివ్వబడుచున్నది.

## అనుబంధము-II

1-10-1969 నుండి 31-3-1970 అంటె అధికపాలు వుత్పత్తి కాలంలో ఆవుపాల కొనుగోలు ధర

| | ఒక లీటరు ధర పైసలలో | |
|---|---|---|
| వెన్న శాతము | విజయవాడ ప్రాంతము | హైదరాబాదు ప్రాంతము |
| 3.0 నుండి 3.4 | | |
| 3.0 | 57 | 64 |
| 13. | 59 | 66 |
| 3.2 | 61 | 68 |
| 3.3 | 63 | 70 |
| 3.4 | 65 | 72 |
| 3.5 నుండి 3.9 | | |
| 3.5 | 71 | 78 |
| 3.6 | 75 | 82 |
| 3.7 | 79 | 86 |
| 3.8 | 83 | 90 |
| 3.9 | 85 | 92 |
| 4.0 మరియు అంతకన్నా పైగా | 90 | 97 |

నోటు :—ఆవుపాల యొక్క ఎస్. ఎన్. ఎఫ్. 8.5 శాతమునకు తక్కువగా యుండరాదు.

# అనుబంధము-III

## పాల అమ్మకపు ధర

| | | | |
|---|---|---|---|
| హైదరాబాదు : | | | |
| | హోల్ మిల్క్- వెన్న శాతము 6 | 1.40 | లీటరు ఒక్కంటికి |
| | స్టాండర్డ్ మిల్క్- వెన్న శాతము 5 | 1.26 | ,, |
| | టోన్డు మిల్క్- | 1,00 | |
| విజయవాడ : | | | |
| ఏలూరు<br>గుడివాడ<br>గుంటూరు<br>మచిలీపట్నం | స్టాండర్డ్ మిల్క్- 5% వెన్న (Bottled) సీసాలో | 1.10 | ,, |
| | విడిపాలు | 1.00 | |
| | టోన్డు మిల్క్- (సీసాలో) | 1 00 | ,, |
| నెల్లూరు : | | | |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (విడిపాలు) | 1.10 | ,, |
| | టోన్డు మిల్క్- | 1.10 | ,, |
| విశాఖపట్నం : | | | |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (సీసాలో) | 1.30 | ,, |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (విడిపాలు) | 1.25 | ,, |
| | టోన్డు మిల్క్- (సీసాలో) | 1.04 | ,, |
| | టోన్డు మిల్క్- (విడిగా) | 1.00 | ,, |
| వరంగల్లు : | | | |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (విడిపాలు) | 1.20 | ,, |
| | టోన్డు మిల్క్- (విడిపాలు) | 1.00 | ,, |
| రాజమండ్రి : | | | |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (విడిపాలు) | 1.00 | ,, |
| చిత్తూరు : | | | |
| | స్టాండర్డు మిల్క్- 5% వెన్న (విడిపాలు) | 1.00 | ,, |

## అనుబంధము-IV

విజయవాడ మరియు హైద్రాబాదు ప్రాంతములలో పాల సేకరణ మరియు అమ్మకము (లక్ష లీటర్ల లో)

| సంవత్సరము | హైద్రాబాదు ప్రాంతము | | విజయవాడ ప్రాంతము | | |
|---|---|---|---|---|---|
| | పాలసేకరణ | అమ్మకము | పాలసేకరణ | హైద్రాబాదుకు రవాణా చేసిన పాలు | అమ్మకం |
| 1962_62 | 18.45 | 19.00 | | | |
| 1963_63 | 19.73 | 20.70 | | | |
| 1964_64 | 21.47 | 20.29 | | | |
| 1965_65 | 19.70 | 23 79 | 1.38(f) | 1 25 | 0.10 |
| 1966_66 | 21.09 | 40.35 | 46.44 | 28.11 | 14.43 |
| 1967_67 | 23.09 | 60.81 | 59.96 | 33.89 | 23 81 |
| 1968_68 | 37.07 | 114.06 | 90.43 | 58 32 | 29.17 |
| 1969_69 | 60.84 | 156.59 | 126.49 | 79.22 | 79.05 |
| 1970_70 * | 55.79 | 118.31 | 118.31 | 41.42 | 63.18 |

(f) 48 రోజుల కొఱకు.

* హైద్రాబాదు ప్రాంతములో చూపెట్టబడి పాల సేకరణ మరియు అమ్మకపు అంకెలు, సరితూగవు. ఎందుకనగా యిందులో టోన్డు మిల్క్ మరియు స్టాండర్డైజ్డ్ మిల్క్ అమ్మకము, విజయవాడ నుండి రవాణా చేసిన పాలు కూడా యిందులో కలుపబడినవి.

1969_70 సం॥లో పాల సేకరణ మరియు అమ్మకము డిసెంబర్ 1969 వరకు చూపెట్టబడినవి.

# అనుబంధం

*సభాపతి మహాశయా!*

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, 1963, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టం ద్వారా ఏర్పాటయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వ్యవసాయ శాస్త్రంలో విద్యా సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయానికి, వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి పరిశోధన, క్షేత్ర, విస్తరణ, కార్యక్రమాలను పెంపొందించడం మున్నగునవి ఈ విశ్వవిద్యాలయం ఆశయాలు. ఇది అమెరికను ల్యాండు గ్రాంటు విశ్వవిద్యాలయాల పద్ధతిని పోలివున్నది. దీని ప్రకారం బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు ఏకీకృతమైన పద్ధతి ప్రకారం జరుగుతాయి. ఈ పద్ధతి అమెరికాలో వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ దోహదం చేసింది. ఈనాడు మనదేశంలో ఆహార సరఫరాల కొరత దాదాపు విడువకుండా వుంటున్నది. అనావృష్టి పరిస్థితులు కరువులు దేశంలో ఏదో ఒకచోట అప్పుడప్పుడు సంభవిస్తూనే వున్నాయి. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ, పశువైద్యం, గృహవిజ్ఞానశాస్త్రం మున్నగువాటితో సంబంధం గల శిక్షణాలయాలు సంస్థలు తమవిద్యార్థులకు కేవలం విద్యా సంబంధమైన విషయాలను బోధించడమే కాకుండా, రైతులకు, తమ ఉత్పత్తిని ఇనుమడింప జేసుకోవడానికి మేలు జాతి పశువులను పెంచడానికి, పుష్టికల ఆహార ప్రమాణాలను పెంపొందజేయడానికి తగిన ఆచరణ పూర్వకమైన సమాచారాన్ని అందచేయాలి. ఈ ఆశయంతో మన రాష్ట్రమందు ఏర్పాటయినా ఆంధ్రప్రదేశ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను సమర్థవంతమైన రీతిలో ఏకీకృతం చేయడానికి రక్షిస్తున్నది. దీనివల్ల ఇందలి శాఖలన్నీ విద్యార్థులకు, పరిశోధన కార్యకర్తలకు, రైతులకు మరింత అర్థవంతమైనవిగాను, ప్రయోజనకరమైనవిగాను రూపొందగలవు.

## బోధన

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయం, పశువైద్యం, గృహవిజ్ఞానశాస్త్రం అనే మూడు అధ్యయన శాఖలు ఉన్నాయి.

ఈ విశ్వవిద్యాలయంలో ఇప్పుడు ఈ దిగువ పేర్కొన్న కోర్సులు నడుపబడుతున్నాయి.

| | | |
|---|---|---|
| వ్యవసాయశాస్త్రం | .... | (1) బి. యస్. సి. (వ్యవసాయం) కోర్సులు |
| | | (2) ఎం. యస్. సి. (వ్యవసాయం) కోర్సులు |
| పశువైద్యశాస్త్రం | .... | (1) బి. వి. యస్. సి. |
| | | (2) ఎం. ఎస్. సి. (పశువైద్యశాస్త్రం) |
| గృహ విజ్ఞానశాస్త్రం | .... | (1) బి. ఎస్. సి. (గృహవిజ్ఞానశాస్త్రం) |
| | | (2) యమ్. యస్. సి. (గృహవిజ్ఞానశాస్త్రం) |

## అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రస్తుతం దిగువ పేర్కొన్నవిధంగా అభ్యర్థులను చేర్చుకోవడానికి అవకాశాలు ఉన్నాయి.

(I) వ్యవసాయశాస్త్ర అధ్యయనం [బి. యస్. సి. (వ్యవసాయం) ]:

| | | |
|---|---|---|
| (అ) వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగరు | .... .... | 160 |
| (ఆ) వ్యవసాయ కళాశాల, బాపట్ల | .... .... | 160 |
| (ఇ) శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి | .... .... | 80 |

(II) పశువైద్యశాస్త్ర అధ్యయనం (బి. వి. యస్. సి.) :

| | | |
|---|---|---|
| (అ) పశువైద్య కళాశాల, హైదరాబాదు | .... .... | 50 |
| (ఆ) పశు వైద్యకళాశాల, తిరుపతి | .... ... | 70 |

(III) గృహవిజ్ఞానశాస్త్ర అధ్యయనం [బి. యస్. సి. (గృహవిజ్ఞానశాస్త్రం) ]

| | | |
|---|---|---|
| గృహ విజ్ఞాన కళాశాల, హైదరాబాదు | .... .. | 80 |

## పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు

1968–69 విద్యా సంవత్సరమునుండి గృహ విజ్ఞానశాస్త్రంలో ఎం. ఎస్ సి. డిగ్రీకోర్సును ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా ఆహారపదార్థాలు, పోషకాహార పాఠ్యాంశాలలో ఎం. ఎస్. సి. డిగ్రీ పొందవచ్చు.

1968—69 నుండి బాపట్లలోని వ్యవసాయ కళాశాల, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో, వ్యవసాయ అధ్యయనంలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు ప్రవేశపెట్టబడినవి. ఇక్కడ వ్యవసాయం, వృక్షశాస్త్రం, ఉద్యానశాస్త్రం పాఠ్యాంశాలు బోధించడం జరుగుతుంది.

పశు వైద్యశాస్త్రంలో 1968–69 నుండి మరో నాలుగు పాఠ్యాంశాలతో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులు ప్రవేశపెట్టబడినాయి.

ఈ మూడు శాఖలయందలి పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో చేర్చుకోబడుతున్న విద్యార్థుల సంఖ్య వివరాలు దిగువ పేర్కొన్నవిధంగా ఉంది :

వ్యవసాయశాస్త్ర అధ్యయనం [ఎం. యస్. సి. (వ్యవసాయం) ]:

| | | |
|---|---|---|
| 1. వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ | .... ... | 87 |
| 2. వ్యవసాయ కళాశాల, బాపట్ల | .... .... | 8 |
| 3. శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి .... | .... | 5 |

పశువైద్యశాస్త్ర అధ్యయనం [ఎం. యస్. సి. (పశువైద్యం) ]:

| | | |
|---|---|---|
| 1. పశువైద్యకళాశాల, హైదరాబాదు | .... .... | 25 |
| 2. పశు వైద్యకళాశాల, తిరుపతి | .... .... | 25 |

గృహ విజ్ఞానశాస్త్ర అధ్యయనం ఎం. ఎస్. సి. (గృహవిజ్ఞానం) :

గృహ విజ్ఞానశాస్త్ర కళాశాల, హైదరాబాదు .... ... 8

అన్ని కాంపస్‌లలోనూ, పుస్తకాలు పత్రికల రూపంలో గ్రంధాలయ సౌకర్యాలు ఎక్కువగా కల్పించడంద్వారాను, ఫర్నీచరు, పిట్టింగ్స్, పరికరాలు మొదలైన సాధనాల సదుపాయాలను పెంచడంద్వారానూ, కళాశాలలన్నింటిలో, అండర్ గ్రాడ్యుయేటు, పోస్టు గ్రాడ్యుయేటు కార్యక్రమాలు పటిష్టం చేయడం జరిగింది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థనుండి, అవసరమైన ఆర్థిక సహాయాన్ని బట్టి బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో రసాయనశాస్త్రం, ప్లాంట్ పథాలజీలలోనూ, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో, అగ్రానమీ, ఎంటమాలజీ, పాఠ్యాంశాలలో ఎం. ఎస్. సి. (వ్యవసాయం) ప్రారంభించడానికి, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్లాంట్ పథాలజి, ఎక్స్‌టెన్‌షన్, ఆంటమాలజీలలో పి. హెచ్. డి. కోర్సులను తెరవడానికి నిశ్చయించడమైనది.

ఈ విశ్వవిద్యాలయంలో, పరిశోధనా కార్యకలాపాలు వ్యవసాయరంగంలో ఎక్కువగా కొనసాగుతున్నాయి. జంతుశాస్త్ర రంగంలో పరిశోధనా కార్యకలాపాలు పెంపొందుతున్నాయి. గృహవిజ్ఞాన శాస్త్రాలలోకూడా పరిశోధనా కార్యకలాపాలను అభివృద్ధిపరచడం జరుగుతోంది.

## పరిశోధన

ఇదివరలో వలెనే 1968–69 లో కూడా క్షేత్ర సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనడంపట్ల వంగడాలను రూపొందించడంపట్ల, ఆయా భూములకు అనువైన సేద్య విధానాలను అభివృద్ధి పరచడంపట్ల, వంగడాలను రూపొందించడంపట్ల అత్యధిక శ్రద్ధ చూపడం జరిగింది, వంగడాలను రూపొందించే విషయంలో, ఇదివరకు సాధించిన ఫలితాలను, నిలద్రొక్కుకునేటట్లు చేయడానికి చాల శ్రద్ధ వహించబడింది. ముఖ్యంగా నాణ్యత అభివృద్ధి, తెగుళ్ళ, రోగాల నిరోధన విషయాలలో ఇతోధికంగా ఫలితాలు వుండగలవన్న విషయాన్ని గ్రహించి ఇప్పటివరకూ 'సర్వీసు' కార్య కలాపాలు నిర్వహించిన అగ్రానమీ సాయిల్స్, అంటమాలజీ, ప్లాంట్ పథాలజీ మొదలైన సెక్షన్లు, ఇప్పుడు స్వతంత్రంగా పనిచేయడం ప్రారంభించాయి.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లా ప్రాంతాలలో నాటడానికి 105 రోజులలో ఎదిగే వరి వంగడం చాలా అనువైనదిగా కనుగొనబడింది. ఆగస్టు మాసాంతంకానీ లేక, సెప్టెంబరు నెలారంభంకానీ, నాట్లు వేయడానికి అనువైన కాలం. అనకాపల్లి, రాజోలులలో, జరిగిన ప్రయోగాలవల్ల తక్కువ వ్యవధిలో ఎదిగే వరి వంగడాలు, సంప్రదాయకమైన ఎక్కువ వ్యవధి వంగడాలు, (Photo period sensetive) కంటె ఎక్కువ దిగుబడి నిస్తాయని తేలింది. (Day neutral) డే న్యూట్రల్ వంగడాలలో ఆలస్యంగా నాట్లు వేయడంవల్ల, తగ్గే దిగుబడి పరిమాణంకూడా చాలా తక్కువే.

కోస్తా ఆంధ్రలో మొదటి పంటకు, అనువైన వరి వంగడాలను, కనుగొనే సమస్య దాదాపు పరిష్కారమైంది. I. R. 5, 114–3–1 E. B. S. 873 వంటి

గుర్తింపబడిన వంగడాలు విస్తృత ప్రాతిపదికపైన పరీక్ష జరపడానికి సిద్ధంగా ఉన్నాయి.

గాల్ ప్లయి వరిపైరుకు వచ్చే ప్రమాదకరమైన తెగులు, అధిక దిగుబడినిచ్చే శక్తినీ రోగ నిరోధక శక్తినీ కల్గిన రకాలు, (ఐ. ఆర్–8 × హెచ్. ఆర్–35 × ఈశ్వరకొర) కనుగొనబడడం చాలా సంతోషించదగ్గ విషయం. ఇవి నాణ్యమైన గింజలనిస్తాయి.

వాతావరణం ఆధారంగా, ముఖ్యంగా వర్షపాతం ఆధారంగా, కొద్దిగా నీటి పారుదల జరిగే పరిస్థితులలోనూ, వర్షాధార (మెట్ట) పరిస్థితులలోను, వరి ఉత్పత్తిని గురించి, చక్కగా అవగాహన చేసుకోవడం యిప్పుడు సాధ్యమైంది. (Dwar Indicas) పొట్టి రకాలయొక్క వేళ్ళ తక్కువ నిష్పత్తి (lower shoot root ratio) వల్ల వర్షాభావ స్థితిని ఎక్కువగా తట్టుకొనగలుగుతాయి. నిజంగా యిది చాలా ఆసక్తిని కలిగించే విషయం. నాగార్జునసాగర్ ప్రాంతంలో తక్కువగా నీటిపారుదల జరిగే పరిస్థితులలో సేద్యం చేయడానికి అనువైన వరి వంగడాలను, కనుగొనడానికి, జరిగిన పరీక్షలలో హెచ్. ఆర్–19 × టి. ఎన్ కు–1 కు సంబంధించిన, అనేక రకాలు స్థానిక మెట్ట సన్నకంటె చాలా మెరుగైనవని వెల్లడైంది. కొన్ని మంచి రకాలవల్ల ఒక హెక్టారుకు సుమారు 6.5 టన్నుల దిగుబడి జరిగింది. మెట్టసన్నం వల్ల హెక్టారుకు 3.0 టన్నుల దిగుబడి జరుగుతుంది.

వివిధ ప్రత్తి రకాలు ఆయాప్రాంతాలలో మాత్రమే పండించబడుతున్న పరిస్థితిని మార్చడానికి 1966–67 సం. లో ఆరంభించిన చర్యలు ఫలితాల నివ్వడం ప్రారంభించాయి. కోస్తా జిల్లాలలో వరి మళ్ళలో పండించబడే 'క్రిష్ణా రకం' ప్రత్తి రాయలసీమలో వేయడానికికూడా అనువైనదని కనుగొనబడింది. గుంటూరు జిల్లా అమరావతిలో రూపొందించబడిన ఎ–179 రకం ప్రత్తి విస్తృతమైన వ్యవసాయిక ప్రాతిపదికను కలిగి, కాస్మాపాలిటన్ ప్రత్తి రకంగా పనిచేస్తుంది.

మొక్కజొన్న, జొన్న, చిరుధాన్యం విషయంలో నాణ్యతను, మాంసకృత్తులను పెంచడానికి కృషి జరుగుతున్నది.

తక్కువగానూ, అనిశ్చితంగానూ వర్షం కురిసే ప్రాంతాలలో పయిర్ల ఉత్పత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించడమౌతున్నది. నల్ల భూములలో పండించే రాబీ పయిర్ల కొరకు విధానాలను రూపొందించడం జరిగింది. వాటిని నంద్యాల, బళ్ళారి ప్రాంతంలో వ్యవసాయదార్ల, క్షేత్రాలలో పరిమితమైన రీతిలో పరీక్షిస్తున్నారు.

ఎన్ + పీ + కే ఎరువులను నిరంతరాయంగా ఉపయోగించడంవల్ల ఉత్పన్నమైన దీర్ఘకాల సమస్యను పరిశీలించిన ఫలితంగా, కర్నూలు, కడప, నెల్లూరు, కరీంనగర్ జిల్లాలలో, తుత్తునాగం కొరతనుగురించి వెల్లడి అయింది. ఈ పరిశీలన 1966–67 సం.లో ప్రారంభించబడింది. ఈ ప్రాంతాలలో పంట దిగుబడి సాధారణంగా 40 శాతం పెరిగింది. నంద్యాలలో తుత్తునాగంమీద ఖర్చుచేసే ప్రతి రూపాయకీ పది రూపాయలవరకు ప్రతిఫలం లభించగలదని అంచనా. ఇక్కడ పరిశీలనకు సంబంధించిన వివరాలు ఎక్కువగా లభిస్తున్నాయి. ఈ ప్రాంతంలో వరి, గోధుమ విషయంలోనేగాక వర్షాధార పైరుగా వేసే జొన్న, సజ్జ విషయంలోకూడా

తుత్తునాగపు అధిక ప్రాముఖ్యం గుర్తించబడింది. ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయం జరిపిన కృషిని గుర్తించి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస తుత్తునాగం విషయంలో పరిశీలనను అధికంచేసే నిమిత్తం అడ్ హాక్ ప్రాజెక్టును మంజూరు చేసింది.

పైర్లకు వచ్చే రోగాలను తెగుళ్ళను అరికట్టడానికై మరింత శక్తివంతమైన విధానాల కొరకు అన్వేషణ సాగుతున్నది. మిరపకాయలను తొలచే పురుగును, వరికాడను తొలిచే పురుగును, జొన్న మొక్కలకు పట్టే పురుగును, చెఱకు మొక్కలకు పట్టే పురుగును, నిర్మూలించడానికి గామా, క్రిందటి సంవత్సరం ప్రయోగాత్మకంగా వాడిన మందుల సాటవాన్ని ఈ ఏడాది ధృవపరచడం జరిగింది.

పూరిడేన్ అనే ప్రయోగాత్మకమైన క్రిమి సంహారక మందును విత్తనాలతో కలుపడంవల్ల తక్కువ ఖర్చుతో 'షోర్స్టుషూట్ పై' తెగులును సమర్థవంతంగా అరికట్ట వచ్చుననీ తేలింది. కొబ్బరికాయమీది నల్లతలగల గొంగళిపురుగు మీదఉండే Beetle ను లాబొరేటరీలో మొట్టమొదటిసారిగా పెంచడం జరిగింది.

ప్రీవ్యూసా దశలో ఎర్ర బొచ్చుగల గొంగళిపురుగు మీద 0.3% మెటాసిడ్ బాగా పని చేస్తుంది.

గోధుమలో వచ్చే (Alternenial leaf blight) ఆల్టర్ నేరియాలీవ్ బ్లైట్ మీద ఎలాంటి పంగిసైడ్సు కూడా పని చేయలేదు. స్క్రీనింగ్ పరీక్షలో (Alternaria) ఆల్టర్ నేరియాకు తట్టుకోగల కొన్ని రకాల కనుగొనబడ్డాయి. (Benlate) బెన్‌లేటు అనే ప్రయోగాత్మకమైన ఫంగిసైడ్ బటానీలు, చిక్కుడు బెండ, టమాటాల మీద పట్టే పౌడర్ మిల్‌డ్యూ మీద బాగా పని చేస్తుంది.

పరిశోధనా కేంద్రాంలో కనిపెట్టిన విషయాలు వాటిని రైతులు అవలంభించే సమయాల మధ్యకాలాన్ని తగ్గించి వేయాల్సిన అవసరం గుర్తించబడింది. ఆచరణ యోగ్యమైన పరిశోధనలు జరుపబడుతున్నాయి.

(1) ముఖ్యంగా పాస్ఫరస్, పొటాసియం, జింక్‌కు సంబంధించిన భూసారం గురించి —

(2) ఫోరు ఫౌండేషన్, కాన్సాస్ రాష్ట్ర విశ్వవిద్యాలయం USAID మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ వారితో కల్సి Seed-cum-fertilizer drill యొక్క ఉపయోగాల మీద పరిశోధనలు జరుపబడుతున్నాయి. విస్తరణ సిబ్బంది రైతుల మీద కూడా ఈ పరిశోధనల ప్రభావం అప్పుడే కనిపిస్తున్నది.

పశ్చిమ గోదావరిలోని భూసార పరిశీలనా ప్రాజెక్టు (Soil Fertility Evaluation Project) ముందంజ వేస్తున్నది. పాస్ఫరస్ లోపంగల భూములు అప్పుడే గుర్తించబడ్డాయి. భూమిలో దేశీయ పొటాసియం చాలినంత ఉన్నట్లు తేలింది. కాని కొన్ని అసంగతమైన వివరాల పట్టిక, సాంద్ర వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు ప్రాంతాలలో దిగుబడిని పరిమితం చేస్తున్న 'ట్రేస్ ఎలిమెంట్స్' సంబంధించిన విషయాలమీద

పరిశోధనలను చేయడానికి యూనివర్శిటీని పురికొలిపింది. అట్లాగె నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో భూసార పరిశీలన ప్రాజెక్టు తీసుకోబడింది. భూసార పరిశీలనమీద యూనివర్శిటి ఏర్పాటు చేసిన సదస్సులో తమిళనాడు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ నుండి సాంద్ర వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నది. భూసార పరిశీలన యొక్క ఆవశ్యకత విషయంలో సదస్సు విజయం పొందింది.

కొంతకాలం నుండి వేరుశెనగ పంట దిగుబడి తగ్గిపోతున్నదని రైతులు తెలియ జేయడంవల్ల యూనివర్సిటీ నిపుణులు, ఈ సమస్య కేవలం క్రిముల సమస్యనా, లేక భూసారం తగ్గిపోవడంవల్లనా, లేక వాతావరణానికి సరిపడని విత్తనాల రకాలు ఉపయోగించడమా, అనే విషయాలను నిర్ణయించడానికి పరిశీలనలు జరుపుతున్నారు.

నిజామాబాదు చెఱకు పంటలో వేర్లు భూమిలోకి లోతుగా చొచ్చుకొనిపోకుండా పరిమితం కావడంవల్ల, వర్షాభావస్థితికి గురికావడం అది ( wilt) విల్టు రోగానికి దారి తీయడం వంటి విషయాలు కనుగొనడం జరిగింది.

నీటిపారుదల పద్ధతులు, పైర్ల పద్ధతులు పరిశీలిస్తూ, నీటి వినియోగాన్ని ఎక్కువ సమర్థవంతం చేయడానికిగానూ, నీటి వినియోగ లాబొరేటరీ స్థాపించ బడింది.

## విస్తరణ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సేవా కార్యక్రమం 1967 సంవత్సరంలో హైదరాబాదు జిల్లాలోని 8 బ్లాకులలో అమలు చేయబడింది. చిత్తూరు జిల్లాలో కూడా విస్తరణ విద్యా కార్యక్రమం ఒకే బ్లా లో పరిమితమైన విస్తృతిలో ప్రారంభించబడింది.

1969–70 సం. లో చిత్తూరు జిల్లాలో విస్తరణ సేవా కార్యక్రమాలు మరొక నాలుగు బ్లాకులకు విస్తృతం చేయబడ్డాయి. ఎన్నిక చేసుకొన్న గ్రామాలలో విస్తరణ విద్యా కార్యకలాపాలు చురు గా కొనసాగించడానికి అదనంగా సిబ్బందిని నియమించడ మైనది. ఇదిగాక 1969-70 సం. లో గుంటూరు జిల్లా ఒక బ్లాకులో విస్తరణ విద్యా కార్యక్రమాలు ఆరంభించడానికి రూపొందించిన పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది.

రాజేంద్రనగర్, తిరుపతి, బాపట్లలోని వ్యవసాయం, పశువైద్య కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ల , పోస్టు గ్రాడ్యుయేట్లకు క్షేత్ర అధ్యాయనంలో ప్రాక్టికల్ ట్రేయినింగ్ ఇవ్వడమే గాకుండా, వాటి విస్తరణ విభాగాలు కూడా. ఎన్నికచేసిన కొన్ని గ్రామాలలో విస్తరణ విద్యా కార్యకలాపాలు సాగిస్తున్నాయి అవి జాతీయ ప్రదర్శన క్షేత్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నాయి. రాజేంద్రనగర్‌లోని విస్తరణ

విద్యా శాఖ ఉపాధ్యాయులకు, రైతుల కొడుకులకు స్వల్ప వ్యవధి కోర్సులో శిక్షణ నిచ్చింది. సంచార పశువైద్యశాల పశువులకు టీకాలు వేయడం, చికిత్స చేయడం, విత్తు కొట్టడం, కోళ్ళకు చికిత్స చేయడం, టీకాలు వేయడం వంటి పశు సంరక్షణ కార్యక్రమాలు చూస్తున్నది. హైదరాబాదు జిల్లాలోని గొర్రెల పెంపకం దారులకు నాణ్యమైన మాంసం, ఉన్ని అభివృద్ధి నిమిత్తం, మేలురకపు పద్ధతులలో గొర్రెలను పెంచడం గురించి స్వల్పకాల శిక్షణ యివ్వడం జరిగింది.

రాజేంద్రనగర్‌లోని విస్తరణ విద్యా సంస్థ రెండు వారాల వ్యవధి గల రెండు చిన్న కోర్సులలో వ్యవసాయం, పశు వైద్యం, గృహ విజ్ఞాన శాస్త్ర కళాశాలల బోధనా సిబ్బందికి అడ్‌హాక్ కోర్సులలో బోధన పద్ధతులలో శిక్షణ నిచ్చింది.

జిల్లా విస్తరణ విద్యా కార్యక్రమాలలో హైదరాబాదు, హయాత్‌నగర్ బ్లాకులో గోధుమ సేద్యం గురించి జరిపిన సెమినార్, చెప్పుకోతగ్గది. ఈ కార్యక్రమాన్ని చుట్టుపట్టు రైతులు ఎంతో మెచ్చుకున్నారు.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రైతుల క్షేత్రాలలో ఏర్పాటు చేసే జాతీయ ప్రదర్శన కార్యక్రమాలలోకి దింపింది. దీనివల్ల పరిశోధన, విస్తరణ సిబ్బంది, క్షేత్రాలలో ఎదురయ్యే సమస్యలు తెలుసుకోగలుగుతారు. అంతేగాక, ఒక సంవత్సరంలో ఒక యూనిట్ ప్రాంతంలో అధికోత్పత్తి సాధించడానికి గల అవకాశాలు, పద్ధతులు కూడా వీరు రైతులకు తెలియజేయగలుగుతారు.

1969-70 సం॥లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 80 జాతీయ ప్రదర్శన క్షేత్రాలు కేటాయించడమైనది. 1969 ఖరీఫుకాలంలో హెక్టారుకు 10.5 క్వింటాళ్ళ దిగుబడి వచ్చింది. మిగతా క్షేత్రాలలో ఫలితాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి.

వ్యవసాయం, పశువైద్యం, గృహ విజ్ఞాన శాస్త్రాలలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు రైతులకు అందుబాటులో ఉండటానికిగాను విశ్వవిద్యాలయమువారు వ్యవసాయ పంచాంగం (క్యాలెండర్) తెలుగులో ప్రచురించింది. ఇవి కావాలని చాలమంది రైతులు కోరుతున్నారు.

ఒక సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఆలిండియా రేడియో సహకారంతో ప్రతిరోజు 5 నిమిషాలపాటు "వ్యవసాయ దారులకు ప్రత్యేక వార్తా ప్రసారాన్ని" చేస్తున్నారు. వ్యవసాయం, పశుపోషణ, గృహవిజ్ఞానం, విషయాలలోనేగాక వ్యవసాయదారులకు వర్తించే వర్తమాన విషయాల

గురించి కూడా ఇందులో ప్రసారం చేయడం జరుగుతున్నది. ఇవి రాష్ట్రంలోని ఇతర అనుబంధ రేడియో స్టేషన్లద్వారా కూడా ప్రసారం చేయబడుతున్నాయి. ప్రజల నుండి ప్రోత్సాహం ఎక్కువ రావడంవల్ల ఈ కార్యక్రమాలు ఇంకా కొనసాగించబడుతున్నాయి.

గత సంవత్సరం ప్రారంభించిన ప్రింటింగ్ ప్రెస్, వ్యవసాయ విశ్వ విద్యాలయపు ప్రింటింగ్ పనులు చేపట్టడానికి ఇంకా విస్తృతం చేయబడింది. ఇది విశ్వవిద్యాలయపు ఇతర ప్రింటింగ్ పనులేగాక వ్యవసాయ క్యాలెండర్లు, గోడమపై కరపత్రాలు, మాస వార్తా పత్రిక వగైరా అన్ని ఇక్కడనే ప్రింట్ చేయబడుతున్నాయి.

కాన్సాస్ విశ్వవిద్యాలయం, U. S. A. I. D. సహాయ సహకారాలతో, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒక సమాచార ప్రసార కేంద్రం రాజేంద్ర నగర్‌లో ఏర్పాటు చేయబడింది. ఇక్కడ దృశ్య, శ్రవణ ప్రచారానికి కావల్సిన సాధనాలు వస్తువులు తయారు చేయడం, వ్యవసాయ జర్నలిజం పనులు చూడ బడుతున్నాయి. విశ్వవిద్యాలయంలో విద్య, పరిశోధన, విస్తరణ రంగంలో ముఖ్య వార్తా విశేషాలను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ మాస పత్రిక ద్వారా విడుదల చేయడం మరొక ముఖ్య విశేషం. కరపత్రాలు, పాంప్లెట్లు, బ్రోచర్లు కూడా ఇక్కడ ప్రచురింపబడుతున్నాయి.

1970-71 సం॥లో నిధుల అందుబాటునుబట్టి, జిల్లా విస్తరణ కార్యక్రమాల క్రింద, చిత్తూరు, గుంటూరులోని మరికొన్ని బ్లాకులు కూడా తీసుకోవడానికి ప్రతి పాదించడమైనది.

1970-71 సం॥లో మూడు ప్రాంతాలలోని మూడు ముఖ్య పరిశోధనా కేంద్రాల చుట్టుపట్టు విస్తరణ కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రతిపాదించడమైనది. దీనివల్ల పరిశోధన కేంద్రాల చుట్టుపట్టు రైతులు, పరిశోధన ఫలితాలను తెలుసుకో గలుగుతారు వాళ్ళ క్షేత్రాలలో ఎదురయ్యే సమస్యలను ఆయా ప్రాంతాల పరిశోధన కేంద్రాలకు తెలియజేయడం కూడా జరుగుతుంది.

1970-71 సం॥లో భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థవారు విస్తృత జాతీయ ప్రదర్శన కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాలలో తీవ్రతరం చేయడానికి ప్రతిపాదనలు పంపించింది. ఈ ప్రతిపాదనలు వ్యవసాయ విశ్వవిద్యా లయపు ఆలోచనలో ఉన్నాయి.

## డిమాండు XXI మత్స్యపరిశ్రమ రూ. 86,56,200

## *1970_71 సంవత్సరానికి గ్రాంటు కోసం బడ్జెటు డిమాండు*

*సభాపతి మహాశయా,*

మత్స్య పరిశ్రమకు ఉద్దేశించిన డిమాండు మొత్తం రూ. 86,56,200. దీనిలో "రుణాలు, అడ్వాన్సులు" పద్దు క్రింద రూ. 3,88,000 ఉన్నది. మత్స్య రేవుల విషయమై కేంద్ర ప్రతిపాదిక పథకం కోసం 96—పెట్టుబడి వినియోగం క్రింద 62,000 ఖర్చుచేయ తలపెట్టబడింది. మొత్తం డిమాండులో తుంగభద్ర పథకంపై మైసూరుపరంగా ఖర్చు అయ్యే వాటా మొత్తం రూ. 6,98,200 చేరివుంది. ఆ విధంగా మత్స్య పథకాలకోసం 1970_71 లో రూ. 79,58,000 ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. అందులో ప్రణాళికా పథకాల గురించి రూ. 30,62,000 లు. ప్రణాళికేతర పథకాల గురించి రూ. 48,96,000 లు కేటాయించబడింది. మత్స్య శాఖ రాబడులు సుమారు రూ. 23,72,000 వుండ గలవని అంచనా వేయబడింది.

మత్స్య శాఖ బడ్జెటుకు సంబంధించిన ఆర్థిక వివరాలు

| 1969-70 లో సవరించిన అంచనా | | 1970-71 లో బడ్జెటు అంచనా. |
|---|---|---|
| రూ. | | రూ. |
| 54,16,000 | ప్రణాళికేతర పథకాలు | 55,94,200 |
| 27,00,000 | ప్రణాళికా పథకాల మీద ఖర్చులు | 26,12,000 |
| 3,00,000 | ప్రణాళికా పథకాలు_రుణాలు | 3,88,000 |
| 30,00,000 | మొత్తం ప్రణాళిక | 30,00,000 |
| 84,16,000 | వెరసి మొత్తం (ప్రణాళిక & ప్రణాళికేతర) | 85,94,200 |
| 6,93,000 | మైసూరు ప్రభుత్వం భరించిన మొత్తం భోగా | 6,98,200 |
| 77,23,000 | నికర మొత్తం | 78,96,000 |
| — | చేపలను పడవలనుండి దింపుటకు, ఉంచుటకు సౌకర్యాలు [Landing and berthing facilities] (కేంద్ర ప్రతిపాదిత పథకం) | 62.00 |
| 22,13,300 | శాఖ రాబడులు | 23,72,000 |

ప్రణాళికేతర కేటాయింపు ద్వారా యిప్పుడున్న పథకాలను కొనసాగించ డానికి ఉద్దేశింపబడగా, ప్రణాళికా కేటాయింపు మాత్రం భవిష్యత్తులో అభివృద్ధికి తగు ప్రాతిపదికను కల్పించడానికి సంకల్పించబడింది. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి పథకం వారీగా అమలు పరచాలనే ఉద్దేశం తప్ప ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎక్కువ పెట్టుబడితో సాంద్రకృషి జరపాలనే సంకల్పం యిదివరకటి ప్రణాళికలలో ఉండేది కాదు. కాగా ఒక పథకం విషయంలో ఆయా ప్రాంతాలకున్న అర్హతలనుబట్టి ఎంపిక చేసి చెప్పుకోదగిన ఫలితాలను సాధించడం కోసం నిర్ణీత గడువు లోగా తగినంత పెట్టుబడిని పెట్టి కృషి జరపాలనేది నాల్గవ పంచవర్ష ప్రణాళిక యొక్క విధానంగా వున్నది. ఈ దృక్పథం స్థానిక అవసరాలను తీర్చడమేకాండా, విదేశీ మారకాన్ని కూడా గడించి, అనుకున్న ఫలితాలను చేకూర్చగలదని ఆశించబడుతున్నది.

దేశాంతర్గత మత్స్య పరిశ్రమ, సముద్ర జలాలలో మత్స్య పరిశ్రమ, బెస్తలకు సంబంధించిన అనుబంధ పథకాలు ఈ క్రింద వివరించబడ్డాయి :

దేశాంతర్గత మత్స్య పరిశ్రమ :

దేశాంతర్గత మత్స్య పరిశ్రమ క్రింద 1970–71 సంవత్సరానికి చేసిన కేటాయింపులో ఎక్కువ భాగం చేప పిల్లల ఉత్పత్తికి, మత్స్య సంపద పరిరక్షణకు ఉద్దేశించబడింది. దురదృష్ట వశాత్తు 1969 మే, నవంబరు మాసాలలో సంభవించిన రెండు తుఫానుల మూలంగా 1969–70 లో చేపల ఉత్పత్తి కార్యక్రమానికి తీవ్రంగా ఆటంకం వాటిల్లింది. 1970 జనవరి ఆఖరి ఆఖరు నాటికి కేవలం 54.01 లక్షల పిల్ల చేపలు మాత్రమే ఉత్పత్తి అయ్యాయి, పిల్ల చేపల ఉత్పత్తి విధానాన్ని మెరుగుపర్చే వుద్దేశంతో కర్నూలులో మత్స్య క్షేత్రంలోని ప్రవాహ జలంలో గ్రుడ్ల పిగులుడులో సరికొత్త పద్ధతి రూపొందించబడింది. గ్రుడ్ల పిగులుడు కాలంలోను, గ్రుడ్ల పిగులుడు దశలోను పైన తెల్పిన పద్ధతి విజయవంతంగా నిర్వహించబడింది. రాష్ట్రంలోని యితర మత్స్య క్షేత్రాలలో కూడా యీ పద్ధతిని ప్రవేశపెట్టడానికి సంకల్పించబడింది. దేశాంతర్గత మత్స్య పరిశ్రమాభివృద్ధి జరగటానికి చేపపిల్లలను నిల్వ చేయాల్సిన అగత్యం ఎంతైనా వుంటుంది. చేపపిల్లల ఉత్పత్తిని అధికం చేయడానికి మరికొన్ని మత్స్య క్షేత్రాలను నెలకొల్పవలసి వున్నది. అంతేగాక యిప్పుడున్న వాటిని గూడా మెరుగుపరచవలసి వున్నది. భారీ మత్స్య క్షేత్రాలు గిట్టుబాటుకరంగాను, మరింత ఉత్పత్తి దాయకంగాను ఉన్నాయని అనుభవంవల్ల తేలింది. అందుచేత రెండు మూడు జిల్లాలకొకటి చొప్పున ప్రాంతీయ మత్స్య క్షేత్రాలను నెలకొల్పడానికి సంకల్పించ బడింది. అటువంటి మత్స్య క్షేత్రం ఒకటి ప్రభుత్వ ఋణ సహాయంతో కర్నూలు జిల్లా పరిషత్తువారు నంద్యాలలో నెలకొల్పుతున్నారు. ఈ క్షేత్రం కర్నూలు, కడప, ఒంగోలు జిల్లాల అవసరాలను తీర్చగలదు. ఇదే మోస్తరు క్షేత్రాలకు మిగతా జిల్లా లలో కూడా నెలకొల్పటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాయలసీమ ప్రాంతం :

1970–71 బడ్జెటులో రాయలసీమ ప్రాంతానికి సరిపడ్డ వాటా లభ్యమవు తున్నది. ఇప్పుడున్న పథకాలను కొనసాగించడమేగాక నంద్యాలలో మత్స్య క్షేత్రం నెలకొల్పడానికి జిల్లా పరిషత్తుకు 1969–70 లో రూ. 1.00 లక్ష మంజూరు చేసింది. 1970–71 లో రూ. 2.93 లక్షలు ఋణం యివ్వడానికి ప్రభుత్వం అంగికరించింది.

అంతేకాక రాయలసీమ 4 జిల్లాలగురించి చేపపిల్లల ఉత్పత్తికోసం రూ 1.23 లక్షలు ప్రత్యేకించబడింది. అనంతపూర్‌లోని మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరుక్రింద అనంతపూరు, చిత్తూరు జిల్లాలకోసం కొత్తగా ఒక డివిజను యేర్పాటుచేయబడింది.

తెలంగాణా ప్రాంతం :

తెలంగాణాప్రాంతంలో కూడా చేపపిల్లల ఉత్పత్తిని మెరుగుపరచడానికి, రిజర్వాయర్లను అభివృద్ధిచేయడానికి ప్రాముఖ్యత యివ్వబడింది. ఆదిలాబాద్‌జిల్లాలోని కడెం రిజర్వాయరును, యితర వనరులను అభివృద్ధిచేయడంకోసం నిర్మల్ ప్రధాన కార్యాలయంగా మత్స్య పరిశ్రమ అసిస్టెంటు డైరక్టరు అమాయిషీక్రింద ఆ జిల్లా ప్రత్యేకంగా వుంచబడింది.

అనుగుణమైన తావులలో చేపపిల్లలను ఉత్పత్తిచేయడమేగాక, అనుగుణమైన జలాలను నిల్వచేయడం, చెర్వులను కౌలుకిచ్చి వాటిని సద్వినియోగం చేయడం, తగురీతిగా రిజర్వాయరులో చేపలుపట్టడానికి లైసెన్సులు జారీచేయడం, మత్స్య సంపదను భద్రపరచడం, లోతు నీటిలో వలలువేసి చేపలుపట్టడం, శాఖా సంబంధమైన పనులకు వినియోగించుకోవడం. మొదలైనవన్నీ చేపట్టబడుతున్నాయి.

సముద్రజలాలలో మత్స్య పరిశ్రమ :

మనరాష్ట్రంలో విస్తారంగా చేపలు లభించే 960 కిలోమీటర్ల కోస్తాతీరం ఉన్నది. సముద్ర మత్స్యసంపదను వినియోగించుకోవడానికి మరపడవలతో చేపలు పట్టడం ఒక్కటే మార్గం. యాంత్రికంగా చేపలుపట్టే కార్యక్రమాన్ని ద్విగుణీకృతం చేయడంకోసం సముద్రంలో వేటాడే బెస్తలకు చేపలు పట్టడంలో ఆధునికమైన విధానాలను గురించి, మెరీన్ డీసిల్ యింజన్‌లను నిర్వహించడం గురించి, యేడాది పాటు సంక్షిప్త శిక్షణను గరపడంకోసం కాకినాడలో మత్స్యపరిశ్రమ శిక్షణ సంస్థను ప్రభుత్వం నెలకొల్పింది. ఇందులో శిక్షణపొందేవారికి స్టయిఫండుగానూ, ఆహార భత్యంగానూ నెలకు రూ. 65 లు యివ్వబడుతుంది. కాకినాడలో యీ సంస్థకనుబంధంగా పడవల నిర్మాణ కేంద్రం ఒకటి ఉన్నది. ఈ కేంద్రంలో 50 అడుగుల వరకు పడవలు కూడా నిర్మించబడి యాంత్రికం చేయబడతాయి. మత్స్య పారిశ్రామికుల సహకారసంఘాలు, మత్స్య శిక్షణ సంస్థకు చెందిన డిప్లమోదార్లతోసహా, బెస్తవార్లకు యింతవరకు 215 యాంత్రిక పడవలు పంపిణీ చేయబడ్డాయి. ఆర్థిక వనర్లు అనుకూలించినట్లయితే అదనంగా శిక్షణ కేంద్రాలను, పడవల నిర్మాణ కేంద్రాలను నెలకొల్పే విషయం తలపెట్టబడుతున్నది. ప్రస్తుతం కొంతవరకు చేపల విషయంలో రేవు సౌకర్యాలు కలిగిన కాకినాడ, విశాఖపట్నం కేంద్రాలకు మాత్రమే సముద్ర మత్స్యపరిశ్రమ కార్యక్రమాలు దాదాపు పరిమితమైవున్నాయి. ఏటేటా పడవలసంఖ్య పెరిగేకొద్దీ మిగిలిన కోస్తాప్రాంతాలలోగూడా చేపలుపట్టే రేవు సౌకర్యాల ఆవశ్యకత మరింత ఎక్కువవుతున్నది. కాకినాడ కేంద్రాన్ని మెరుగుపరచడమేగాకుండా 4వ పంచవర్ష ప్రణాళికాకాలంలో రూ. 418.00 లక్షలు ఖర్చుకాగల చేపలుపట్టే 8 రేవులను నెలకొల్పడానికి సంకల్పించబడింది. చేపల రేవుల అభివృద్ధికయ్యే మొత్తాన్నంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది గాబట్టి, అది కేంద్ర ప్రతిపాదితపథకం గాబట్టి, యీ విషయం కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. విశాఖపట్నంలోని

అవుటర్ హార్బర్‌లో ఒక భాగంగా చేపల రేవు నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టు నివేదికను తయారుచేయడంకోసం కేంద్రప్రభుత్వం రూ. 1.5 లక్షలు మంజూరు చేసింది. అందుచేత యీ రేవు చేపలుపట్టడానికి కొద్దికాలంలోనే సిద్ధంకాగలదని ఆశించబడుతున్నది. ఏఏ ప్రదేశాలలో చేపలులభించగలవో, బెస్తలకు తెలియ గలందులకై కాకినాడ, విశాఖపట్నాలలో మత్స్యశాఖవారు తీరపుసర్వేను నిర్వహిస్తు న్నారు. అంతేకాకుండా విశాఖపట్నంలో కేంద్రప్రభుత్వానికి చెందిన దూరతీర మత్స్యకేంద్రం సూచించిన ప్రదేశాలలో సాంద్రమైన సర్వే జరిపేపనిని శాఖవారు చేపట్టారు. దీనివల్ల బెస్తవారలు చేపలు పుష్కలంగా లభించే ప్రాంతాలను వినియోగం చేసుకోడానికి వీలుంటుంది. ప్రస్తుతం మర పడవలు, సింథిటిక్ దారం, యితర దేశవాళీ చిన్నరకం సాధనాలమీద వివిధ రేట్లలో సబ్సిడీ యివ్వబడుతుంది. ఇతర రాష్ట్రాలలో యీ సబ్సిడీ విధానాన్ని విరమించుకున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం కొనసాగిస్తూనేవున్నది. చిన్నతరహా బెస్తలకు అత్యధికమైన సహాయం లభించే విధంగా యీ పథకాన్ని తిరిగి రూపొందించడానికి ప్రతిపాదనలు ఉన్నాయి.

వ్యవసాయ రీ ఫైనాన్సు కార్పొరేషను పథకం :

సముద్ర మత్స్యపరిశ్రమను అభివృద్ధిచేయడానికి పెక్కు పెట్టుబడితో అవసరం వున్నది గాబట్టి, పరిమితంగా వుండే ప్రభుత్వ వర్గాలనుండి పూర్తి సహాయం పొందడానికి సావకాశంలేదు. కాబట్టి వ్యవసాయ రీ ఫైనాన్సు కార్పొరేషను వాణిజ్యపు బ్యాంకులు మున్నగు యితర సంస్థలనుండి ఆర్థిక సహాయాన్ని రాబట్టుకోవల సిన అవసరం ఏర్పడింది. వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్‌యొక్క ఋణ సహాయంతో కాకినాడనుంచి 45 పడవలను నడపడానికి సంబంధించిన పథకాన్ని రూపొందించడంతో యీ కార్యక్రమం ప్రారంభమైంది. మత్స్యపరిశ్రమశాఖ పనుపునవచ్చే అధికారియొక్క సహాయంతో కాకినాడలోని ఆంధ్ర బెస్తల సహకార సంఘం యీ పథకాన్ని అమలుపరుస్తుంది. వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్‌వారు యీ పథకాన్ని సూత్రప్రాయంగా అంగీకరించారు. ఈ పథకం 1970-71లో అమలుకాగలదని ఆశించబడుతున్నది. ఇందుకోసం ప్రభుత్వపు ఖర్చులో వాటాగా బడ్జెటులో రూ. 3.50 లక్షలు కేటాయించబడింది. ఈ పథకానికి మొత్తంమీద రూ. 31.765 లక్షలు ఖర్చుకాగలదని అంచనావేయబడింది. ఇందుకోసంగా వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్ మూడేండ్లకాలంలో రూ. 21.678 లక్షలు ఋణసహాయం చేస్తుంది.

ఇండో-నార్వేజియన్ ప్రాజెక్టు :

కాకినాడ, విశాఖపట్నం, నిజాంపట్నం ప్రాంతాలలో ఇండో-నార్వేజియన్ ప్రాజెక్టులను నెలకొల్పడానికి ముసాయిదా పథకాలు తయారుచేసి 1969 ఫిబ్రవరిలో మనరాష్ట్రాన్ని సందర్శించిన నార్వేదేశపు పరిశ్రమల మంత్రి శ్రీ వాల్టర్ రాస్ టాఫ్టకు సమర్పించడం జరిగింది. ఈ ముసాయిదా ప్రతులను కేంద్రప్రభుత్వానికికూడా పంపడం జరిగింది.

కేంద్ర ప్రతిపాదిత ప్రథకం క్రింద మత్స్య రేవుల నిర్మాణం :

నాల్గవ పంచవర్ష ప్రణాళిక క్రింద కళింగపట్నం, భీమునిపట్నం, కాకినాడ, ఉప్పుటేరు, నిజాంపట్నం, కొత్తపల్లి, వాడరేవు, సూర్యలంక, కొత్తపట్నం, మచిలీ పట్నం, కృష్ణపట్నాలలో రూ. 418.00 లక్షల ఖర్చుతోటి కేంద్ర ప్రతిపాదిత పథకాలుగా చేపల రేవులను నెలకొల్పవచ్చని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వంయొక్క ఆమోదం కోసం, నిధులను విడుదల చేయడంకోసం పంపడం జరిగింది. ఈ ప్రతిపాదనలను బెంగుళూరులోని 'ప్రిఇన్‌వెస్టుమెంటుసర్వే యూనిటు'వారి పరిశీలనార్థం పంపవలసిందిగా భారత ప్రభుత్వం సూచించింది. ఆ సర్వే యూనిటువారు 1969 డిసెంబరులో ఆయా స్థలాలను సందర్శించారు.

నిల్వ చేయడం, ప్రోసెస్ చేయడం, రవాణా చేయడం :

మత్స్యశాఖ నెలకొల్పిన చేపలను శుద్ధి చేసే కేంద్రాలు యిదివరకే పంచాయతీ సమితులకు బదిలీ చేయబడ్డాయి. చేపలను చెడిపోకుండా కాపాడడం కోసం విశాఖ పట్నం, తాడేపల్లిగూడెం, నెల్లూరు, నిజాంసాగరు, నాగార్జునసాగరు, హైదరాబాదులలో చలువగిడ్డంగులు నెలకొల్పబడ్డాయి. వీటిమూలంగా అత్యధిక ప్రయోజనం పొందటానికి గాను గిడ్డంగుల అన్నిటినీ, లేదా, కొన్నిటిని, హంగేరియన్ రెఫ్రిజిరేటెడ్ రోడ్డు వ్యానులు నాల్గింటిని కౌలుకివ్వడానికి సంకల్పించబడింది.

వీటికి తోడు ఎనిమిది గంటల షిఫ్టులో ఎనిమిదేసి ఔన్సుల డబ్బాలు వెయ్యి పూర్తిగా గల క్యానింగు ప్లాంటు ఒకదాన్ని శాఖవారు కాకినాడలో నెలకొల్పారు. ఇప్పటికే యిది ఉత్పత్తిని ప్రారంభించింది. స్థానికంగా మార్కెటు లేని కారణంచేత యీ ప్లాంటుయొక్క పూర్తి శక్తి వినియోగించబడడం లేదు. రాష్ట్రంలోను, రాష్ట్రం వెలుపల దీనికి మార్కెట్టు చూడడం కోసం కమీషన్ పద్ధతి మీద యిటీవల కొందరు ఏజెంట్లు నియమించబడ్డారు. అయినప్పటికీ సంతృప్తికరంగా మార్కెటింగు లేనందు వల్ల 'క్యానింగు ప్లాంటు'ను కూడా కౌలుకివ్వడానికి సంకల్పించబడింది.

ఆంధ్ర బెస్తల కేంద్ర సహకార సంఘం సహకార రంగం క్రింద నెలకొల్పిన షార్కులివరు ఆయిల్ ఫ్యాక్టరీ సంతృప్తికరంగా నడుస్తున్నది. 1969-70 కి సంబంధించి 1970 జనవరి అంతానికి రూ. 45,474 లు విలువజేయగల 7,579 లీటర్ల రీఫైన్‌డ్ ఆయిల్ ఉత్పత్తి అయింది. పోతే, రూ 82,555 లు విలువజేసే 67,08,290 కాప్స్యూళ్లు ఉత్పత్తి అయ్యాయి. మొత్తానికి ఈ ఉత్పత్తులన్నిటినీ వైద్యశాఖవారు వివిధ ఆస్పత్రులకోసం కొనుగోలు చేశారు. బెస్తవారు తాము పట్టిన చేపలను తాజాస్థితిలో వివిధ మార్కెటింగు కేంద్రాలకు తీసుకుపోగలందులకై శాఖవారు రవాణా సౌకర్యాలను సమకూర్చారు. ప్రస్తుతం వివిధ రూట్లలో 14 వాహనాలు నడుస్తున్నాయి. అందులో తొమ్మిది వాహనాలు వ్యక్తులు ప్రయాణము చేయడానికి ఉపయోగపడతాయి. బెస్తలు తాము పట్టిన చేపలతోటి యిందులో ప్రయాణం చేయడానికి సావకాశం వుంటుంది. మిగిలిన ఐదు వాహనాలు యిన్సులేటెడ్ చేయబడి కేవలం చేపలను మాత్రమే రవాణా చేస్తాయి. బెస్తవారి సాంఘిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచ

గలందులకై ఈ వర్క్ తీసికొనబడింది. అందుచేత ప్రయాణం మీద, రవాణా మీద వసూలుచేసే ఛార్జీలు గిట్టుబాటు గానందున ఈ పథకం కూడా లాభదాయికంగా లేదు

విస్తరణ :

బ్లాకులోని మత్స్య పరిశ్రమను సాంద్రంగా అభివృద్ధి చేయడానికి మత్స్య పరిశ్రమకు సంబంధించినంతవరకు బ్లాకులు స్వయం పోషకంగా తయారయ్యేటట్లు చూడడంకోసం ఒక పథకం మంజూరు చేయబడింది. అందుకోసం ఒక్కొక్క బ్లాకుకు సహాయక గ్రాంటుగా రూ. 15,000 లు విడుదల చేయబడింది. మత్స్య పరిశ్రమ ఇనస్పెక్టరు గ్రేడుకి చెందిన మత్స్య విస్తరణాధికారి యీ పథకం అభివృద్ధి గురించి నియమించబడ్డాడు. ఈ ఏడాది 43 బ్లాకుల విషయంలో యీ పథకం వర్తింపజేయబడింది. ఇందులో సాధించిన ఫలితాలను దృష్టిలో వుంచుకొని యిటీవలనే ప్రభుత్వం ఈ పథకాన్ని మరో ఎనిమిది బ్లాకులకు విస్తరింపజేసింది. 1970-71 లో 51 బ్లాకులలో ఈ పథకం కొనసాగించబడుతుంది.

మత్స్య పరిశ్రమ సహకార సంఘాలు :

(I) రాష్ట్రంలో 557 బెస్తవారు సహకార సంఘాలున్నాయి. వీటిలో 53,467 మంది సభ్యులున్నారు. వీటి చెల్లించిన వాటా మూలధనం రూ. 11,20,060.87 పైసలు. 12 బెస్తవారల మార్కెటింగు సహకార సంఘాలు, అమలాపురంలోని మధ్య డెల్టా బెస్తవార్ల సహకార సంఘము, ఆంధ్ర ప్రాంతానికొకటి- తెలంగాణా ప్రాంతానికి మరొకటి-మొత్తం రెండు అపెక్సు సంఘాలు యిందులో చేరి వున్నాయి. బెస్తవారల ప్రాథమిక సహకార సంఘాలు అనేకం తమ ప్రాంతంలో వున్న చెరువులను, వాగులను కౌలుకు తీసికొని అందులో చేపలు పట్టుకుంటాయి. చెరువులు, వాగులు యిప్పుడు మూడేండ్లపాటు కౌలుకు లభిస్తున్నందువల్ల యీ సంఘాలు చేప పిల్లలను కొనుగోలు చేసి యీ చెరువులలో పెంచుతున్నాయి.

(ii) బెస్తవారల అపెక్సు సహకార సంఘాలు :—రాష్ట్రంలో బెస్తవారల అపెక్సు సహకార సంఘాలు రెండు వున్నాయి. కాకినాడ (ఇప్పుడు విజయవాడ) ప్రధాన కార్యస్థానంగా ఆంధ్ర బెస్తవారల కేంద్ర సహకార సంఘం లిమిటెడ్ అను పేరుతో ఆంధ్రప్రాంతంలో ఒకటి ; హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా హైదరాబాదు బెస్తవారల కేంద్ర సహకార సంఘం లిమిటెడ్ అను పేరుతో తెలంగాణా ప్రాంతంలో మరొకటి వున్నాయి. ఈ బెస్తల సహకార సంఘాల ద్వారా శాఖవారు కొన్ని పథకాలు అమలు జరుపుతున్నారు. బెస్త సహకార సంఘాలకు, బెస్తలకు కావలసిన మత్స్య పరిశ్రమ అవసరాలను తీర్చడానికి సంబంధించిన పథకం రెండు అపెక్సు సంఘాలకు అప్పగించబడింది. ప్రభుత్వం రెండు అపెక్సు సంఘాలకు 1962-63, 1963-64 లలో వాటా మూలధనం విరాళం క్రింద రూ. 20,000 లు ; నిర్వహణ మూలధన ఋణంగా రూ. 3,00,000 లు యివ్వడం జరిగింది.

బెస్తల సహకార సంఘాలకు, బెస్తలకు గార్వేర్, నైలాను దారం పంపిణీచేసే నిమిత్తం విజయవాడలోని ఆంధ్ర బెస్తల కేంద్ర సహకార సంఘం మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక పంపిణీదారుగా వుంటున్నది. నైలాను దారానికి ఎక్కువ

గిరాకీ వున్న ముఖ్య కేంద్రాలలో యీ సంఘం బ్రాంచీలను కూడ ప్రారంభించింది. 1969 సంవత్సరానికి సంబంధించిన నవంబరు ఆఖరు వరకు సంఘం రూ. 3,59,568.72 పైసలు విలువచేసే 8,834.115 కి. గ్రా. ల నైలాను దారాన్ని కొనుగోలు చేసి, రూ. 4,37,058.17 పైసల విలువ చేసే 8,586.790 కి.గ్రా.ల (ప్రారంభ నిల్వతోసహా) నైలాను దారాన్ని అమ్మింది.

విజయవాడలోని ఆంధ్ర బెస్తవారి కేంద్ర సహకార సంఘం శిక్షణ పొందిన బెస్తవారిని నియమించడం ద్వారా కాకినాడ, విశాఖపట్నాలలో తొమ్మిది యాంత్రిక పడవలను నడుపుతున్నది. ఈ సంఘం 2,54,769.050 కి.గ్రా.ల చేపలను పట్టి వాటిని అమ్మడం ద్వారా రూ. 2,04,45.67 పైసలు ఆర్జించింది.

ఈ సంఘం కాకినాడలో షార్కు-లివరు ఆయిలు ఫ్యాక్టరీని కూడ నెలకొల్పింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షల రుణాన్ని మంజూరు చేసింది. ఫ్యాక్టరీ సంతృప్తికరంగానే నడుస్తున్నది.

హైదరాబాదు బెస్తల కేంద్ర సహకార సంఘం హైదరాబాదులో చేపల విక్రయ కేంద్రాన్ని నడుపుతున్నది. ఈ సంఘం 1969-70 లో 1-1-69 నుండి 31-12-1969 వరకు రూ. 1,14,918.36 పై. ల విలువ చేసే 90,050.600 కి గ్రా.ల చేపలను కొనుగోలుచేసి. 1969 డిసెంబరు ఆఖరువరకు రూ. 1,74,010 35 పై. విలువచేసే 92,699.20 కి.గ్రా.ల (ప్రారంభ నిల్వతో సహా) చేపలను అమ్మింది.

(iii) మధ్య డెల్టా బెస్తల కేంద్ర సహకార సంఘం, అమలాపురం :— తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతానికి చెందిన 46 ప్రాథమిక సహకార సంఘాల సమాఖ్యగా అమలాపురంలోని మధ్య డెల్టా బెస్తల కేంద్ర సహకార సంఘం వున్నది. కోనసీమ ప్రాంతంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికిగాను ఈ సంఘం మూడు సంవత్సరాలలో రూ. 26.41 లక్షలు ఖర్చు కాగల ఒక బృహత్ ప్రణాళికను అమలు జరుపుతున్నది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు యీ ప్రణాళికను ఆమోదించి యీ క్రింద వివరించిన విధంగా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశాయి.

రాష్ట్ర ప్రభుత్వం మూలధనం విరాళంగా రూ. 5.00 లక్షలు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహణ మూలధన రుణంగా రూ. 18.54 లక్షలు.

ఈ సంఘం బృహత్ ప్రణాళిక క్రింద యీ దిగువ పథకాలను అమలు జరుపుతున్నది :

1. మత్స్య పరిశ్రమ అవసరాలకు సరఫరా చేయడం.
2. మంచు చలువ గిడ్డంగి ప్లాంటు యేర్పాటు చేయడం.
3. బెస్తలకు శిక్షణ యివ్వడం.
4. సత్వర రవాణా సౌకర్యాలు కలిగించడం.
5. యాంత్రిక పడవలతో చేపలు పట్టడం,

6. క్యారియరు పడవలు నడపడం.

7. పూర్తిగా ఎండని రొయ్యల (Semi dried prawns) అమ్మకపు యూనిట్లు స్థాపించడం వగైరా.

1969లో ఈ సంఘం రూ. 46,774.69 పైసల విలువచేసే కి. 996.070 కి.గ్రా.ల నైలాను దారాన్ని కొనుగోలు చేసి 30-11-1969 అంతానికి రూ. 57,672.65 పై. విలువచేసే 1,096.020 కి. గ్రా.ల నైలాను దారాన్ని అమ్మింది. ఈ సంఘం ఆరు యాంత్రిక పడవలను నడుపుతున్నది. ఈ పడవల్ల ద్వారా 1,26,195.275 కి.గ్రా.ల చేపలను సేకరించి వాటి అమ్మకం ద్వారా రూ. 96,163.06 పై. ఆర్జించింది. ఇంతేకాకుండా ఈ సంఘం బెస్తల సహకార సంఘాలనుండి ఎండురొయ్యలను, శుభ్రపరచిన చేపలను కొనుగోలు చేసి విక్రయిస్తున్నది. ఇప్పటివరకు యీ సంఘం 56 మంది బెస్తల బాలురకు స్టయిఫండు చెల్లించి కాకినాడలోని మత్స్య పరిశ్రమ శిక్షణ సంస్థలో శిక్షణ యిప్పించింది.

ప్రణాళికా పథకాలు :

వార్షిక పథకాల క్రింద ఈ క్రింది పథకాలను అమలుచేయడంకోసం 1969-70కి సంబంధించిన సవరించిన బడ్జెటులో రూ. 30.00 లక్షలు కేటాయించబడింది :

1. నాగార్జునసాగరు, తదితర రిజర్వాయర్లలో మత్స్య పరిశ్రమాభివృద్ధి— పరిశోధనా పథకం.

2. కాకినాడలో సముద్ర మత్స్య కేంద్రాభివృద్ధి.

3. మత్స్య పరిశ్రమలో శిక్షణ.

4. సహకార సంఘాలను పతిష్ఠంచేయడం, వాటిని పర్యవేక్షించడం.

5. మత్స్య క్షేత్రాలను, నర్సరీలను అభివృద్ధి చేయడం, చేప పిల్లలను ఉత్పత్తి చేయడం.

6. బెస్తల సహకార సంఘాలకు రుణాలు.

నాగార్జునసాగరులో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయటానికి, మత్స్య క్షేత్రాల, నర్సరీల అభివృద్ధికి దేశాంతర్గత పథకాలు ఉద్దేశించబడ్డాయి. 1968-69 లో చిన్న చేపలు 70.30 లక్షలు ఉత్పత్తి కాగా, 1970 అంతానికి 54.01 లక్షలు ఉత్పత్తి అయ్యాయి. తుఫానులవల్లను, అనావృష్టివల్లను చేప పిల్లల ఉత్పత్తికి భంగం కలిగింది. చేపల పెంపకం చేసే విస్తీర్ణం 1969-70 లో రెండెకరాలు ఎక్కువ చేయడానికి, 1970-71 లో మూడు ఎకరాలు ఎక్కువ చేయడానికి సంకల్పించబడింది. కర్నూలు జిల్లా పరిషత్తు వారు నంద్యాలలో రూ. 4.50 లక్షలు ఖర్చు కాగల మత్స్య క్షేత్రాన్ని నెలకొల్పడం దేశాంతర్గత మత్స్య పరిశ్రమాభివృద్ధిలో

విశేషాంశం. మత్స్య శాఖవారు నంద్యాల మత్స్య క్షేత్రం కోసం కర్నూలు జిల్లా పరిషత్తుకు 1969-70 లో రూ. 1.00 లక్ష రుణాన్ని యిచ్చింది. 1970-71 లో కూడా రూ. 2.38 లక్షలు రుణం మంజూరు చేస్తుంది.

సముద్రజలాలలో మత్స్య పరిశ్రమాభివృద్ధి క్రింద 30 పడవలు మంజూరు చేయబడి, 1969-70 లో 19 యింజన్లు కొనుగోలు చేయబడ్డాయి. 1970-71 లో కనీసం మరొక 25 పడవలను నిర్మించడానికి తలపెట్టబడింది. మత్స్య శాఖకు అవసరమైన అదనపు మొత్తం లభ్యంకావడాన్ని బట్టి 25 యింజన్లు కొనుగోలు, ట్రాలరు సేకరణ ఆధారపడియున్నది. కాకినాడనుంచి యేటేటా 15 యాంత్రిక పడవలను నడిపేటట్లుగా మూడేండ్లలో మొత్తం 45 పడవలను నడపడానికి సంబంధించిన పథకాన్ని ఆంధ్ర బెస్తల కేంద్ర సహకార సంఘం అమలుపరుస్తుంది. ఇందుకోసం 1970-71 లో వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్ నుండి రుణాన్ని పొందుతుంది.

1970-71 లో ఈ క్రింది పథకాలు ఆయా పథకాలకు ఎదురుగా చూపిన అంచనా వ్యయంతోటి అమలు జరుపబడతాయి:

| | | |
|---|---|---|
| 1. నాగార్జునసాగరు, తదితర రిజర్వాయర్లలో మత్స్య పరిశ్రమాభివృద్ధి-పరిశోధనా పథకం. | .... | 1.00 |
| 2. కాకినాడలో సముద్ర మత్స్య కేంద్రాభివృద్ధి. | .... | 15.05 |
| 3. మత్స్య పరిశ్రమలో శిక్షణ. | .... | 1.01 |
| 4. సహకార సంఘాలను పటిష్ఠం చేయడం, వాటిని పర్యవేక్షించడం. | .... | 1.80 |
| 5. మత్స్య క్షేత్రాలను, నర్సరీలను అభివృద్ధి చేయడం చేప పిల్లలను ఉత్పత్తి చేయడం. | .... | 3.65 |
| 6. వ్యవసాయ రీఫైనాన్సు కార్పొరేషన్ రుణ సహాయంతో బృహత్ ప్రణాళిక ద్వారా మత్స్య పరిశ్రమాభివృద్ధి. | .... | 3.50 |
| 7. మార్కెటింగు గణవిభాగాన్ని, డైరెక్టరేటును, డివిజన్లను పటిష్ఠం చేయడం. | .... | 0.11 |
| 8. బెస్త సహకార సంఘాలకు రుణాలు. | .... | 3.88 |
| మొత్తం రూ. | .... | 30.00 |

# DEMAND XXI—FISHERIES Rs. 86,56,200
# BUDGET DEMAND FOR GRANT 1970-71

MR. SPEAKER SIR,

The total Demand on Fisheries is Rs. 86,56,200 out of which Rs. 3,88,000 are raised under "Loans & Advances", while Rs. 62,000 is under "96-Capital Outlay" for Centrally Sponsored Scheme of fishing harbours. The total Demand includes Rs. 6,98,200 towards Mysore's share of expenditure on Tungabhadra Scheme. Thus an expenditure of Rs. 79,58,000 is estimated for 1970-71 on fishery schemes. Of this, Rs. 30,62,000 pertain to Plan Schemes and Rs. 48,96,000 to Non-Plan Schemes. The receipts of the Department are estimated to be of the order of Rs. 23,72,000.

The financial details of the Fisheries Budget are given below:

| Revised Estimate 1969-70. Rs. | Items of expenditure | Budget Estimate 1970-71. Rs. |
|---|---|---|
| 54,16,000 | Non-Plan Schemes. | 55,94,200 |
| 27,00,000 | Plan Schemes-Charges. | 26,12,000 |
| 3,00,000 | Plan Schemes-Loans. | 3,88,000 |
| 30,00,000 | Total Plan. | 30,00,000 |
| 84,16,000 | Grand Total. (Plan & Non-Plan) | 85,94,200 |
| 6,93,000 | Deduct met by Mysore Govt. | 6,98.200 |
| 77,23,000 | Net Total | 78,96,000 |
| — | Landing and Berthing facilities (Centrally sponsored Scheme). | 62,000 |
| 22,13,600 | Receipts of the Department | 23,72,000 |

The non-plan provision is meant more or less, to continue the existing schemes, whereas the plan provision envisages creation of the infra-structure for further development. The previous Plans had the scheme-wise approach to development of Fisheries, and the concept of optimum investment and package approach, in selected areas, was not adopted. The approach to Fourth Five-Year Plan is project-wise selecting an area on merits, and treating it with optimum investment for a given period to yield appreciable results. This Project approach is expected to bring the desired results to meet the local demand as well as to earn foreign exchange.

The Schemes dealing with Inland Fisheries and then with Marine Fisheries are dealt with below followed by anciliary schemes for Fishermen:

*Inland Fisheries*:

The provision asked for 1970-71 under Inland Fisheries is mostly for production of fish seed and conservancy of fishery wealth. Unfortunately during 1969-70, two cyclones, in May and November, 1969, have adversely affected the fish breeding programme. Only 54.01 lakh fish seed could be produced till the end of January, 1970. To improve production of fish seed a new hatchery technique with running water has been evolved in Kurnool Fish Farm, which has been found very successful during hatching of eggs and hatchling stage. It is proposed to extend this technique to other fish farms of the State. As stocking of fish seed is pre-requisite for development of Inland Fisheries, more fish farms have to be established and existing ones have to be improved to create seed production capacity. By experience, it has been found that bigger fish farms are economical and more productive. It is, therefore proposed to have regional fish farms, for each of the group of two or three districts. One such fish farm is being established at Nandyal, by the Zilla Parishad, Kurnool by obtaining loan from Government and it will serve the needs of Kurnool, Cuddapah and Ongole districts. Efforts are being made to have such farms for other districts also.

*Rayalaseema Region:*

Rayalaseema region is also getting its due share in 1970-71 budget. Besides continuing existing schemes, Government have agreed to give a loan of Rs. 1.00 lakh during 1969-70 and Rs. 2.38 lakhs during 1970-71 to Zilla Parishad to establish one fish farm at Nandyal and also set apart Rs. 1.23 lakhs for fish seed production for the four districts of Rayalaseema. A new division has been created for Anantapur and Chittoor districts with one Assistant Director of Fisheries at Anantapur.

*Telangana Region:*

In Telangana region also, emphasis has been laid on improving fish seed production and development of reservoirs in the region. Adilabad district has been placed under separate Assistant Director of Fisheries with headquarters at Nirmal to develop Kadam reservoir and other resources of the district.

Along with production of fish seed, stocking of suitable waters, and exploitation of tanks by giving them on lease, and resorting to issue of licences in reservoirs, for judicious exploitation and conservancy of fishery wealth and deep water netting and departmental exploitation also is being taken up at suitable places.

*Marine Fisheries:*

The State has a coastal line of 960 K.M. with vast potentialities and mechanised fishing is the only way for exploitation of marine fisheries. In order to intensify mechanised fishing programme, Government have established a Fisheries Training Institute at Kakinada for imparting one year's comprehensive training to sea going fishermen in modern methods of fishing and maintenance of marine diesel engines. These trainees get Rs. 65 per mensem, towards stipend and food allowance. So far 397 fishermen have been trained. This Institute is coupled with

a Boat Building Yard at Kakinada where boats even up to 50 feet are constructed and mechanised. So far 215 mechanised boats have been distributed to the fishermen including fishermen's co-operatives and diploma holders, from Fisheries Training Institute. If financial resources permit, establishment of additional training centres and Boat Building Yards will be thought of. At present, the marine fishery activity is more or less confined to Kakinada and Visakhapatnam where some (inadequate) harbour facilities exist. With the increase in number of boats, year after year, it is becoming absolutely necessary to have fishing harbour facilities at other coastal places also. It is contemplated to establish 9 fishing harbours. in addition to improvements at Kakinada, at a total cost of Rs. 4,18,00 lakhs during the Fourth Five-Year Plan. Since development of fishing harbours is a centrally sponsored scheme fully financed by Government of India, the matter is under active consideration of Government of India. The Government of India have accorded sanction for Rs. 1.5 lakhs to prepare project report for a fisheries harbour as a part of outer harbour at Visakhapatnam. It is therefore expected that this harbour will be available for Fisheries in a short time. The Department has conducting in shore survey at Kakinada and Visakhapatnam in order to indicate to fishermen the potential grounds. In addition to this, the Department undertakes intensive survey of the areas pointed out by Government of India Offshore Fishing Station at Visakhapatnam. This helps the fishermen in exploitation of potential areas. At present the mechanised boats, synthetic yarn and other indigenous small craft are eligible for subsidy at different rates. Though the other States have almost eliminated it, Andhra Pradesh is still countinuing it. There are propsals to redesign this scheme in such a way as to give greater benefit to smaller fishermen.

*Agricultural Refinance Corporation Scheme*:

Since development of marine fisheries requires huge financial investment, which is not possible entirely from Government sources due to limited financial resources, it becomes necessary to attract financial assistance from other sources, like Agricultural Refinance Corporation and

Commercial Banks. A beginning has been made by drafting a scheme for operation of 45 boats from Kakinada by obtaining loan from Agricultural Refinance Corporation. The scheme will be implemented by Andhra Fishermen Central Co-operative Society, Kakinada with the help of an officer lent by the Fisheries Department. The scheme has been approved, in principle, by Agricultural Refinance Corporation and is likely to be implemented in 1970-71, for which an amount of Rs. 3.50 lakhs has been provided in Budget towards Government share of expenditure. The total cost of the scheme is estimated at Rs. 31.765 lakhs out of which the loan to be advanced by Agricultural Refinance Corporation over a period of three years will be Rs. 21.678 lakhs.

*Indo-Norwegian Project*:

Two schemes for the establishment of Indo-Norwegian Projects, at Kakinada, Vizag and Nizampatam were drafted and presented to the Minister for Industries, Mr. Walter S. Rostoft who visited this State in February, 1969. Copies of the draft scheme were also forwarded to the Government of India.

*Fishery Harbours under Centrally Sponsored Scheme*:

We have proposed to the Central Government that fishing harbours may be established under the Centrally Sponsored Schemes at a cost of Rs. 418.00 lakhs, at Calingapatnam, Bheemunipatnam, Kakinada, Upputeru, Nizampatnam, Kothapalli, Vadarevu, Suryalanka, Kothapatnam, Machilipatnam and Krishnapatnam during the Fourth Five-Year Plan. These proposals were sent to the Government of India for their approval and release of funds. The Government of India, in their turn, suggested to send these proposals for scrutiny by the pre-investment survey unit at Bangalore. The survey unit visited those places in December, 1969.

*Preservation, Processing and Transport*:

The Fish Curing Yards established by the Department have already been transferred to the Panchayat Samithis. In order to save fish from spoilage, cold storages have been

established at Visakhapatnam, Tadepalligudem, Nellore, Nizamsagar, Nagarjunasagar and Hyderabad. All these Cold Storages have ice plants also. In order to ensure optimum utilisation, it is contemplated to lease out all, or some of these units and also the four Hungarian Refrigerated Road Vans.

Besides, these, a Canning Plant at Kakinada has been established by the Department which has a capacity of 1,000 cans of 8 ozs. in 8 hours shift. This has already gone into production but it is not being utilised to the full capacity for want of local market. Recently some agents have been appointed on Commission basis to find a market within and outside the State. Even then, as there is no proper marketing, it is proposed to lease out the canning plant also.

The Shark Liver Oil Factory established under the Co-operative Sector by the Andhra Fishermen Central Co-operative Society is running satisfactorily. During 1969-70 7,579 litres of refined oil valued at Rs. 45,474 was produced till the end of January 1970. 67,08,290 capsules valued at Rs. 82,555 were produced. Practically all the products have been purchased by the Medical Department for various hospitals.

In order to facilitate fishermen taking their catches in fresh condition, to various marketing centres, the department has provided transport facilities to them. At present 14 vehicles are running on different routes. Nine of the vehicles are passenger type which carry the fishermen also along with their catches. The other 5 are insulated, which carry only fish. This is done as a socio-economic measure for the benefit of fishermen; and is not therefore a remunerative scheme, as the fare and freight charges are not economical.

*Extension*:

For intensive development of fisheries in Blocks, and more to enable the Blocks to become self-sufficient in so far as development of fisheries is concerned, a scheme was sanctioned under which a grant-in-aid of Rs. 15,000 is released for each block, where a Fisheries Extension Officer in the cadre of Inspector of Fisheries is appointed to develop fishery. During the current year, 43 such Blocks were covered by this scheme and in view of the

results obtained very recently the Government have extended it to another 8 Blocks. This scheme will be continued in 51 Blocks in 1970-71.

*Fisheries Co-operatives*:

(i) There are 557 Fishermen Co-operative Societies in the State with a membership of 53,467 and paid-up share capital of Rs. 11,20,060.87 P. including 12 Fishermen Co-operative Marketing Societies one Central Delta Fishermen Co-operative Society Ltd., Amalapuram and two Apex Societies, one for Andhra Region and the other for Telangana region. Most of the primary Fishermen Co-operative Societies take lease of fishery of tanks and streams existing in their respective area of operation and exploit them. They are purchasing fish seed and rearing them in tanks taking on lease as they are now getting the lease for three years at a time.

(ii) *Apex Fishermen Co-operative Societies.*—There are two Apex Fishermen Co-operative Societies—one for Andhra area (Andhra Fishermen Central Co-operative Society Ltd.) with headquarters at Kakinada (but now at Vijayawada) and the other (Hyderabad Fishermen Central Co-operative Society Ltd.) for Telangana region with the headquarters at Hyderabad. The Department is implementing some of the schemes through the agency of Fishermen co-operatives. The scheme relating to the distribution of fishery requisites to the Fishermen Co-operative Societies and fishermen was entrusted to the two apex societies. An amount of Rs. 20,000 as share capital contribution and an amount of Rs. 3,00,000 as working capital loan was given by the Government to both the Apex Societies during the years 1962-63 and 1963-64. The Andhra Fishermen Central Co-operative Society Ltd., Vijayawada is the wholesale distributor for the distribution of gareware Nylon Yarn for the entire Andhra Pradesh. The Society has also opened branches at central places where there is heavy demand for nylon yarn. During the year 1969, the society has purchased 8,334.115 kgs. of nylon yarn valued at Rs. 3,59,568.72 P. and sold 8,586.790 kgs. of nylon yarn valued at Rs. 4,37,058.17 P. (including opening stock) up to the end of November, 1969.

The Andhra Fishermen Central Co-operative Society Ltd., Vijayawada is operating 9 mechanised boats at Kakinada and Visakhapatnam by employing trained fishermen and it has landed 2,54,769.050 kgs. of fish and realised an amount of Rs. 2,04,45.67 P. by selling the fish.

The Society has also established a Shark Liver Oil Factory at Kakinada for which State Government have sanctioned a loan of Rs. 1.50 lakhs. The factory is running satisfactorily.

The Hyderabad Fishermen Central Co-operative Society, Ltd., Hyderabad is running a fish sales section at Hyderabad. During the year 1969-70 from 1st January, 1969 to 31st December, 1969, the society has purchased 90,050.600 kgs. of fish valued at Rs. 1,14,918.36 P. and sold 92,699.20 kgs. of fish valued at Rs. 1,74,010.35 P. (inclusive of opening balance), up to the end of December, 1969.

(iii) *The Central Delta Fishermen Central Co-operative Society, Ltd., Amalapuram*:

The Central Delta Fishermen Central Co-operative Society, Ltd., Amalapuram is a federation of 46 Primary Fishermen Co-operative Societies in the Konaseema area of East Godavari district. It is implementing a Master Plan for the development of fishing industry in Konaseema area at a cost of Rs. 26.41 lakhs spread over a period of three years and the State Government and Government of India have approved the said plan and sanctioned financial asistance as detailed below:

State Government's share capital contribution Rs. 5.00 lakhs.

Government of India's working capital loan Rs. 18.54 lakhs.

The society is implementing the following schemes under the Master Plan:—

(1) Supply of fishery requisites.
(2) Ice-*cum*-cold storage plant.
(3) Training to fishermen.
(4) Quick transport facilities.
(5) Mechanised fishing.
(6) Carrier boats.
(7) Semi-dried prawn units.

During the year 1969 the Society purchased 996.070 kgs of nylon yarn valued at Rs. 46,774.69 P. and sold 1,[illegible] kgs. of nylon yarn valued at Rs. 57,672.65 P. up to the end of 30th November, 1969.

The Society is operating 6 mechanised boats. It has procured through the mechanised boats 1,26,195.275 kgs. of fish and realised an amount of Rs. 96,163.06 P. by selling the above fish. Besides the Society is purchasing dry shrimp and cured fish etc., from the Fishermen Co-operative Societies and selling the same. So far 56 fishermen boys have been trained at the Fisheries Training Institute, Kakinada by paying them stipends by society.

*Plan Schemes:*

2. An amount of Rs. 30.00 lakhs is provided in the revised budget for 1969-70 for implementation of the following schemes under the Annual Plan:

(1) Development of reservoir fishery of Nagarjunasagar and other reservoirs-Research Schemes.

(2) Development of Marine Fishery Centre at Kakinada.

(3) Training in Fisheries.

(4) Strengthening and supervision of co-operatives.

(5) Improvement of fish farms, nurseries and production of seed.

(6) Loans to fishermen co-operatives.

The Inland Schemes envisage development of Fisheries in Nagarjunasagar and improvement of fish farms and nurseries. During the year 1968-69, 70.30 lakhs of fingerlings were produced against 54.01 lakhs till the end of January, 1970. The production of seed has been hampered due to cyclones and drought. In 1969-70 it is proposed to increase the rearing capacity by about 2 acres and in 1970-71 by 3 acres. Establishment of fish farm at Nandyal by the Zilla Parishad, Kurnool at a cost of Rs. 4.50 lakhs is conspicuous feature of Inland Fisheries Development. The Fisheries Department has advanced a loan of Rs. 1.00 lakh in 1969-70 and will advance another loan of Rs. 2.38 lakhs in 1970-71 to the Zilla Parishad, Kurnool for the Nandyal Fish Farm.